8200



ఈ సంచికలో

టెలిగ్రామ్స్: సాహితీసంఘం
సంవత్సర చందా
రు. 2-0-0

ఫోన్: 4406
విడిప్రతి
రు. 0-4-0

ప్రవంతి

సంపుటి ౧ | నవంబరు, 1955 | సంచిక ౮

సంపాదకీయం :

ఆంధ్ర నాటకకళా పరిషత్తు

అక్టోబరు నెల 21, 22, 23, 24 తేదీలలో *19* వ ఆంధ్రనాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలు హైదరాబాదు నగరంలో కడు వైభవంగా జరిగినవి. గడచిన నాలుగైదు సంవత్సరాలలో ఇంత ఉత్సాహ పూరిత వాతావరణంలో పరిష ద్వార్షికోత్సవాలు జరుగ లేదని చాలా మంది పెద్దలు అభిప్రాయపడ్డారు. హైదరాబాదు నగరంలో ఆ నాలుగు రోజులూ కళ కళ లాడుతూ నాట్యకళా లక్ష్మి తాండవ మాడినట్లు అనిపించింది. చక్కని ఏర్పాట్లు చేసిన ఆహ్వాన సంఘం వారికి ప్రవంతి తన హృదయపూర్వకమైన అభినందనాలను తెలియజేస్తున్నది.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు పురాతనమైన సంస్థ. ఇప్పటికి 27 సంవత్సరాలక్రితం తెనాలిలో ప్రారంభింపబడి ఈ సంవత్సరం హైదరాబాదు నగరంలో 19 వ వార్షికోత్సవాన్ని జరుపుకొన్నది. ఆంధ్ర దేశంలోని ప్రముఖ నటులెందరో కష్టించి పరిషదభివృద్ధికి అనేక విధాలుగా తోడ్పడి ఉన్నారు. ఆంధ్రదేశంలో కిరాయి నాటకాలనే ఒక క్రొత్త విధానం అమలులోనికి వచ్చి నాటకకళకు తీరని అపకారాన్ని కలుగ చేసింది. ప్రస్తుతం ఆంధ్ర నాటకరంగానికి ఎంత దుస్థితి సంప్రాప్తించిందంటే నలుగురు కృష్ణులూ, ఐదుగురు అర్జునులూ ఉంటేనేగాని ప్రజలు నాటకాలను చూడటంలేదు. ఈ విధానంవలన చాలామంది నటులకు ఆర్థికంగా కొంతలాభం చేకూరిన మాటనిజమే అయినా మొత్తంమీద నాటక వాతావరణం కలుషితమైపోయిందని చెప్పకతప్పదు. ఆంధ్రనాటక కళాపరిషత్తు ఆ వాతావరణంలో మళ్ళీ నాటకకళను తర్పించి నూతన దృక్పథంతో రచింపబడిన నాటకాలనూ, నాటికలనూ, వాటిని ప్రదర్శించే ఔత్సాహిక నాటక సమాజాలనూ ప్రోత్సహిస్తూ విశేషమైన కృషిని చేసింది. రోజు రోజుకూ నవయువకులలో పరిషత్తుయెడల సద్భావం పెంపొందుతున్నదేగాని తగ్గిపోవటం లేదు. ఈ సంవత్సరం 25 నాటకాలూ, 33 నాటికలూ పరిషత్తు పోటీలలో పాల్గొనడానికి

ప్రయత్నించినవంటే సమాజాలకూ, ప్రజలకూ పరిషత్తుయెడల గల ఆదరభావం తానంతటదే వ్యక్తమవుతున్నది. ప్రజలలోగల ఈ ఉత్సాహాన్ని, ఆదరభావాన్ని పరిషత్తువారు ఉపయోగించుకొని ఎంతో అభివృద్ధిని సాధించవలసి ఉన్నది. పరిషత్తు వార్షికోత్సవాలు సంవత్సరానికొక్కసారి జరిపించే ఉత్సవాలుగానే ఉండిపోతున్నవి గాని నిర్దిష్టమైన కార్యక్రమంతో ముందుకు సాగటానికి ఆ ఉత్సవాలు పరిషత్తుకు తగిన స్థైర్యాన్ని సమకూర్చ లేకపోతున్నవి. నటకులలో, నాటక సమాజాలలో ఈ ఆవేదన ఎంతగానో కనపడుతున్నదేగాని తగిన పథకం ఎందువల్లనో ఏర్పాటుకావటం లేదు. ఈ ఆవేదనతో ఆంధ్రదేశంలో రెండుమూడు ప్రత్యేక సంస్థలు ఏర్పడ్డవి. అవి కూడా చెప్పుకోదగిన ఏ పనినీ సాధించినట్లు కనపడటంలేదు. స్వాతంత్ర్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లలితకళలకు తగిన ప్రోత్సాహాన్ని ఇస్తున్నవి. కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాలలోనూ నాటక అకాడమీలు ప్రారంభింపబడ్డవి. అయినా క్రియ మాత్రం శూన్యంగానే ఉన్నది. "పాతపాట" పద్ధతి జరుగుతున్నదో ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనది. మద్రాసు ప్రభుత్వంవారు నాటకోపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘం వారు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి చాలాకాలమయింది. ఆ నివేదిక ఇంతవరకు ఆంధ్రప్రభుత్వం వారి చేతిలోనికి వచ్చినట్లైనా కూడా కనపడటంలేదు. ఆంధ్రలో నాటక అకాడమీ నిర్మాణం ఇంకా జరుగనేలేదు. కేంద్రంలో ఏర్పడిన అకాడమీ వివిధ రాష్ట్రాలలో ఇదివరకే ఏర్పడి పనిచేస్తున్న నాటక పరిషత్తుల సహకారాన్ని సంపాదించినట్లుగానీ, అఖిల భారతస్థాయిలో అన్ని రాష్ట్రాలలోని నాటక సమాజములనూ, కళాకారులనూ ఒకచోట సమావేశపరచి తగిన ప్రణాళికలను నిర్మించటానికి ప్రయత్నిస్తున్నట్లు గానీ కనపడటం లేదు. ఢిల్లీలో థియేటర్ సెంటర్‌లాంటి సంస్థ ఏర్పడి ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్నదేగాని ఆ సంస్థలో ప్రఖ్యాత కళాకారుల పేర్లు కనపడటంలేదు. ఆ సంస్థ అయినా వివిధ రాష్ట్రాలలో పనిచేసే నాటకపరిషత్తుల సహకారాన్ని సంపాదించే ప్రయత్నం చేస్తున్నట్లు తోచటంలేదు. ఈ నాడు నవయువకులలో నాటక కళ అంటే ఎంతో ఉత్సాహం కనపడుతున్నది. ఆ ఉత్సాహాన్ని ఒకచోటికి సమీకరించి, తగిన ప్రణాళికలను నిర్మించి ఆంధ్రనాటక కళా పరిషత్తులాంటి ప్రజల మన్ననల బడసిన సంస్థల సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా నాటక కళాభివృద్ధికి కృషి చేయగలవని విశ్వసిస్తున్నాము.



హిందీ ప్రచార వారము



ది 1-10-55 నుండి 7-10-55 వరకు హైదరాబాదు సికింద్రాబాదు నగర హిందీ ప్రేమీమండలుల ఆధ్వర్యంలో హిందీప్రచారవారోత్సవములు అతివైభవంగా జరిగినవి. ఈ వారంలో జాబా వేరువేరు దినాలలో వేరువేరు కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డవి.

మొదటిదినం ప్రారంభ దినం. ఆనాటి కార్యక్రమం హైదరాబాదు నగరంలోని దివ్యజ్ఞాన సమాజ భవనంలో జరిగింది. హైదరాబాదు నగర హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు లక్ష్మణరావు గానూగారు ఆనాటి సమావేశానికి అధ్యక్షత వహించారు. హైదరాబాదు శాసన సభాధ్యక్షులు శ్రీ కాశీనాథరావు వైద్యగారు హిందీ ప్రచార వారాన్ని ప్రారంభిస్తూ హిందీ భాషా వ్యాప్తికి తగిన సూచనలను చేశారు. పండిత్ నరేంద్రజీ యమ్. యల్. ఏ. ఉపన్యసిస్తూ భారత దేశంలో వివిధ భాషా ప్రాంతాలను ఏకోన్ముఖం చేయడానికి హిందీ భాష ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. హైదరాబాదు హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ అంజనేయ శర్మగారు దక్షిణ దేశంలో హిందీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమ స్వరూపాన్ని తెలియజేస్తూ అందుకు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారు అవలంబిస్తున్న విధానాన్ని విశ్లేషించారు.

రెండవ రోజు గాంధీ జయంతి ఉత్సవము జరిగింది. సుల్తాను బజారులోని భూదాన కుటీర ప్రాంగణంలో జరిగిన ఈ ఉత్సవానికి హైదరాబాదు విద్యాశాఖామాత్యులు శ్రీ గోపాలరావు ఎక్బోటేగారు అధ్యక్షత వహించారు. పూజ్య వినోబాజీ అంతరంగిక కార్యదర్శి శ్రీ దామోదరదాస్ మూందడా మహాత్ముడు ఆశించిన హిందీ భాషా స్వరూపాన్ని గురించి ముచ్చటించారు.

మూడవదినం సత్కృత్య దినం. ఆనాడు రెండు సంవత్సరాలలో హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి సభ్యులు చేర్పించబడ్డారు.

నాలుగవ దినం ప్రాంతీయ భాషా దినం. సికింద్రాబాదు నగరంలోని బట్టల వర్తకుల సంఘం హాలులో ఈ ఉత్సవం టెక్నికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టరు శ్రీ సి. వి. డి మూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆర్. ఎం. జోషి, శ్రీ యస్. సి. యస్. వెంకటాచార్య, శ్రీ హనుమంతాచార్య ఉపాధ్యాయ, శ్రీ అబ్దుల్ కాదిర్ సర్వరీ, శ్రీ భీష్మదేవశాస్త్రి గార్లు మహారాష్ట్రము, తెలుగు, కన్నడము, ఉర్దూ, హిందీసాహిత్యాలను గురించి ఉపన్యసించారు. శ్రీ హమీదుద్దీన్ సాహెబ్, శ్రీ సిద్ధయ్య పురాణిక్ గార్ల కావ్యగానం జరిగింది.

ఐదవ దినం మహిళలకు గాను ప్రత్యేకింపబడింది. ఆంధ్ర యువతి మండలి భవనంలో ఆనాడు ప్రత్యేకించి స్త్రీలకొరకు సమావేశం ఏర్పాటు చేయబడింది. శ్రీమతి రంగమ్మ ఓబుల రెడ్డిగారు ఆనాటి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి ఇల్లిందల శ్యామలాదేవి,

శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత, శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారలు ప్రజలు హిందీ నేర్చుకోవలసిన అవసరాన్ని గురించి బోధించారు.

ఆరవరోజు అమీర్‌పేటలోని హిందీ ప్రచారక విద్యాలయ భవనంలో విద్యార్థి దినోత్సవం జరిగింది. హైదరాబాదు ఆహార శాఖామాత్యులు శ్రీ మర్రి చెన్నా రెడ్డిగారు ఆనాటి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రెడ్డిగారు విదేశాలలో తమకు కలిగిన అనుభవాన్ని వివరిస్తూ భారత దేశ సమైక్యతను సాధించడానికి హిందీ ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు. శ్రీ రామ కృష్ణ ఘోష్, డాక్టర్ ఆర్యేంద్ర శర్మ, ఆంజనేయ శర్మగారలు ఉపన్యసించారు.

ఏడవనాటి కార్యక్రమం సికింద్రాబాదు నగరంలోని జంషెడ్ హాలులో జరిగింది. ఆనాడు సాంస్కృతిక దినంగా నిర్ణయింపబడింది. సికింద్రాబాదు మేయర్ శ్రీ రంగపాండుగారు ఆనాటి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. యం. జోషిగారు హిందీ ప్రచార వారోత్సవాల ప్రాముఖ్యతను విశదీకరించారు. శ్రీమతి కేశవరావుగారి శిష్యురాండ్రచే భరత నాట్య ప్రదర్శనం జరుపబడింది. ఈ భరత నాట్య ప్రదర్శనం ప్రేక్షకులను ఎంతగానో ఆనంద పరచింది. ఫైన్ ఆర్ట్స్ సొసైటీవారు 'సీలకంత్' అనే హిందీ ఏకాంకికను ప్రదర్శించారు. హైదరాబాదు ప్రభుత్వపౌర సమాచార శాఖవారు "మాస్కోలో నెహ్రూ" అనే ఫిల్మును ప్రదర్శించారు. శ్రీ రాధాకృష్ణ జోషిగారి ధన్యవాదాలతో హిందీ ప్రచారవారోత్సవం జయప్రదంగా ముగిసింది.

ఈ సందర్భంలో సికింద్రాబాదు హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు శ్రీ యస్. సి. యస్ వెంకటాచార్య, కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ జోషిగారల కృషి ప్రత్యేకంగా ప్రశంసించదగినది.



హిందీ ప్రచార సమ్మేళనం

మహబూబునగరం జిల్లా ద్వితీయ హిందీ ప్రచార సమ్మేళనం రాబోవు నవంబరు నెలలో రఘుపతి పేటలో జరుగ నున్నది. ఆహ్వాన సంఘం ఏర్పడినది. పలువురు పండితులు, కవులు, కళాకారులు, హిందీ ప్రచారకులు, నాయకులు సమ్మేళనంలో పాల్గొన గలరు.

అపార కరుణ

— శ్రీ వంగల పార్థసారథి ఆచార్యులు

నేను ద్వేషించనే లేనని : నాకు
ప్రేమలో బాధ - బాధలో ప్రేమమ్ము
పొంగు నేమో! దాని నాపుకొను శక్తి
లేదు! కావున ద్వేషించ లేను నేను!

నాకు భాషలు, లిపులు, నాదము, అ
లంకృతి పరమస్ఫూర్తులు నేర్పెదాని - మైన
నాకు తెలిసిన దొక్కటే! లోకమ్మునకు
తెలియునది ప్రేమ యను మూకభాష!

మనుష్య ప్రాణుల నాకుల జాలి వినుడు!
గుండె చిద్రోడి, గుణము లంటురముఖు. వెను
చీకటుల చీల్చి వెలుగు బాట చిందువెన
దాని స్వేచ్ఛ నిర్బంధించలేను నేను—

ఆశతోడంగి విరాకమై యుండుదేని
నా ప్రయాణాలె యాచాలి నాకు నూర్పె—
నా మనో మార్దవమ్మె మానవుల చీద
బాధ కరగించు! మైత్రీవ్య డోభ కలిగియు!

ఎన్ని యున్నను నేమిలేకున్న నాకదె!
రెండు బాష్పపు జుక్కలు - గుండె చెఱువు
నుండి యెగసి కన్నుల గట్లనుండి నేల
జారినంతాయు శాంతి రాజ్యాల నేలు!

— "ఎడారి పూలు" నుండి.



నాటిక :

ఓటమి తరువాత

మూలం :
శ్రీ కృష్ణచందర్

అనువాదం :
శ్రీ చావలి రామచంద్రరావు

(గత సంచిక తరువాయి)

ఐదవ దృశ్యం

[రెండవ దృశ్యంలో చూపబడిన హాలే. అక్కడి సైనికాధికారులంతా పోగైయున్నారు. హాలులో వెలుతురు తక్కువగానూ, అంధకారం ఎక్కువగానూ తాండవిస్తోంది. అందువల్ల భీతిగొలిపే నిశబ్దాన్ని వాతావరణం అలముకుంటోంది. రెండుమూడు బ్రాకెట్లమీద మైనపు వత్తులు వెలుగుతున్నాయి. వాటి వెలుతురు గది గోడలపై చిత్రవిచిత్రపు నీడలు పడుతున్నాయి. లెఫ్టినెంట్ రొకర్, ఐదర్, రసన్‌టర్గ్ ఒక బ్రాకెట్టుమీద పేకాడుతున్నారు. గ్లాసులు వెలిగి ఉన్నాయి. కళ్ళల్లో భయవిహ్వలత తొంగిచూస్తున్నాయి. వాటికి దగ్గరగా మేజర్ మెక్ పచార్లు చేస్తున్నాడు. విచయం త్రిన్ చేసుకుంటున్నాడు.]

రొకర్ : నాకీ మైనపువత్తులంటే చెడ్డ అసహ్యం. నాకు ఎలెక్ట్రిక్‌లైట్లు కావాలి.

మేజర్ : (తీక్షణంగా) రొకర్ ! నీ పరిస్థితేం బాగున్నట్టు లేదే. యుద్ధం నీ మెదడు మీద చెడుప్రభావం కలిగించినట్టుంది. మతి చెడగొట్టుకోబోకు. మనసును అదుపులో పెట్టుకో !

రొకర్ : నాకు యింటికి వెళ్ళాలనుంది. (పిల్లంగోవి సంధానిస్తూ) నా ప్రియురాలిని కలుసుకోవాలనిపిస్తోంది నాకు. నేనామెను చూసి ఎన్నాళ్ళయిందీ !

మేజర్ : రొకర్ ! కాస్త మతి కంట్రోలు చేసుకోవాలి నువ్వు. ఐదర్ ! యివ్వాల్టి రిపోర్టు ఏమిటి ? క్రొత్త ఘటనలేమైనా జరిగాయా ?

ఐదర్ : (పేకముక్కలు విసిరిపారేస్తూ) నిత్యం సరిక్రొత్త ఘటనలు జరుగుతున్నాయి. ఎవరో సెంట్రీ మాయమౌతాడు : అతని శవం మంచులో బయటపడుతుంది. ఎవరో సైనిక దళంలోనుండి వేరుచేయబడుతాడు : మరునాడతని శవం కొండలోయలో ప్రత్యక్షం. ఒక సిపాయి ఏ స్త్రీ ఆహ్వానం మీదనో ఆమెయింటికి వెళ్ళటం : శాశ్వతంగా మాయంకావటం.

విలియం : మేజర్ ! రౌశర్‌నూ, బటల్‌నూ కోర్టుమార్షల్ చెయ్యాలి. ఎలాంటి మాటలంటున్నారో చూస్తున్నారుగా మీరు ?

మేజర్ : అనుకోనివ్వు ! అందువల్ల హృదయభారం కొంతతగ్గుతుంది. *(ఆగి)* నువ్వు నీ రిపోర్టు వినిపించు.

విలియం : గనిలో ఒక పెద్ద ప్రమాదం జరిగింది. బి. సెక్షనులో కరెంటు దెబ్బ తిన్నది. ఆరు గంటలు పని ఆగిపోయింది. రెండు ట్రాలీలు విరిగి పోయినాయి.

మేజర్ : ఊఁ !

విలియం : రైలువంతెన తూర్పుగోడ నెవరో డైనమైట్‌తో పేల్చేశారు.

మేజర్ : ఈ వెధవ రెప్పంతమా తూర్పుగోడనే పడగొడుతున్నారు.

రసన్‌బర్గ్ : కర్నల్ సైనికసహాయం పెంచమని కోరాడని విన్నాను.

బటల్ : *(వ్యంగ్యంగా)* సహాయం పెంపొందిస్తారా మేజర్ !

మేజర్ : బహుశా రావచ్చు !

బటల్ : *(అనాలోచిత స్వరంలో)* ఐతే మాకు సెలవు దొరుకుతుంది. సెలవును గురించి ఆలోచిస్తే చాలా సంతోషంగా ఉంటుంది.

మేజర్ : *(నవ్వి)* మీరక్కడ ఉండాలనుకున్నాననా. ఈ అందమైన లోయ ఒక చిన్న వ్యవసాయక్షేత్రం. *(స్విచ్ నొక్కి రేడియో పెడుతూ)* ఒక చిన్న పాడ్కు, కాపరి గొర్రెలు. ప్రశాంతమైన జీవితం !

రసన్‌బర్గ్ : ఊరుకోండి మేజర్ ! ఏమి ప్రభువు మీరొట్టు. మీరా మాటలనకండిసార్ !

బటల్ : జాన్ ! బరాకీ సారాయేనా ? వేరే సారాయా ? *(జాన్ మౌనంగా ఉండి గొణుగుతాడు)*

బటల్ : *(కోపంతో)* తలాకిస్తావేం ? నోటితో మాట్లాడలేవా ? గుడ్లగూబ వెధవా!

జాన్ : *(దగ్గరికి వచ్చి)* కాదుసార్ ! బరాకీ బ్రాందీ కాదు.

బటల్ : మరి విర్యాన్ సారాయా ?

జాన్ : విర్యాన్‌సారా కూడా లేదు.

బటల్ : అయితే మిడిగుడ్లేసుకొని యిక్కడెందుకు ? తక్కువలేకొడకా ! గుడ్ల గూబ వెధవా !

జాన్ : నేనూ వెళ్ళిపోతున్నాను.

బట్లర్ : (అరుస్తూ) ఐతే పో! గోతిలో పడి పోయి. పో యిక్కడినుంచి!

(జాన్ వెళ్ళిపోతాడు)

విన్‌స్టన్ : నీ మనసు కాస్త కంట్రోలులో ఉంచుకోవాలి; ముఖ్యంగా మన శత్రువుల సమక్షంలో. వాళ్లు మన బలహీనతలను తమ లాభాల కెప్పుడైనా వినియోగించుకో గలరు. తెలుసా?

ఫౌస్ట్ : (హావభావంతో) కంట్రోలు! కంట్రోలు! కంట్రోలు! ఎప్పుడూ కంట్రోలు చెప్తూనావే. నాను! నేను స్వేచ్ఛను కోరే మనిషిని కావాను, నాకిక్కడ నిండుకూలిలా ద్వేషం - ద్వేషం మాత్రమే ప్రతిధ్వని వస్తూంది. నాకు మనుషులందరినుంచి కలిసి నిష్క్రమించాలనుంది. సాహిత్యం, సంగీతం, కోమల లాంటివి ప్రణయాంతంగినారు. విలువలున్నవే మంచివి చెప్పినం, మిత్రు లతో కాలక్షేపం - యిప్పుడు కావాలి నాకు. (అకస్మాత్తుగా పెద్ద గొంతుతో ఒ కల్లు ఏది చెప్తోంటూ అరుస్తుంది) నాకు మొదటినుంచీ నే నేనున్నా నాట్యశాలలో ప్రవేశించడం నావ - మనుషులం నాట్యం ఐపోయింది. ఒకనాడు మొట్టమొదటి నాట్యం చేస్తుంది. ప్రజలు నన్ను తీక్షణంగా చూడటం ప్రారంభిస్తారు. ఏ పాటలనాలకైనా పెట్టే దుస్తుని పట్టిన పదార్థాలు ముసుముసులాడుతూ తరించి మరింత పెద్దగౌరవతాయి. కాని తీరా చోటనుం చెప్పిందమనుండే విడిపించి వెళిపోతుంటే ఒక వెన్నెలలో ఉన్నాందిమి. ఒక దాంట్లో కాలం మీరటం. జాలు వదిలినం. రొత్తైం చూస్తాము మాతి పోయుంటుంది. ఎంగా బలహీనమైన, కాస్తమైన కొంకొందమాషలు. అట్టు! మిత్రులం!

విన్‌స్టన్ : మీరు ప్రతిష్ఠమైన బుద్ధి! ఊరుకో ఫౌస్ట్!

(కల్నల్ ప్రవేశిస్తాడు)

కర్నల్ : ఏమిటి సంగతి? ఇంతంత పెద్దగా అరుస్తున్నారు?

మేజర్ : (నవ్వ గిస్తూ) ఏమీ కాదు; మన ఫౌస్టే. పాపం! ఏదో ఒక మాన సిక వ్యాధికి గురైనాడు.

కర్నల్ : (చేతివేళ్లను విరుచుకుంటూ) తరుచు యిలాగూడా జరుగుతూ ఉంటాయి.

మేజర్ : ఏమైనా క్రొత్తవార్తలు ఉన్నాయా కర్నల్?

కర్నల్ : అంతా దాగానే ఉంది.

మేజర్ : యింగ్లీషువాళ్ళింకా యుద్ధం చేస్తున్నారా?

కర్నల్ : ఔను ! కొద్దోగొప్పో చేస్తూనే ఉన్నారు. గాని వాళ్లు ఓడిపోయినట్లే.

మేజర్ : మరి రష్యావాళ్ళో ?

కర్నల్ : ఓడిపోయినట్లే. కాని అడపాదడపా ఎదురు దాడులు చేస్తూనే ఉన్నారు.

మేజర్ : యిక ప్రపంచమే మనది !

కర్నల్ : అహా ! యిక ప్రపంచం మనదన్నమాటే !

శేఖర్ : (వ్యంగ్యయుక్తమైన తీవ్రస్వరంతో) యిక ప్రపంచమంతా మనదే. కాని మనం ఏకాకులం. ప్రపంచమంతా మనదే - కాని మనం పీడలకు గూడా భయపడతాం. ప్రపంచమంతా మనదే - కాని మనం రాత్రిపూట చీకట్లో బయటకు అడుగుకూడా పెట్టలేం.

విన్‌స్టన్ : ఊరుకో శేఖర్ !

శేఖర్ : (వినిపించుకోకుండా) ప్రపంచమంతా మనదే. కాని మనతో మాట్లాడేవాడే లేడు. మనల్నెవరూ ప్రేమించరు. మన ముఖంచూసి నవ్వుతూ చిరునవ్వు యివ్వరు. ప్రపంచమంతా మనదే ! రోజూ క్రొత్త క్రొత్త ఘటనలు జరుగుతున్నాయి. గుండెల్లో ప్రేలుతున్నాయి. రైళ్ళు పడగొట్ట బడుతున్నాయి. గనుల్లో విస్ఫోటనం చెంది ఎగిరి పోతున్నాయి. తుపాకిగుళ్లు రివ్వు మంటూ మనవాళ్ళ ప్రాణాలను తీస్తూ పోతున్నాయి.

విలియం : షటప్ యూ ఫూల్ !

శేఖర్ : విన్నారా మై డియర్ కర్నల్ ! మనం విజేతలం. మనం ప్రపంచాన్నంతా జయించాం ! కాని మనం ఒక్క వ్యక్తి హృదయాన్నికూడా జయించలేక పోయాం. (చిన్నగా వెక్కివెక్కి) నగర ప్రాకారం వద్ద ఆ పాతకోట వద్ద ఉన్న అమ్మాయిని నేనెంతో ప్రేమిస్తున్నాను. ఆమె విశాల నేత్రాలూ, బంగారు కుప్పలవంటి వెంట్రుకలూ ! - విన్నారా మై డియర్ కర్నల్ ! మనం ప్రపంచాన్నంతా జయించాం ! కాని ఒక వ్యక్తి హృదయంకూడా జయించలేక పోయినాం.

కర్నల్ : ఏమిటా ఫోలిష్ శేఖర్ ! మనసు కాస్త కంట్రోలు చేసుకో.

శేఖర్ : నిన్న నాకొక కల వచ్చింది - మన నాయకుడు - మన ఫ్యూహరర్ పిచ్చి వాడై పోయాడు. "హ హ హ" అంటూ కేకలు వేస్తూ అరుస్తున్నాడు - జయించేశాను ! ప్రపంచమంతా జయించేశాను. ప్రపంచం మొత్తం జయించాను.

విలియం : (పెద్దగా తిట్టి) నోరుముయ్ ఫూల్ !

శేఖర్ : (వెక్కివెక్కి) నాకు యింటికి వెళ్ళాలనుంది. నేను యింటికి వెళ్ళాలి.

ఆఱవ దృశ్యం

[హారెత్ గృహంలో ముందుగది. గది అలంకరించిన గృహయజమానురాలి నైపుణ్యం వెల్లడిస్తుంది. హారెత్ భార్య (పతియుతి) లోమెజా కుట్టుమిషన్ వద్ద కూర్చుని గుడ్డలు కుడుతోంది. వెలుగు దుమ్ములో ఆమె సౌందర్యం స్పష్టంగా మెరిసి పోతోంది. ఆమె ఏదో సన్నగా పాడుకుంటూ ఒక పెద్ద కత్తెరతో గుడ్డ కత్తిరి స్తోంది. ఇంతలో ద్వారందగ్గర ఫుట్ ఫుట్ మని శబ్దం వినవస్తుంది.]

లోమెజా: లోపలికి రండి.

ఏపీ: (ప్రవేశిస్తూ) హలో లోమెజా!

లోమెజా: హలో ఏపీ! ఈవేళప్పుడొచ్చావేం?

ఏపీ: (మాంసం ముద్ద పెట్టెలో పెడుతూ) యస్! యిప్పుడే హారెత్ మేయర్ యిక్కడికి వస్తాడు.

లోమెజా: ఎందుకో!

ఏపీ: పిరిస్కా, అతని తమ్ముడు యిద్దరూ ఈ రోజు యిక్కడినుంచి యింగ్లండుకు తప్పించుకుపోతారు. ఇక్కడ మెక్సికనా ఉండరు. వాళ్ళకు మంచి ఓడొకటి దొరికింది. మేయర్ వాళ్ళతో మాట్లాడతాడు. వాటికోక సందేశం యిచ్చి పంపుతాడు.

లోమెజా: ఎవరికి? యింగ్లీషు వాళ్ళకా?

ఏపీ: కాదు.

లోమెజా: వాళ్ళెప్పుడొస్తారు ఇక్కడికి?

ఏపీ: ఒక గంటలో వస్తారు. నేను నీకు తెలియచెప్పడానికి వచ్చాను. పిరిస్కానా, అతని సోదరుడ్నీ యిక్కడ కలుసుకుంటా నన్నారు మేయర్. ఆ పిషావ ఘటన జరిగినప్పటినుంచీ మేయర్ మీరంటే ఎంతో శ్రద్ధగా ఉంటున్నారు. (ఒక పొట్లం యిస్తూ) తీసుకో! యిందులో కొద్దిగా మాంసం పంపారు మేయర్. సరే నేను వెళ్తాను. సెలవు లోమెజా!

లోమెజా: సెలవు ఏపీ!

(కత్తెరతో గుడ్డ కత్తిరించి కుట్టడం ప్రారంభిస్తుంది. సన్నగా ఏదో పాడు కుంటూ ఉంటుంది. ఇంతలో తలుపు తెరిచి ప్రవేశిస్తాడు. రాళప్ ప్రవేశిస్తాడు)

లోమెజా: *(త్రుళ్ళిపడి)* ఎవరూ? *(లేచి నిలబడుతుంది)*

రోశర్ : *(ద్వారం వద్ద నిలబడి)* నేను....నేను నీకేమీ. అపకారం చేయటానికి రాలేదు. హాని చేయటానికి కేమీ రాలేదు.

లోమెజా : మరెందుకొచ్చినట్లు? ఎందు కొచ్చా వైతే?

రోశర్ : *(వినయస్వరంతో)* నేను...నేను నీమాటలు విందామని మాత్రమే వచ్చాను. నిన్ను చూడాలనిపించి వచ్చాను. నిన్నేమీ బాధ పెట్టటానికి రాలేదు. *(దగ్గరికి వస్తాడు)*

లోమెజా : అనుమతి లేకుండానే యింట్లోకి జొరబడి రావటం మర్యాదకాదు.

రోశర్ : కోప్పడకు లోమెజా! నేనిప్పుడే కాసేపట్లో వెళ్ళిపోతాను. *(లోమెజాకు దగ్గరగా వచ్చి మాట్లాడుతాడు)* నేను శత్రువునైనిక సరే. కాని నీకు హాని చెయ్యాలని లేదు నాకు. ఈ విషయం అర్థం చేసుకుంటావా? కాసేపు నన్ను విశ్వసించగలవా? మనం కాసేపు ఈ యుద్ధాన్ని మరిచి పోలేమంటావా? మనిద్దరం కొద్ది క్షణాలు నిశ్చింతగా, మామూలు మనుష్యులలాగ మాట్లాడుకోలేమంటావా?

లోమెజా : నేనెవరో తెలుసును నీకు. బహుశా తెలియక పోవచ్చు. నేనెవరో తెలుసా?

రోశర్ : నేను నగరంలో చాలాసార్లు చూశాను నిన్ను. ఈ నీ విశాలనేత్రాలనూ, బంగారు కురుల్లాంటి నీ కేశాలనూ చూడాలని ఎన్నోసార్లు ఆరాటపడ్డాను. నాకు తెలిసిందల్లా నీవొక సౌందర్య మూర్తివని మాత్రమే. నీతో మాట్లాడాలని తహతహ లాడుతున్నానని మాత్రమే తెలుసు నాకు.

లోమెజా : కాదు. నిజంగా నీ వొంటరివాడవే, నిజమే. ఒంటరితనం చాలా అసహ్యంగానే ఉంటుంది.

రోశర్ : నీవు దాన్ని గ్రహించావు. నా స్థితి నీవు అర్థం చేసుకో గలవనే నా నమ్మకం. భయంకరమైన విషాదకరమైన ఈ ఒంటరితనం నన్ను పిచ్చి పిచ్చి చేస్తున్నది. ఈ ఘోరమైన నిస్తబ్ధత, ఈ అంతులేని ద్వేషం - వీటిలో చిక్కుపడ్డ నాకు నేనొక నిస్సహాయుణ్ణనీ, ఏకాకిననీ అనిపిస్తున్నది.

లోమెజా : యిక నీ వెక్కడికి పద. పదిహేను నిముషాలకంటె ఎక్కువ ఉండటానికి వీలులేదు. *(విప్పుకొంటుంది)*

రోశర్ : యిక్కడికి కెవరైనా వస్తారా?

లోమెజా : ఎవరూ రారు. అది పై కప్పునుంచి పడే మంచు శబ్దమది. కప్పు మీది మంచు తొలగించటానికైనా నాకెవరూ లేరు.

శేఖర్ : ఏకీ స్థితి మావల్ల కలిగిందా? నాకు చాలా విచారంగా ఉంది. (ఆగి) ఈ విషయంలో నేను కొంత సాయం చేయగలను. రేపే నేను మంచు తొలగించే ఏర్పాటు చేస్తాను.

లోమెజా : (తుళ్ళిపడి) అక్కర్లేదు; అక్కర్లేదు; ఏంతమాత్రం అవసరం లేదు.

శేఖర్ : ఎందుకని?

లోమెజా : ప్రజలు నేను శత్రువులతో కలిసిపోయా ననుకుంటారు.

శేఖర్ : ఓహో! నాకర్థమైంది, మీరంతా మమ్మల్ని ద్వేషిస్తున్నారు. మీరంతా.... (కొంచెం ఆగి) కాని నీ వంగీకరిస్తే నేను నీ మంచీచెడ్డా చూడగలను. నిన్ను రక్షించగలను.

లోమెజా : నన్నడగాల్సిన అవసరమేముంది మీకూ? మీరు విజేతలు. మీకు నచ్చిందల్లా చెయ్యగలరు. మీ సైనికులకు అడగవలసిన అవసరమేముంది? వాళ్ళ కిష్టమైనదల్లా తీసుకు పోగలరు.

శేఖర్ : నేను.... నేనటువంటివాణ్ణి కాను.

లోమెజా : (విషాదం నిండిన చిరునవ్వుతో) నేను నిన్ను ప్రేమించాలని కోరుతున్నావు. అంతేనా?

శేఖర్ : కాదు! (ఆగి) నువ్వెంత అందమైనదానివి! నీ వదనంలో, నీ శిరోజాల్లో, నీ పెదవంచుల్లో సంధ్యాకాంతుల సౌందర్యం చిందులాడుతోంది. కాదు! నీవు నన్ను ప్రేమించాలని కోరుతున్నాను. నేనిక్కడికి వచ్చి యుగాలు గడచిపోయినట్లుంది. ఇక్కడికి వచ్చినప్పటినుంచీ స్త్రీ యొక్క మృదు మధుర ప్రణయ స్పర్శలకోసం తహతహలాడిపోతున్నాను.

లోమెజా : లెఫ్టినెంట్! నీవు నన్ను ప్రేమిస్తున్నావు. నేనూ నిన్ను ప్రేమించా లని నీ కోరిక. నిజమే మరి! అప్పుడే ప్రేమ సుందరంగానూ, మధురం గానూ ఉంటుంది.

శేఖర్ : కాదు! నిజం! నా కోరికేమిటంటే.... చూడూ! త్రోవలో నిన్నెవరూ ఇబ్బంది పెట్టకుండా సైనికులకు ఆజ్ఞాపించాను నేను. నీ కెవరూ చిరాకు కలిగించటం లేదుగదూ?

లోమెజా : లేదు లెఫ్టినెంట్! థేంక్స్!

రాశర్ : నిన్ను గురించొక కవితకూడా వ్రాశాను. వింటావా ?

లోమెజా : చాలా పెద్దది కాదుగదా ? నీవు త్వరగా వెళ్ళాలి మరి !

రాశర్ : (జేబు తడుముకుంటూ దగ్గుతూ వెదికించి) కాదు ! కాదు ! చిన్న కవితేలే ! (జేబులోంచి తీసి) యిదిగో ! చదువు !

లోమెజా : (చదివి) ఈ కవిత నువ్వు స్వయంగా వ్రాసిందేనా ?

రాశర్ : ఔను.

లోమెజా : నిజం !

రాశర్ : ఔను.

లోమెజా : లెఫ్టినెంట్ ! ఈ కవిత నిజంగా నువ్వే వ్రాశావా ? (ఆగి) యిది నువ్వు వ్రాసింది కానే కాదు.

రాశర్ : (చిరునవ్వుతో ఒంగిపోతూ) కాదు.

లోమెజా : మరి ?

రాశర్ : నే దీని పుస్తకంలో చదివాను. నాకీ కవిత చాలా యిష్టం. (నవ్వుతాడు)

(లోమెజా, రాశర్ యిద్దరూ నవ్వుతారు)

రాశర్ : (ఆగి) నేను కొన్ని సంవత్సరాల్నించి యిలా నిన్ను. (ఆగి) నీవెంత అందమైన దానివి లోమెజా ! మనందర్నీ వెంటాడే ఆయాసకరస్వరం. ప్రవహించే నదీమతల్లి సుస్వరం నీలో మూర్తీభవించినాయి లోమెజా !

లోమెజా : (చిరునవ్వు నవ్వి) నువు మళ్ళీ ప్రేమప్రవచనం ప్రారంభించావా ?

రాశర్ : కావచ్చు. కాని నిన్ను ప్రేమించాలనుంది నాకు. మానవుడైన ప్రతివాడికీ ప్రేమ అవసరం. ప్రేమకు దూరమై జీవించలేడు మానవుడు. అలా జీవిస్తే అతని ఆత్మవికాస ధార ఆగిపోయి పోతుంది. అప్పుడు యీవిధ కప్పలా మానవ శరీరానికీ తేడాయే ఉండదు.

లోమెజా : (కొద్దిక్షణాలు ఆగి) నువు వాంఛించేది నా ప్రేమేనా ? (కఠినంగా) నా ప్రేమ ఖరీదెంతో తెలుసా ? రెండు ఎండు రొట్టెలు. అంతేగా ?

రాశర్ : ఏమిటామాటలు లోమెజా !

లోమెజా : నాభర్త చనిపోయాడు, నేను ఒంటరివాణ్ని. నిస్సహాయురాల్ని. కప్పు మేడి మంచులాగానే నా హృదయంగూడా గడ్డకట్టుకు పోయింది.

రాశర్ : ఎందుకలా మాట్లాడతావ్ లోమెజా !

లోమెజా : నేను తరుచు వస్తుంటున్నాను. వస్తుంటడం ఏమంత గొప్ప అను భవం కాదని నాకూ తెలుసు. యింతకూ రెండు ఎండు రొట్టెలూ - రవంత మాంసం - యిదేగా నా ప్రేమ ఖరీదు?

రాశర్ : ఏసు ప్రభుక్రీస్తో! నీవలాంటి మాటలనకు లోమెజా : నీ వంటున్నది నిజంకాదు.

లోమెజా : కాదు! యిది నిజంకాదు. నా కాకలి లేదు. నిన్ను నేను ద్వేషిస్తున్నాను. అంతే.

రాశర్ : (ప్రేమగా) నేనొక సాధారణ లెఫ్టినెంట్‌ను. మామూలు మానవమాత్రుణ్ణి. నాకేదేశం జయించాలని లేదు.

లోమెజా : నాకు తెలుసు! నాకు తెలుసు!

రాశర్ : (ఆమె చెయ్యి తన చేతిలోకి తీసుకొని) గర్జించే ఈ ప్రపంచ తుపానులో జీవితానికి కొన్ని మధుర క్షణాలు వాంఛిస్తున్నాను.

లోమెజా : (స్వప్నమయస్వరంలో) నాకు తెలుసు! నాకు తెలుసు!

రాశర్ : ఈ మాత్రపు ప్రయత్నమైతేం, ఈ మాత్రపు అనుకోవడానికి మాత్రం మా కధి కారం లేదా? (ఆగి) ఏమిటి లోమెజా! ఏమిటలా శూన్యంగా చూస్తున్నావ్?

లోమెజా : (తనముందున్న సోల్జెర్సు చూస్తున్న దానివలె) అయన శయ్యపై పోతు న్నారు. పరిశుభ్రమైన తెల్లని దుస్తులు ధరింప జేస్తున్నాను నేను. వాళ్ళకు గుండెలు పగులుతుండే భయంతో కంపించి పోయారు.

రాశర్ : (ఆశ్చర్యంగా) ఏమిటి నువ్వు మాట్లాడటం లోమెజా!

లోమెజా : (తిరిగిచూస్తూ) వాళ్ళాయనను యింటి కెందుకు తీసుకొచ్చారో ఎం జరుగుతుందోనని భిన్నుడైనాడు. ఆతనికేమీ తెలియదు. తెల్లని తలాప దుస్తులు ధరించి ఎంతో గంభీరంగా - మొదటిసారి స్కూలుకు వెళ్ళే కుర్రవాడిలాగా - యిల్లు విడిచాడు.

రాశర్ : నీ భర్త అతనేనా?

లోమెజా : కాదు! అయనే నాభర్త. నే నాయనకోసం మేయర్‌వద్దకు వెళ్ళాను. కాని అయన నిస్సహాయుడు. ఏమీ చేయలేని స్థితిలో ఉన్నాడు. (క్రోధంతో)

తరువాత మీ రాయనను పట్టుకొని బయటకు తీసుకొని వెళ్ళారు. చౌకుతో నిలబెట్టి తుపాకితో కాల్చిచంపారు.

(వెక్కివెక్కిఏడుస్తుంది)

రాశర్ : అతను నీ భర్త లోమెజా!

లోమెజా : ఔను! ఈ ఒంటరి గృహం, కప్పుమీది మంచూ, యివే సాక్ష్యం. నా శూన్యశయ్య, హృదయానికి ముంచిన భయంకరమైన ఒంటరితనం - యివే సాక్ష్యం. (లోమెజా తన చేతులలో ముఖం దాచుకొని) యిలా సంభవించక పోతే ఎంత హాయిగా ఉండేది!

రాశర్ : గుడ్ నైట్ లోమెజా! (లేస్తూ) భగవంతుడు నిన్ను కరుణిస్తాడు. (ఆగి) నే నెప్పుడైనా తిరిగి నిన్ను కలుసుకోవచ్చునా?

లోమెజా : నాకేం తెలియదు.

రాశర్ : నేను మళ్ళీ వస్తాను.

లోమెజా : నేనేం చెప్పలేను.

(రాశర్ వెళ్ళిపోతాడు. లోమెజా చేతుల్లో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడుస్తుంటుంది. కొద్దిసేపటికి ఏపీ తలుపు తెరిచి లోపల ప్రవేశిస్తుంది.)

ఏపీ : లోమెజా! [illegible]?

లోమెజా : (బెట్టిగా) ఏపీ!

ఏపీ : (విస్మయపడిపోయి) నేనతన్ని వెళ్ళేప్పుడు చూశాను. ఒక సైనికుడు - శత్రు సైనికు డతను!

(లోమెజావైపు పరీక్షగా సందేహంగా చూస్తుంది.)

లోమెజా : (నిదానంగా, పలిగిన స్వరంతో) ఔను. అతను శత్రు సైనికుడే. నాపై ప్రేమ ప్రకటించడానికి వచ్చాడు.

ఏపీ : (అరిచి) లోమెజా! లోమెజా!

లోమెజా : (సహజమైన స్వరంతో) నేను పూర్తిగా మేలుకొనే ఉన్నాను.

ఏపీ : (సందేహ స్వరంతో) మనవ్వ శత్రువులతో చేతులు కలపలేముగదా?

లోమెజా : అది అసంభవమైన విషయం.

ఏపీ : నిజమేనా నీమాట?

లోమెజా : ఔను.

ఏపీ : మేయరుగారూ, యివ్వాళ యింగ్లండుకు వెళ్ళిపోతున్న ఆ యువకుడు లివ్డరిసు యిక్కడికి తీసుకొస్తేనా మరి?

లోమెజా : తీసుకరా ఏపీ : నిశ్చింతగా ఉండు. ప్రమాదమేమీ జరుగదు. నామాట నమ్ము!

ఏపీ : ఆ సిపాయి మళ్ళీ వస్తేనో?

లోమెజా : నే నతన్ని రానీయను. నీ ప్రాణికే ముప్పు రాదు.

ఏపీ : (సమ్మతం ఏర్పడిన స్వరంతో) లోమెజా!

లోమెజా : (తృప్తిపడిన స్వరంతో) ఏపీ! మేయరును లోపలికి పిలువరా! ఆ యువకులిద్దరినీ కూడా తీసుకురా! ఎక్కడున్నారు వాళ్ళు?

ఏపీ : వాకిటవాకిలి వద్ద.

లోమెజా : అయితే వాళ్ళని వెంటనే లోపలికి పిలువరా!

ఏపీ : సరే! అలాగే.

(లోమెజా గుమ్మం వైపు తిరిగి చూస్తుంటుంది)

మేయర్ : హలో లోమెజా! ఎన్నో ఏండ్లు గడిచాయి.

లోమెజా : (చేయి చాస్తూ) ఏపీ యిప్పుడే చెప్పింది.

మేయర్ : (నవ్వుతూ) ఏపీ! నువ్వు చిన్నప్పుడు ఎంత మొండిదానివో. నాకు గుర్తుంది. ఒకసారి ఇంటికి వెళ్తే వెంటపడ్డావు నాతో.

ఏపీ : అలాగే! (వ్యంగ్యం చూపుతూ వెళుతుంది)

ఫిలిప్స్ : యివాళ మేము యింగ్లండుకు వెళ్ళిపోతున్నాం లోమెజా!

లోమెజా : యివ్వాళరాత్రి చాలా చీకటిగా ఉంటుందిగా!

ఫిలిప్స్ : (నవ్వుతూ) పారిపోయేవాడికి యిలా ఉండడమే మంచిది.

లోమెజా : మిస్టర్ డారెల్‌ను కూడా మీ వెంట తీసుకు పోతున్నారటగా!

ఫిలిప్స్ : అవును! మేమతని వదలు కాదేశాం. అప్పుడప్పుడైనా వెంట తీసుకెళితే బాగుంటుందనుకున్నాం. అతనిక్కడ ఉండటం మాకిష్టం లేదు. అతన్ని మాతో తీసుకువెళ్ళి సముద్రంలో పడద్రొయ్యటమే మేమనుకొం.

లోమెజా : అతన్ని విజయంగానే పడేస్తారా సముద్రంలో?

ఫిలిప్స్ : పడదొయ్యక తప్పదుమరి! (మేయర్‌తో) మేయర్! తమరు ప్రత్యేక సందేశ మేదైనా యిస్తారా?

మేయర్ : నా యింగ్లండు మిత్రులకు నేను చెప్పదలచుకొన్నదొకటే. ఫ్రాంసు దేశం జీవించే ఉంది. ఓటమి తరువాతనైనా జీవించే ఉంది. అది మరణించలేదు. దాని ఆత్మ అమరం: అజేయం. సంగ్రామం సాగుతూనే ఉంది. నిరంతరం పోరాటం చేస్తూ అజ్ఞాతంగా సమరం సాగుతూనే ఉంది. ఫ్రాంసుదేశం తన గడ్డమీదనుంచి దురాక్రమణ దారులను గెంటివేసే వరకూ సాగుతూనే ఉంటుంది ఈ సంగ్రామం. మేము నిరాయుధులం. మేమొక్క శత్రుసైనికుణ్ణి చంపితే మా ప్రజలు పదిమంది చంపబడుతున్నారు. మాకు ఆయుధాలు కావాలి. పెద్ద సహాయమేం కాదు. అది కావలసినంతగా ఉన్నది. కాని ప్రస్తుతం మాకు చిన్నచిన్న డైనమైట్ పాకెట్లు కావాలి. వీటిని యింగ్లండు వారు విమానాల్లోంచి క్రింద పడవేస్తే సరిపోతుంది. వాటిని మేము తేలికగా మా జేబుల్లో దాచగలుగుతాం. వాటిని ఉపయోగించడమూ సులభంగా ఉంటుంది.

([illegible])

[illegible] : [illegible] ([illegible])

మేయర్ : మన యింగ్లండు మిత్రులు మన దేశంలోపల శత్రువును ప్రతిఘటిస్తున్నామో గుర్తించాలి. రాత్రింబవళ్లు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న సంగతి గుర్తించాలి. మాకు చిన్నచిన్న ఆయుధాలు కావాలి. వాటితో మేము శత్రువుల సరఫరా మార్గాలను ధ్వంసం చేయగలుగుతాం. వాళ్ల రక్షణనుండి దొంగను బయటికి పంపవేసి, వాళ్ళ ఓడలను విధ్వంసిస్తాం. రైలు పట్టాలు పెకలించి వేస్తాం. వాళ్ళ సైన్యాలు ఒక చోటునుంచి మరోచోటికి కదలకుండా స్తంభింపజేస్తాం. (ఆగి) ఫ్రాంసు దేశపు ఆత్మ జీవించే ఉంది. దానిసత్త్వాన్ని ప్రపంచంలో ఉన్నదేదంటే అనుమానాస్పదమైనదిగా, హీనాతిహీనమైనదిగా భావించే ఫ్రాంసు యింకా సజీవంగానే ఉంది.

[illegible] : మేము మన యింగ్లండు మిత్రుల కోసం వేచి ఉంటాం. ([illegible])

మేయర్ : ఏమిటి సంగతి ఏమి?

ఏవీ : ఒక సిపాయి యిటువస్తున్నాడు. లోమెజా : నా అభిప్రాయం అతనా సిపాయే అనుకుంటా.

మేయర్ : ఏమిటి లోమెజా : (ఆగి) నీకేమైనా యిబ్బందులున్నాయా ?

లోమెజా : ఏమీలేదు.

మేయర్ : తన సైనికదళమేది ?

లోమెజా : శత్రుసైన్యంలో రెజిమెంట్. నన్ను ప్రేమిస్తున్నానంటూ వచ్చాడు.

మేయర్ : నీవతని మాయలో పడిపోయావా ?

లోమెజా : [illegible]

మేయర్ : లోమెజా : నా [illegible] కావాలా నీకు ?

లోమెజా : ([illegible]) [illegible] చేయి.

ఏవీ : మన్నీ సిపాయికి ఏమి చెప్పావుగనుక ?

లోమెజా : ఏమి [illegible]. ([illegible]) [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible].

మేయర్ : [illegible] లోమెజా : ([illegible]) [illegible]. ([illegible] [illegible].)

([illegible])

([illegible], [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].)

లోమెజా : [illegible] రెజిమెంట్ : ([illegible]) [illegible] రెజిమెంట్ [illegible] !



వ్యాసము :

చిలకమర్తివారి గయోపాఖ్యానము

— శ్రీ వేతవరపు వెంకటరామకోటిశాస్త్రి

చిలకమర్తివారి మూడవ నాటకము గయోపాఖ్యానము. దీని రచనా కాలము 1889. వారి నాటకములలో నెల్ల అధిక ప్రచారము దీనికి గలదు.

ఈ కథ భారతమున లేదు. కల్పితము. దీనిని ప్రత్యేకముగా రచించినవారు (1) నాదెండ్ల గోపమంత్రి (ద్విపద) (2) పెదదేవు వెంకటరామ ప్రధాని (యక్ష) (3) రామనామాత్యుడు (యక్ష) (4) ఓబ్రాజు ... (యక్ష) (5) వెల్లటూరి ... (యక్ష) (6) వేమవరపు తిమ్మరాజు (జంగంకథ). సాధుపల్లి చంద్రశేఖరశాస్త్రి యనువారు కన్నడమున దీనిని వ్రాసినట్లు వినబడి. ఓబయామాత్యుడు, గోపరాజు దీనిని గాథ వ్రాసిరి.*

"ఈ కథ కొంతవరకు మహాభారతాశ్వమేధికము నందలి యొక కథను పోలియున్న"దని జయంతి రామయ్యగారు ఆ కథను వ్రాసియున్నారు. (చూ. ఆధునికాంధ్ర వాఙ్మయ వికాస వైభవము. పుటలు 78, 79) చిత్రభారతమున ఈ గయోపాఖ్యాన కథకు మూలము గలదు. మన్మథ సంవత్సరాది సంచిక - ఆంధ్రప్రభలో పోలాప్రగడ వేంకటాచలపతిగారు "చిత్రభారతమున గయుని వంటి కథ యొకటి యున్నది. కాని దానికీ నాటకకథకును చాల భేదమున్నది. గయుడు కృష్ణుని చేతిలో గాయపడిన గాని మరల దేవలోకము పొందలేనట్లును, అంతకు కృష్ణునితో యుద్ధమునకు గ్రుక్కిన తలంచి గయుని బంధించి ప్రయత్న మేసినట్లును, గయుని పట్టుకొని కాదు పొమ్మనపే గ్రుక్కిళ్ళనుంచి యుద్ధము జరిగినట్లును అంతా వర్ణింపబడి యున్నది."* అని వ్రాసినారు. కాని చిత్రభారతమునందున్న కథ యిదిగాదు. ఈ కథ అందు లేదు. అందున్న కథ ఇది. ధర్మరాజు అశ్వమేధము చేయుచుండెను, అశ్వమును రక్షణము చేయుటకు అర్జునుడు పంపెను. దానిని తుద్యాన కపిలుడు. అశ్వమునకు యట్టుగా కనిం చెను. ఆ అశ్వము చేయగానెను. పిదప సంవాదకుడైన ... రాజునకు వాహన మగుటకై లోకములు చూపించి వచ్చిన తనవారి తొల్లింటి పాపము పెట్టునదైన ... అంత అశ్వమాయెను. పిదప నగరము చేరెను. రాజు దానిని చూచెను, అధిరోహించుట కుత్తుక దాయెను. అధిరోహించెను. అది గగన మార్గమున పోయెను. లోకములు తిరిగి పిదప నగరమునకు వచ్చుచుండిరి. యమునానదీ తీరమున స్థలమున బాలగోపాలస్వామి కృష్ణుడు అర్ఘ్య మిచ్చుచుండెను. ఆ సమయముననే అంతమున వచ్చుచున్న ఆ అశ్వముయొక్క ముఖ ఫేనకణము గాలికి జారి కృష్ణుని అంజలి యందు పడెను. కృష్ణుడు కోపించి పైకిచూచి, ఆ అశ్వముమీద పోవువానిని మున్నది నాల్గులో చంపుదునని ప్రతిన చేసెను. పిమ్మటనతడు నగరముచేరి సుఖముగ నుండెను. నారదుడు వచ్చి కృష్ణుని విషయము చెప్పెను. చిత్ర సేనుడు చతుర్థమును కాపమోక్షేచ్ఛ రంత తన కిచ్చిన నారాయణ మంత్రమును ఉచ్చరించి

* చూ. ఆం. కావి పుష్పము. పుట. 55. * చూ. స్థానచరిత్ర. పుట 72.

గూర్చి పఠించెను. అతడు వచ్చెను. పితృస్వామి విషయము చెప్పెను, ఇంద్రుడు వారించుట తన చేయగాదనెను. [illegible] ప్రార్థించినాడు రాజా. అతడు గూడ [illegible] ఇంద్రుని మాటనే చెప్పిపోయెను. అంత నాడు బ్రహ్మ [illegible]. అతడు వచ్చినను తన అశక్తతనే వెలిబుచ్చెను. [illegible] "మన [illegible] విన్నవించెను. రాజా కొంత ఆలోచించి "[illegible]" అనుచు [illegible] కీలకాక్ష పట్టణమునకు [illegible]. అప్పుడు [illegible] తెలిపెను. అప్పుడు [illegible] పితృస్వామి [illegible] పుత్రరాజాదులు గూడ [illegible] [illegible] [illegible]

[illegible]

[illegible] 1939 [illegible] ప్రకటించిరి. [illegible] గ్రంథ రచన 1934 సంవత్సరమున. కాని వారు [illegible] గల సంబంధము [illegible]. [illegible] విషయమే చెప్పినారు.

ఇప్పు [illegible] ఆధారముగానే [illegible] రచించిరి. వాని విషయముల [illegible] గ్రంథమును, [illegible] గ్రంథమును * ఆధారముగా చేసి

* మా. [illegible] పుట. 72

కొని ఈ నాటక రచన సాగినది. ఈ నాటకము నాధారముగా చేసికొని 1908 సం. న వల్లభ నేని రామకృష్ణ కవియను నతడు వీథినాటకముగా గయోపాఖ్యానము రచించినాడు. అందు విశేషమేమియు లేదు.

రామనామాత్యుని గయోపాఖ్యాన కథ అంతయు గోపమంత్రి కృతివలెనే యున్నది. కొద్ది మార్పులు గలవు. నాటకపరిశీలనమున వానిని పరామర్శింతును.

ఈ నాటకమున కథ రెండు దినములలో జరిగినది. తృతీయాంకాంతమువరకు నొక దినము; తరువాతి రెండంకములు రెండవ దినము. ఇతి వృత్తము పూర్వ గ్రంథములనుండి స్వీకరింపబడినను కొన్ని మార్పులు గలవు. అవి నాటకకర్త చేసినవి. అందువలన ఔచిత్య నిర్వాహణము జరిగినది. దాని వలన నాటకమునకు రామణీయకము వచ్చినది. పూర్వ కృతులలో ద్వారకాపురిని సమీపస్థ కాసారమున కృష్ణుడు అర్ఘ్య మిచ్చుచున్నట్లున్నది. నాటకమున బృందావన లీలకమని కాళిందిలో కృష్ణుడిచ్చుచున్నట్లున్నది. చిత్రభానుడమునను యమునా నదీ పులిన స్థలమున అర్ఘ్య మిచ్చుచున్నట్లున్నది. నాటకము సందర్భ ఈ మార్పున కొక ఔచిత్య నాపాదించుచున్నది. "ఉత్తరరామచరితము నందువలె పూర్వ పరిచిత ప్రదేశములందు జానకిని గనుగొని వాక్యములు పల్కింపుట కనువై యుండునని లక్ష్మీనరసింహముగారు ఈమార్పును చేసియుందురు." అని సమంజసముగనే యున్నది. నిష్ఠీవన మొనరించిన వానిగొంటు గనుగొందుము చెప్పి, వాని పాతకానికి విస్మయమందియున్న సమయమున కృష్ణునకు జలదేవత గయుని వృత్తాంతము చెప్పినట్లు మొదటి రెండు గ్రంథములందున్నది. కృష్ణుని శక్తి ప్రశంసించుటకును, జలదేవత గాంభీర్యముచేసికొనుటకు, పై వాక్యము వలన దోహదమగుచున్నది. ఈ సన్నివేశము ఉచితమైన విధముననే తక్కువపడకుండనే విరాజిల్లుచున్నది. ఇట నాటకమున మనుమరులు నిష్ఠీవన మొనరించిన ఖలుని సంహరింపక మానను అని ప్రతిజ్ఞచేసిన కృష్ణుడు, అంతట తనపై యుద్ధమై 'ఎవరాతడు?' అని ప్రశ్నించినట్లు మార్చబడినది. ఇందు కలమునకు కృష్ణుడు నిష్ఠీవన మొనరించిన వానిగొంటు తెలిసి లేదు. వృద్ధి ప్రయత్నము కాదు లేదు. తను ఎరిగిన యున్నంతమే గయాదానము చెప్పుట వలన జలదేవత గాంభీర్యము నిలుపబడినది. ఇట నాటకమునందలి యీ మార్పు శ్లాఘనీయమై యుచితముగా నున్నది. ఏమియు తెలియక మహాదేవునుని పోవు గయునకు, దారి ప్రేయముగ ఉన్నంతయుగొని అశరీరవాణి శ్రీకృష్ణుని ప్రతిన చెప్పి, అర్జునాశ్రయమున శరణు వేడుకొనుమని చెప్పినట్లు గోపన మంత్రియు, రామనయు వ్రాసిరి. ఇది సమంజసముగ లేదు. గయుడు బ్రహ్మలోకమునుండి తిరిగి వచ్చు మార్గమున, నిరాశుడై వృష్ణిదేవునితో సంభాషించుచు వైరాగ్యచిత్తుడై "ఎంత మెప్పైన మన్ననైన మనకు నెల్ల" అని యనగానే గగనవాణి "నిజము గంధర్వా" అని శ్రీకృష్ణుని ప్రతిన చెప్పినట్లు నాటకమున మార్చబడినది. ఇందును కొంత లోపము లేకపోలేదు గాని పూర్వ కృతులకంటె మేలని మాత్రము చెప్పవచ్చును. పూర్వ కృతులు రెండింటిలోను శ్రీకృష్ణుడు అర్జునుని యొద్దకు గయుని రాయబార మంపినట్లున్నది. నాటకమున పక్షిరాయడాని పంపుటలోని కాలోటు తీసివేయబడినది. ఈ తీసివేయుటలో ప్రదర్శన యోగ్యత యను విషయము నాటకకర్త దృష్టిలో నున్నది. వేగవంతుని

రాయబారము తరువాత వరుసగా అక్రూరుని, సుభద్రను పంపినట్లు పూర్వ లిరువురును వ్రాసిరి. ఇన్ని రాయబారములను సాధించిన ప్రయోజన మేదియును లేదు. కనుక నాటకమున వేగవంతుని తొలగించి అక్రూరుని, సుభద్రను నొకే మారు శ్రీకృష్ణుడు రాయబార మంపినట్లుగా మార్చబడినది. ఒక కార్యమును సాధించుటకు నొకరివెంబడి నొకరు పోవుటలో కంటె ఇరువురును నొకసారి పోవుటలో విశేషమున్నది. అది సులభసాధ్య మగుటకవకాశముండుటయే ఆ విశేషము. యుక్తి యుక్తమైన నాటక మందలి ఈ మార్పు శక్తిమంతమే గాక రక్తిమంతము గూడను. నాటకమున కార్యము సాధింప బడలేదు గనుక కాలము కొంత కలసి వచ్చినది.

పూర్వ కృతులందు నారదుడు హస్తినాపురికేగి, కృష్ణార్జునుల వైర విషయము ధార్తరాష్ట్రులకు తెలిపినట్లును, అందుమూలమున దుర్యోధనుడు, ముందు శ్రీకృష్ణుని సంహరించినచో, తరువాత పాండవుల నతిసులభముగా హతమార్చ వచ్చునని తలచి, ససైన్యులై, పాండవుల పక్షమున యుద్ధము చేయుటకు ద్వారకానగరమునకు వచ్చినట్లును వ్రాయబడియున్నది. ఇది కేవలము అనావశ్యక విషయమగుట నాటకకర్త ఈ విషయమును సూక్ష్మముగ సూచించి వదిలెను. ఈ విషయమునకు ప్రాధాన్య మిచ్చినచో మూలవేదవృత్తగమున మాగును. అనావశ్యము, అపరాధము - కనుకనే చిలకమర్తి అట్లు చేసెను. నాదెండ్లవారి ద్విపదలో శీఘ్రముగ తనను గయుడు శరణు వొందినప్పుడు "దేవాది కృష్ణుండు చేసిన ప్రతిన. నాకు దీర్పంగరాదు న్యాయంబుగాదు" అని కృష్ణార్జునుల యుద్ధసంరంభమున ప్రతిజ్ఞకై "నీవన నేనన నేమి భేదంబు, నాకును, నీకును నడుమ భేదము చూపు" అని శ్రీకృష్ణునితో చెప్పి "గంధర్వ, నిన్ను నే గాచెద నమ్ము" అని గయునితో చెప్పినట్లున్నది. గయుడు పాదముల మీద బడి వేడుకొనినప్పుడు చేయుటకు న్యాయముగాని పని యుద్ధము వచ్చినప్పుడు చేయుటకు న్యాయముగా అని ఎట్లు మారునో? మారలేదు - ఈ దోషమున్నది ద్విపద గ్రంథమున. రామనామాత్యుడు దీనిని కొంత మార్చినాడు. "ఏమి చేయువాడ నిన్ను చెప్పితిగాని" అని మనమున చింతించుచుకొని కొంతదడు "ఆ యదుపతి చేసిన యద్భుతమైన ప్రతిజ్ఞ మాన్పగా, న్యాయముగాదు నాకు" అని గయునితో చెప్పినాడు. ఇది గోపనమంత్రి వ్రాసిన విధమే. పోరు ఘోరమైన సమయమున కృష్ణుడవచ్చి "నీవు నేను భేదంబు వెన్నలేదు, నను మన్నించి యీతగ నివ్వరాదా" అని శ్రీ కృష్ణునితో చెప్పె. అర్జునుని జూచి "వారిజనాభుడు ప్రేమను, తాకుండదని మెచ్చినాడు మునుపటి వలెనా, కోరిన వరమడుగుము" అనినాడు. అర్జునుడు "గయునిగాచుట వరమింతె నరకాంతక" యనినాడు. అంతట నీశ్వరుండు పార్థునితో హరిని శరణము కోరుమనినాడు, అర్జునునట్లు చేసినాడు. "నమ్మి గయు । నిన్ను గాచితి వరుసః చూడ" అనినాడు శ్రీకృష్ణుడు. ఇది రామనామాత్యుని మార్పు. నాదెండ్లవారి భావికంటె యిది మేలు. దీని కంటెను నాటకమున చేయబడిన మార్పు మేల్తరము. పరివారాయుధుల యుద్ధమువలన జగత్సంక్షోభము వాటిల్లినది. దానిని ఈశ్వరుడు వారింప నయముగాక ప్రత్యక్షమైనారు. యుద్ధమునకు సిద్ధపడిన వారియందును, హేతుభూతులైన వారియందును తప్పులున్నవి. వానిని ఈశ్వరుడే చెప్పగలడు; నిర్లక్ష్యముగా పక్షపాత మొనరించుట

గయునికప్పు. ఉద్దేశ పూర్వకముగాని స్వల్పదోషమున కంత తీవ్రమైన ప్రతిన బూనుట శ్రీకృష్ణుని తప్పు. విషయ విచారము లేకుండ అభయ మొసగుట అర్జునుని తప్పు. కనుక సంధి చేసికొనుట యుక్తమ పక్షము. ఇంతలో నాటకము ముగిసినను శ్రీకృష్ణుని ప్రతిన చెల్లలేదు. శ్రీకృష్ణునకు ప్రతిజ్ఞాభంగము గలుగ రాదు. ఆ ప్రతినవిషయమై కంకరుడు ఉక్తి చమత్కృతి నుపయోగించినాడు. స్వాయంభువుడైన శ్రీకృష్ణుడు నిజమునకు దేవకీ వసుదేవుల తనయుడు గాడు. "అట్టివాన్ని వధియింపక పోవుదునేని దేవకీ దేవికి పుణ్యమూర్తి వసుదేవునకున్ తనయుండగానికా" అని శ్రీకృష్ణుని ప్రతిన. గయుని వధియించినను వధించక పోయినను గూడ దేవకీ వసుదేవుల కతడు కుమారుడుగాడు. అట్టిచో వధించవలసిన యవసరమేమున్నది? ఇది కంకరుని వాదము. శ్రీకృష్ణు డంగీకరించినాడు. ఇది నాటకోచితమై, అనౌచిత్యము పొందదో కాని మనోహరముగ నున్నది. పూర్వ కృతులయందలి అనౌచిత్యములను సూక్ష్మదృష్టిని పరిశీలించి పరిహరించి, నాటకరూపమున ప్రాతకథనే పోతపోసినాడు చిలకమర్తి.

గీర్వాణ రూపకములయొక్క ననుసరించి ఈ నాటకమునందలి నాయకుడు ధీరోదాత్తుడు. ప్రఖ్యాతుడు. ఈ నాటకమున శ్రీకృష్ణుని ప్రతిజ్ఞ ప్రధానముగా పోషింపబడినది. అంగిరసము వీరరసమగుటచేత నా విషయము నిరూపణ మావశ్యకమైనది. శ్రీకృష్ణుని ప్రతిజ్ఞ ప్రపదనమునకు కల్పింపబడిన హేతువు స్వల్పమైనది. అయినా దానికి హేతువొసగుటకు శక్తముగాదు. ఈ లోపము మూలకథలోనే యున్నది. మార్చుటకు నాటకకర్తకు నవకాశములేదు. దీనిని సరిదిద్దుటకు సంగతిని నాటకేతివృత్తము సంవిధానమునకు లక్ష్యముగా యున్నది. ప్రథమాంకమున నాయకుని పూర్వకథయు, ద్వితీయమున గయుని ఆరాటమును, తృతీయమున ప్రతి నాయకుని ఆవిర్భావమును, చతుర్థాంకమున నాయకుని ఫలప్రాప్తికై ప్రయత్నములును, పంచమమున యుద్ధమును తత్ఫలితమును - ఈ క్రమమునననుసరించి నిర్వహింపబడినవి. సామాజికులకు ఆరంభములోనే విషయము తెలియనీయకుండ, అనుమాన చిత్తప్రవృత్తిని కలుగజేసి, హా త్వరితాహుమును దూరించుచు నాటకము చక్కగానుండునట్లు నిర్వహింపబడినది. ప్రథమాంకమున నాయకుని "ఇంక నాకిల గయుని మృత్యుమార్గమున కంపక చేసిన చిత్రదారితన్" అను వాక్యమును "ఈ దినమున నట్టివాన్ని వధియింపక పోవుదునేని దేవకీ దేవికి పుణ్యమూర్తి వసుదేవునకున్ తనయుండ గానికన్" అను ప్రతినయు సామాజికులకు ఉత్కంఠను కలిగించును. యమునా నదిని, బృందావనమును దర్శించుటకు వచ్చుటలోని శ్రీకృష్ణుని యుద్దేశమేమిటి? అటుపిమ్మట తిరువాత అర్ఘ్యము విడుచునప్పుడు జరిగినదేమి? దానికి ప్రతీకారము చేయుటకు కృష్ణుడు చేసినది ఘోరమైన ప్రతిన. అది యెట్లు నెరవేరునో అను విషయమున ప్రేక్షకుల హృదయములు సందేహడోలలో నూగును. గయునికి అయోధ్యాపాయమని ఒక విట్టూర్పునిచ్చు సృష్టించవలసిన వైచిత్రిని నాటకకర్త సృష్టించినాడు. ద్వితీయాంకమున గయుడు తన ప్రాణమును రక్షించుకొనుటకు ప్రయత్నము చేయును. ఆ ప్రయత్నమున నతడు దర్శించిన ప్రతివారును నభయము చెప్పగలవారని సామాజికులు తలపోయుచుండగా నందుకు భిన్నముగా నన్ను వేళమునిర్వహింపబడుటయు, ప్రేక్షకు లూహింపని ప్రతి నాయకుడు నారదునిచేత సూచింప

జరుగుటయు, సామాజికుల నద్భుతాయత్తచిత్తులను చేయుచున్నది. తృతీయాంకమున నర్జునుడు "ఈ ప్రభాకర నిశాకరాదిగ్రహంబులు, భూమ్యాకాశాది పంచభూతములు సాక్షులుగా నీ శరణు దానము చేసితి" ననియు "ఎవరు వచ్చి నన్ను విడువమన్న విడువ" నని గయునితో చెప్పుట. సామాజికులకు ముందు జరుగబోవు విషయము నూహించు శక్తిని మఱియు వారి శ్రద్ధను గావించును. నాయక ప్రతినాయకు లిరువురును కావలసినవారు. దీపికా దీప్తులవంటివారు. పరస్పర విరుద్ధముగ భయంకరములైన ప్రతినలు చేసిరి. ఇరువురును ప్రతిజ్ఞాపాలనము చేయుట యందు నిశ్చయము గలవారే. ఇక కథ నడచునదేది? ఎవరు నెగ్గుదురు? ఏమగును? యనుట? ఏమిమూలమున రాగా దని వారికి వైరము వచ్చినది, అది ఎట్లు పరిణమించునో? సామాజికులలో నింత భావోద్వేగము కలుగజేసి తృతీయాంకము స్థాయినందుకొనినది. చతుర్థాంకమున అత్యాహాసమంత రాయబార ప్రయత్నములను చూచి అర్జునుడొనర్చే కృష్ణుని మాటల నాలకించవేమోయని సామాజికులూహించుచుండ తెచ్చిపెట్టినట్లుగ పాత్రము వహించుట అద్భుతావహమగుచున్నది. యుద్ధము తప్పనిసరియైనది. దేవతలు, ఋషులు, ఇంకెందరో మొదలైన వారి యుద్ధనివారణ ప్రయత్నములు వ్యర్థమగుటతో కృష్ణార్జునులకు పోరు నిశ్చయమైనది. కాని సామాజికులు దాని పరిణామము నూహించలేరు. పంచమాంకమున యుద్ధరంగమున శంకరుడు ప్రత్యక్షమై వారిని వారించి శ్రీకృష్ణునిచేతనే గయుని రక్షింపచేయుట, శ్రీకృష్ణుని ప్రతినను ఉపసంహారముగ సమర్థించుట, ఆనంద ప్రతిపాదకమగు సుఖాంతమై సామాజిక మనోరంజకమైనది. నాటకమును ప్రహసనముగా చేయుటలో చిలకమర్తి ఇతివృత్తమును చక్కగా మలచుకొనినారు.

ఇతివృత్తమును నెంత చక్కగ మలచుకొనినను తన పాత్రములచేత దానిని నిర్వహింప చేయలేనిచో అది ఆకర్షించ జాలదు. చిలకమర్తి ఈ విషయమునను బాలవరకు కృతకృత్యులు కాలేదు. కాని గుణములు లేకపోలేదు. ఈ విషయములను నాటక పాత్ర సృష్టిలో లీనమొనరించి విమర్శించెదను. నాటకములందు పాత్ర చిత్రణమునకే అవకాశమున్నదిగాని వర్ణనకు లేదు. ఈ చిత్రణము స్థూలముగ మూడు విధములు. (1) పాత్ర వాచకము, (2) పాత్ర చేత, (3) ఒక పాత్రను గూర్చి మరొక పాత్ర భావము. అనగా పాత్రగతమైన వాచికము వలనను యుదాత్తత వెలయును, ఆయా సన్నివేశములలో స్వభావానుగుణముగ ఆ పాత్రచేయు చేష్టల వలనను, ఆ పాత్రను గూర్చి మరొక పాత్ర చెప్పిన అభిప్రాయము వలనను, ఆపాత్ర-చిత్రణము జరుగును. ఇది నాటకీయ శిల్పమున అంతర్భాగము. ఈ నాటకమున ప్రధాన పాత్రలైన కృష్ణార్జునులు ప్రసిద్ధులు. అనగా వారి పాత్ర వర్ణనముగాని, చిత్రణముగాని వెనుకనే చేయబడి యున్నది. మహర్షులే ఆపని చేసిరి. ఆ దృష్టితో చూచినప్పుడు చిలకమర్తి అగజాలరు. కాని వారు మనకు పూర్వపరిచితులైన కృష్ణార్జునులు కారని చూడవలయును, ఎట్లు చూచినను వారు కాకపోరు. కృష్ణార్జునులకు యుద్ధము ప్రారంభమగు వరకును ఆ రెండు పాత్రములును సహజమగు నుదాత్తతను కోల్పోలేదని చెప్పవచ్చును. ప్రథమాంకమున తన బాల్య క్రీడలను కృష్ణుడే వర్ణించి చెప్పును. అందు కొన్ని ముఖ్యముగా వినవలసినవని చెప్పును. ఇది అంత సమంజసముగ

లేదు. విష్టివవము వడగానె యుగ్రుడైపలికిన భావము వీరోచితముగా నున్నది. ఇది ఎంత వీరోచితముగా నున్నదో "ప్రతిన బాలింతు లోకముల్ ప్రస్తుతింప" అనుట అంత పేలవముగా నున్నది. చతుర్థాంకమున ద్వైతవనమునకు పోయి తిరిగి వచ్చిన అక్రూరుని, ధర్మరాజాదుల క్షేమ సమాచారము లడుగుటలోని కృష్ణుని ఔత్సుక్యము వాని బంధు ప్రేమను వెల్లడి చేయుచున్నది. అక్రూరుడు పార్థుని నిశ్చయము చెప్పిన వెనువెంటనే మామూలు మానవునివలె భ్రష్టుడై తాను చేసిన మేలు చేతలను స్మరించుకొనుట, ఆ విషయమును విని ఖిన్నయైన సుభద్రతో విరసోక్తులాడుట, సామము చెప్పవచ్చిన రుక్మిణీ, సత్యభామలతో కటువుగా మాటాడుట శ్రీకృష్ణుని అల్పునిగా చేసినవి. కృష్ణుని యుదాత్తత అంతయు భగ్నమైనది. యుద్ధ సమయమున కృష్ణార్జునుల వాగ్వాదము ఆ పాత్రముల పరిస్థితిని సూచించు చున్నది. ఇటువంటి పరిస్థితులను ఎంత సహజముగా నేర్పాటు చేసికొనినవారు వివాహానంతరమున ఇట్లు పాడుచేయుట యేలన నాటకకర్తకు పాత్ర సృష్టి విషయమున దృష్టిలేదు. సుభద్రతో అర్జునుని సంభాషణ కూడ చాల తక్కువ స్థాయిలో నున్నది. ధీరోదాత్తులైన కృష్ణార్జునులు సామాన్య మానవులవలె నున్నారు నాటకమున. ఇక గయుడు: అతివాస్తవుడు. ప్రాణము కాపాడుకొన వలయునన్న వాంఛయే అతనిది. అతని దీనాలాపములు కరుణ ప్రధానములు. మణిపురాధీశ్వరునకు చెప్పుట మూలమున తెలియుటయేగాని, ఆ అధీశ్వరుని వాని శక్తిని వకు చెప్పలేదు. చిత్రభానునినుండి చిత్తస్థితి చాల సహజము. అర్జునుని శరణు వేడినను చతురంగ బలములో కూడి హస్తినా పట్టణమునకు వచ్చినాడు. అర్జునుని సహాయమున్నను తాను గూడ తన బలముతో కృష్ణునితో పోరుటకు వచ్చినాడు. అది ఒక నగరమునకు అధీశ్వరత్వము గలవాని లక్షణము. అది గయునిలో లేదు. మిగిలినవారు సామాన్యముగనే యున్నారు. శ్రీకృష్ణుని దేహమే చెలికాడు బహు అనుచితమైన సృష్టి. ఇటువంటి విదూషక పాత్రను నాటకములందు ప్రవేశపెట్టుట గీర్వాణమునను, ఆంధ్రమునను గూడ గలదు. ఈ వెంకటికిని కొంత భేదమున్నది. నాటకమున ప్రవేశించిన పాత్ర ఒక పరమ ప్రయోజనమును సాధింప వలయును. అది లేనిచో ఆపాత్ర ప్రవేశ మనవసరము. హాస్య సాధనమొకటే నాటక పరమ ప్రయోజనము గాదు. విదూషకుడు హాస్యముతోపాటు నాటకేతి వృత్తమునకు సంబంధించిన మరొక ప్రయోజనమును సాధింప వలెను. స్వప్నవాసవదత్త మందలి విదూషకుడట్టివాడు. మాళవికాగ్నిమిత్రమునందలి గౌతముడట్టివాడు. వసంతకుడు లేనిచో భాసనాటకమునకు పుష్టి యుండెడిదిగాదు. గౌతముడు లేనిచో కాళిదాసుని రూపక ముండి యుండెడిదిగాదు. పాత్రములనగా అట్లుండ వలయును. గయోపాఖ్యానము నందలి విదూషకుడు కేవల నిష్ప్రయోజకుడు. హాస్యసాధకుడగుటయే వాని ప్రయోజన మందురా? అది యుదాత్తముగాదు. సహృదయ హృదయంగమముగాదు. రుక్మిణి, సత్య, దేవకీదేవి ఒకరి తరువాత నొకరు వచ్చి కృష్ణుని అర్జునునితో సంధి గావించు కొమ్మని ప్రార్థించుట కొంత పునరుక్తి దోషమునకు గురియగుచున్నదను చిలకమర్తివారి యభిప్రాయము సవిమర్శకము. వసుదేవుని ప్రసక్తి లేదు. పునరుక్తి యటులుండ ప్రధాన కథాగతి కుంటుపడినదీ సందర్భమున. సన్నివేశమంత యసందర్భముగా నున్నను ప్రవేశించిన పాత్రములు తమ

యుదాత్తతను నిలుపుకొనినదా యనిన అదియును లేదు. ఈ స్త్రీ జనమంతయు మగవారిని నమ్మరాదను విషయమును నేర్చుకొనిరి. వీరికా సందర్భమున సమాధాన మిచ్చిన శ్రీకృష్ణు డతి కఠినుడు. ఒకరి కొకరు వీడిపోలేరు. పంచమాంకమున యుద్ధావసానమున శ్రీకృష్ణుడు పదును "కుటిలా చారుల" అను పద్యముతో నాటకమంతయు చెడిపోయినది. ధార్తరాష్ట్రులను గెలుచుటకు తగిన పటుత్వమును పాండవులు సంపాదించిరో లేదో అది తెలుసుకొనగోరి యుద్ధము చేసినారట కృష్ణుడు. ఇంతకంటె అసందర్భమైన వాక్యము ఈ నాటకమున మరి యొకటిలేదు. నాటక ప్రాణమునే హరించినది. పాలే స్వచ్ఛమని నమ్మికొనుచుండ విషబిందు వందుబడినట్లున్నది. అప్పటివఱకు పెంపొందిన జయోత్సాహము పాత్రముల విషలిప్తహస్తముల పాలబడినవి. పాత్రముల విషయమున నాటకకర్త కొంతవఱకు జాగ్రత్త వహించి యుండి యున్నచో ఈ గుణోపాఖ్యాన ముత్తమ నాటక మయ్యెడిది. ప్రస్తుతము నాటకమున యుదాత్తత లేకపోవుటయే పెద్దలోపము. చక్రవర్తుల అంతఃపురములకు సంబంధించిన దోషము నాటకము యొక్క గొప్పతనమును తగ్గించును. అది నాటకమునకే కళంకము. నేటికిని ఆనాదరణ పాత్రమయినదే యున్నదనిగదా మనము, ఆ నాటకమును అభినయించుటకు, అనువదించుటకు మాత్రమే తగిన సంస్కారము జనులలో నున్నదనుట. జనసామాన్యము యొక్క అభిరుచినిబట్టి వాఙ్మయ గ్రంథముల శ్రేష్ఠత్వమును నిర్ణయింపరాదు. ఎవరేని పండితు లట్టివాని నిర్ణయింతురు.

ఇక వైదికమునకు కొన్ని ప్రామాణికములు. ప్రపంచవాఙ్మయమునందలి ఆ విషయమును చర్చించుట కిది అవసరము. దీనినంతటికి వైదికమునందలి పటుత్వముచే శ్రీరామమూర్తిగారు 'సమకాలిక సాహిత్య పీఠిక' పుట 42 లో "ఇది వైదిక చర్చనీయ వైదికత్వ కత గలది. అప్రయత్నలబ్ధమైన ప్రసన్నతయుగా నుండును. ఈమధ్య వచ్చినవారు శ్రీ నాథునివాటుకే చాలావరకూ సమత కలిగి సరళంగా పున్నారు వీరేశ లింగంగారి తెలుగే పీఠికలోనూ సౌలభ్యంతో గూడి వుంటుంది." అని వ్రాసినారు. ఈ యభిప్రాయము చాలామందికి సమ్మతము కాదు. నాటకమున వైదికగారి పద్యములను చర్చించునప్పుడు వచనము, పద్యము అను రెండు విషయములను దృష్టిలో నుంచుకొనవలయును. శాంతమైన మనఃప్రవృత్తిని, సహజాత్మకమైన భావమును వ్యక్తీకరించవలసి వచ్చినప్పుడు నాటకమున వచనము వాడవలయును. అందుకది శక్తము. ఆవేశముగల మనఃప్రవృత్తిని ఉదాత్తమైన భావమును వ్యక్తీకరించవలసి వచ్చినపుడు పద్యమును వ్రాయవలయును. ఇట్లున్నందున ప్రతిచోట ఒకే పద్యమును వ్రాయరాదు. అనగా ఒకే ఛందమును. వృత్తౌచిత్యమును పాటించుట ఒక శిల్పధర్మము. సంస్కృత వాఙ్మయ కర్తలు దృశ్య కావ్యముల విషయమున నీ దృష్టి గలిగి యుండిరి. శ్రవ్యకావ్యముల విషయమున చాల మంది శ్రద్ధవహింప లేదు. రెండింటిలోను ఇది యవసరమే. దృశ్యకావ్యములందు ముఖ్యము. రసానుగుణమైన రాగమునకు తగిన వృత్తముగూడ నుండవలయును. సువృత్త తిలక మను గ్రంథమున క్షేమేంద్రుడు వృత్తౌచిత్యమును చర్చించెను.

"కావ్యే రసానుసారేణ వర్ణనానుగుణేన చ
కుర్వీత సర్వవృత్తానాం వినియోగం విభాగవిత్

సువర్ణాక్షప్రబంధేషు యథా స్థానవివేశనామ్
రత్నానా మివ వృత్తానాం భవ త్యభ్యధికా రుచిః"

అని అతని అభిప్రాయము. రసానుగుణముగను, వర్ణనానుగుణముగను వృత్తమును వ్రాయవలయును. ఉచిత పట్టమున నుచిత వృత్తమును వాడవలయును. అప్పుడు దాని రుచి యుండును.

గయోపాఖ్యాననాటకమున, నాందీ భరత వాక్యములతో కలుపుకొని 208 పద్యము లున్నవి. ఇన్ని పద్యములు పాడుటకు రాత్రియంతయు నటకులు గానుచేసిన కొంద రనవచ్చును. నేటి యభిరుచి ననుసరించి యనవచ్చును. అనగా నేటి మానవుడు కేవలం మల్పశక్తుడు, అసమర్థుడు. అని మరికొంద రనవచ్చును. ఏమైనప్పటికి ఈ నాటకమున 208 పద్యము లున్నవి. ఇవన్నియు నాటకమున కుచితముగా నున్నవా? లేవా? అనునదే మనకు సంబంధించిన ప్రశ్న. ఇందు, కవిరాజ విరాజితము (3) లయగ్రాహి (1) ఉత్సాహ (1 మాలిక. 2 పద్యములు) మహాస్రగ్ధర (1) మొదలగు అసామాన్య వృత్తములు. ఈ వృత్తౌచిత్యమును విమర్శించునపుడు "శ్రీకృష్ణుని పాత్రము ధరించుటకై యుద్దేశింపబడిన వారు పద్యములు చదువగలవారగుటచే నేనా పాత్రమునకు పద్యములు వ్రాసితిని" * అను చిలకమర్తివారి అభిప్రాయ విషయమును గ్రహింప వలయును. నాటకానుకూలముగ నట్టివారు నటకులనుబట్టియే పద్యరచనచేసినారట. ఇందువలన సమయముగాని పలుచోట్ల పద్యములు వ్రాయబడినట్లు స్పష్టము. కల్పనసృష్టికి ఇది యొక లోపము. చిలకమర్తి యాలోచనము సమర్థించినారు. కాని నటకులను బట్టి వ్రాయవలసి వచ్చిన దినములవి. ఆనాటి వారి నాటకములలో అస్థానపతితములైన పద్యములు గలవు. ఈ నాటకమున సముచితస్థానమున వ్రాయబడిన ఉచితవృత్తములను గమనించిన వారలము. ముఖ్యముగ విశేషవృత్తము లుచితస్థానమున నున్నవేమో పరిశీలింప వలయును. మొదటి కవిరాజ విరాజితము ప్రస్తావనలోనిది. వసంతమును గూర్చి నటి పాడినది. గానానుగుణమైన ఆరోహావరోహణములా ఛందమున నున్నవి. ఒక వేగమును ఆ ఛందమున నున్నది. కను: "నవనవ మంజు కిసాలయ పుంజము...." అను పద్య ముచిత స్థలము నందే యున్నది. నాటక మారంభమునందు ప్రేక్షకుల కెంత యౌత్సుక్య మున్నదో నటికిని అంతయున్నది. తదౌత్సుక్యానుగుణముగను ఆ పద్యమున్నది. మిగిలిన రెండును యుద్ధ ప్రారంభమున కృష్ణార్జునులు చదివినవి. వసంతమాసమునందలి యా పద్యవ్యాసము వీరోచితముగా లేదు. అర్జునుని బెదిరించుట కృష్ణుని యుద్దేశ్యము. తన ప్రతిజ్ఞను విడనాడనని చెప్పుట పార్థుని యుద్దేశము. యుద్ధ సమయ మాసన్నమైనది గనుక ఇరువురకును ఆవేగ మున్నది. దానిని మాత్రమే ఆ పద్యములు వ్యక్తీకరించును. అంతవరకే అట వాని యౌచిత్యము. ఉత్సాహమాలిక ప్రతిమాంకమున కౌశికుని సూర్యస్తవ పట్టమున వ్రాయబడినది. ఆ విభావనకు నిరంతర ముత్సాహమే. అతని భావములును క్రొంగ్రొక్కవంగి భావములే. అట్టి యుత్సాహము, అట్టి భావములు గలవాని నోటినుండి ఆ మాలికను పలికించుట అత్యంత ముచితముగానున్నది. పాత్రకు తగినభావము, భావమునకు తగిన

* మా. స్వీయచరిత్ర పుట. 72

ఖండము అట నిరూపింపబడినది. మహాస్రగ్ధర పంచమాంకమునమున్నది దుర్యోధనుడు ససైన్యుడై వచ్చుచున్నాడని తెలియజేయించిన వెంటనే క్రుద్ధుడై భీముడు, శ్రీకృష్ణునితో కలసి తమ్ము విడిపింపవచ్చుచున్నాడని తలచి, ముందు దుర్యోధనాదులను చంప నుద్యుక్తుడగును. ఆ ఘట్టమున భీముని నోట ఆ మహాస్రగ్ధరావృత్తమును పలికించినాడు చిలకమర్తి. స్రగ్ధర పీఠమున కుదిరినదైనదే. అందుచేతను దానితోడి భాషగూడ తగినట్లుండవలయును. అట పరిష్కృ ముగ, పరుషముగ నున్న శబ్దజాలము నుపయోగింపవలయును. చిలకమర్తి ఆ పని చేయలేదు. సాహిత్యపరమున జరిగిన ఆ ప్రమాదము పండితులకు తెలిసిన మహాస్రగ్ధరలు వ్రాసినారు. అవి పరిష్కారములును, పరుషములును ఈ నాటకమున లయగ్రాహి యొకటియున్నది. ప్రథ మాశ్వాసమున ప్రవేశించిన శ్రీకృష్ణుడు బృందావన రామణీయకమును వర్ణించు పద్యమది. వసంతతిలకవృత్తమునందున్నది ఆ పద్యము. మనోహరముగనే యున్నది. అదియును చేసినవానంత వర్ణన పండితులకు పద్యము లయగ్రాహి వృత్తములనే వ్రాసెను. ఇవిగాక నాటకమున నవ్వి వేళావసరములనున్న పద్యములు కొన్నిగలవు. వీని నన్నింటిని చదువుట యనవసరము. ప్రథమాంకమున, 1. "జలధిపరివృతసామ". 2, "ఈ వివరమ్ము రాత్మ". ద్వితీయాంకము 1. "మంచిదిమడు వీక్షింపమునమెంట." 2. "జలి మగ్గే మెయిసంధి" 3. చెలిపై పటమవై. 4. "ఆ మనోహరము నాడి నన్ను చేకొంటివే". తృతీయాంకమున 1. "పటలాతీరం దిశవెత్తి వచ్చినను". 2. "సరసతప్పులనిప్పు నారాయణుడు రాడు". చతుర్థాంకమున. 1. తన్నాగా గయుడిష్టి" 2. "సంద్రైనం పలపోవలేము". పంచమాంకమున 1. "తొలుకొర్ని రాజ రాజ" 2. "నేను శ్రీహరివంశ సంభవుడనే" 3. "నేనే మన్నింపుమయా మమ్ము" 4. "వారియు వంటయు సిరిని" ఇట్టివి మరికొన్ని యున్నవి. ఐతేయను అన్నింటి పదములైన పద్య ములు చాలయున్నవి వానియందు నాటకమునకు గొప్ప విషయమున లభించినది పద్యనవి. ఈ నాటకమునందలి పద్యములందు ప్రసన్నత యున్నది. గాంభీర్యము లేదు. ధారాళతయు తక్కువ. చిన్న పద్యములన్నియు అవి పూర్తి కృతులందుంచి గ్రహింపబడినవే. కుమారంటి వారు చెప్పినట్లు ఈ నాటకమున నున్న పద్యములు ప్రసిద్ధి గాంచినవే. ఈ నాటకమునందలి వచన శైలియు అతనికి సంబంధించినదే. మిక్కిలి శిథిలమైన వాక్యరచన, వ్యావహారిక గ్రాంథిక రచన నేను కొంతవరకు శిష్టముగా నుంచవచ్చును. కాని ఆ వచనము సాహిత్యపరముగ నొక విమర్శకుడును విమర్శించకనగారు, ఉదాత్తత పొందలేదు. ఈ విషయమును వేరు పాత్ర చిత్రణము నిరూపించు సందర్భమున చెప్పినాను.

చిలకమర్తివారి నాటకములలో ఇది యుత్తమముగాదు. నాటకముల రచన ప్రారంభించబడిన క్రొత్తలో వ్రాయబడిన ప్రహసనాటకమిది. ఆంధ్రనాటక వాఙ్మయ నిర్మాతలలో చిలకమర్తికి యుత్తమస్థానమున్నది ఆ యుత్తమత్వము వారికి పొందుటకుతో నాటకమొక పెద్ద మెట్టు. కనుకనే దీని నింతగా విమర్శింప వలసి వచ్చినది. "నా నాటకములలో గయోపాఖ్యానము శ్రేష్ఠమని ప్రజ లభిప్రాయ పడుదురు. ప్రసన్న యాదవము శ్రేష్ఠమని నాయభిప్రాయము."* అని చిలకమర్తియే వ్రాసికొనెను. దానిని గూర్చి మరొకసారి వ్రాయుదును.★

* మా. స్వీయచరిత్ర. పుట. 258.

కవిత:

అహల్యా

— శ్రీ సంపత్కుమార

(సంధ్యారుణ కాంతుల్లో పాషాణంతో ఏకమైన అహల్య అంటోంది.)

ఏమని యందు నీ నిశిత
        దృష్టికి - గుండెలం దొత్తుకుందు నే
డో మనసేక దాగికొను
        సాహసతా పటిగట్టినావు, దా
ధా మిళితాత్మ వాంఛిత ప్ర
        థా ఇటు పట్టిగ చేయుదేము ? నీ
వేమొ ప్రవాంఛ నీట్లుడున
        వేము ప్రకృతి గౌతమాంగనన్.

రాయిని చేసివాసినవి
        ఇంక మనా ఉరమ్మెరాని - తే
నోయి! మనించినోయి యని
        దురిని యుండిన సుప్తి బాపి - నా
నోయిది బాపితెన నిక
        మారము పోవగరాదె, ఇట్లునన్
రాయిని పెట్టుటల్ గనుమ
        రా? నిను పోలిన పేరివాడినన్.

పరి కనులందమునన్ గనుల
        మల్పగ దోసము - ఆంతరమ్ములం
దిరవగు 'గౌతమీపతి' న
        శింపెను నిట్టుల కానుపించు - ముం
ఎర దివుగాంచుచుండి, నను
        దారుణ యుష్మవనంతి మోహాగ్
ధ్వరతకు గట్టిపెట్టుదువె!
        దోర్బ్రదు పంజరమందు గొందువే?

ఏ నొక మాయలో పడితి
        నేమొకో ? కావని నిన్ను ద్రోయగా
లేను మరిన్ భవన్మధుర
        లీలలలో ముదితాంతరంగనై
హీనత పొందలేను - అర
        రే ! ఇక నీకును నాకు నెట్లు సం
ధానము గల్గు ? చెప్పగదె !
        నా యెద రాపడిపోకయుండినన్.

నా విచికిత్స గాంచి మరి
        నవ్వెద వేలను ? గారవింపు సం
భావన నీకు నిట్టులను
        మానము హార్దైతు సంతసమేమి ? కా
దా ! విషయాది నిష్ఠ హృదయ
        యమ్ముల వారికి దూరమైన నా
యీ వనవాస నీరసము
        యేంచిన జీవిత మిట్లు నేనెరా !

రేగిన మోహ మంతమగు
        రీతుల నే నెఱుంగగలేను లో
దాగిన కోర్కెలన్ వెనకు
        దారి నెఱుంగను దుష్కృతమ్ములం
దేగగలేను ఈ ద్విత్రయ
        మేవిధి నీవు పరిష్కరింతువో ?
జాగిక యేలరా ! పడితి
        సామి ! త్వదంఘ్రుల నే సహాయ్యరా !

(ఆశ్రమంలోని తీగెలన్నీ ఎర్రగా పకపకా నవ్వినవి.)



వ్యాసము :

ఎంకిపాటలు

— "శ్రీ సుప్రసన్న"

నా దృష్టిలో ఆధునికాంధ్రకవి ప్రపంచమందు మొదటి వరుసలో నిలబడ్డవాళ్ళలో నండూరి సుబ్బారావుగారు ఒకరు. ఆయన నాకు "నాయుడుబావ" గా కనిపిస్తారు. "ఎంకి కోపాలొచ్చి - ఏ దేశమో పోయి - కల్లో నాకాపడితె - కళ్ళు తెరిసే సరికి - తళుకుమని యెంకి నా దరికి రావాలి - సరుకు కాదోసింటు సిందులాడాలి" అన్నపాట పాడుతూ వుంటారు.

నండూరి సుబ్బారావుగారి ఎంకిపాటలు తెలుగు దేశంలో విననివాడు లేడు. రోజూ రేడియో ఆ పాటలను పాడుతుంది. ఏ సంగీత పరులయినా సాహిత్య పరులయినా అవి వాళ్ళందే. ఇలాగా ఎంకిపాటల్లో ఉన్న ఏదో విశేషం అశేషంగా ముప్పై సంవత్సరాలుగా ఆంధ్ర ప్రజానీకాన్ని ఆకర్షిస్తూనే ఉంది. ఇదేదో విశేషం ఇలానే ఉండిపోగలదనిగూడా నాకు నమ్మకంగా ఉన్నది.

ఈ పాటల్లో సంగీత సాహిత్యాలూ ఎలా మేళవించుకు పోయినాయంటే, కేవలం త్యాగరాజస్వామి కీర్తనలు సరిగమల పరిసలతో అంటే వాళ్ళు పాడితేనేగాని వినని వాళ్లూ, కేవలం 'లాలిలప్పు' పాటలు ఏరోజు విని మారోవి ఆ రోజే వదిలి ఆనందించేవాళ్లా గూడా కలిసి ఎంకిపాటలంటే ఎందుకో చెవులు కోసుకుంటారు. వీళ్ళేకాక ఎన్నడూ పాట కచేరీలకు వెళ్ళని పెద్దవాళ్ళు కేవలం సాహిత్య పరులు, సాహిత్యాన్ని పూజా ద్రవ్యంగా భావించేవాళ్ళుకూడా ఈ పాటలు వింటున్నారు. అదిగో అవైపు పల్లెటూరి వాళ్ళుకూడా వింటున్నారు. వాళ్ళకు ఇటు సాహిత్యమన్నా అటు సంగీతమన్నా గిట్టదు.

మన మంతా వేదాంతులం గదా! అందుకోసం మనం ప్రణయ కవిత్వం ఎలా వ్రాస్తాం? ఇది తుచ్ఛమైన కామానికి చెందిదా? అనేది పూర్వంలోనే భారతీయ మేధావంతుల బుర్రల్లో మెరిసింది. ఇకనేం? వాళ్లు ఆ ప్రణయాన్ని దేవునికే అంటగట్టారు. అప్పుడు పరమాత్ముడైన శ్రీకృష్ణుడుకూడా "శ్రీ రాధాధర బింబము చుంబించియు రాజిల్లు" వాడైనాడు. శ్రీ వత్సకౌస్తుభాంకిత వక్షఃప్రదేశము గల విష్ణుమూర్తే అవ్యక్తంగా మనకు కనిపించటం మానేశాడు. ఈ రసికమైన శృంగారానికి ఓ పేరు ఇచ్చారు "మధురభక్తి" అని.

ఈ మధురభక్తి సంస్కృత సారస్వతంలో జయదేవుని "గీత గోవిందం" చేతా తెలుగు వాఙ్మయంలో క్షేత్రయ్యగారి "మువ్వ గోపాల" పదాలచేతా సమృద్ధమై పోయింది. నారాయణ తీర్థాదులు అన్నమాచార్యాదులు కూడా ఈ సాంప్రదాయాన్ని తేజోవంతం చేశారు.

ఇరవయ్యో శతాబ్దం మొదట్లో ఆంధ్ర సారస్వతంలో గొప్ప విప్లవం వచ్చింది. అంతకు ముందు పిల్ల మనుచరిత్రలూ, పిల్ల వసుచరిత్రలూ పుట్టి కవిత్వం అంధయుగంలో ఉండేది. గురజాడ, రాయప్రోలులవల్ల తెలుగు సారస్వతంలో ముఖ్యంగా కవిత్వంలో మార్పు వచ్చింది. తెలుగు కవిత్వంలో 'రామాం

విజం' ను ప్రవేశపెట్టినవారు శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు. అంతకుపూర్వం రాజప్రాసాదాలలో, ఉద్యానవనాలలో, ఉంపుడుకాంతల కౌగిళ్ళలో చిత్రవిచిత్రమైన శయ్యలలో సాగిన ప్రణయాన్ని సామాన్యమైన తెలుగు మనుషుల మధ్య జరిగే ప్రణయంలోకి మార్చారు. సుబ్బారావు తన శృంగారం కేవలం భార్యాభర్తల ప్రణయమే కాకుండా ప్రేమయొక్క సర్వతో ముఖమైన శక్తి. వాత్సల్యం, స్నేహం వంటి గుణములకు కూడా స్థానం ఉండేట్టు చేశారు. అందుకే "అమలిన శృంగారం" అని దాని పేరు.

కృష్ణశాస్త్రి ప్రణయ కవిత్వం మొదట్లో పరమావధిగా పలికిస్తారు. ఆయన ప్రణయంలో ప్రియుని దాస అనుభవించారు. ఆయన ఆ ప్రియుని దాసను ప్రతిబింబింపచేశారు. అతని కవిత్వం వేణువై ఊరిస లాలించింది "మీరు పరిపాలించరా నేనొచ్చిన వన్నె" అన్న గీతం హృదయాలను కదిలించింది. దేశంలో ప్రణయకవిత్వం అల్లుకు పోయింది. ఫలం అప్పట్లో ఈ కవిత్వం స్థితి హిమాలయ కొండల్లోంచి వచ్చిన ప్రవాహం మైదానాల్లో ప్రవహించడం దాకా వచ్చింది.

ఈ రకంగా కృష్ణశాస్త్రి ప్రతిభ వ్యక్తిత్వం తగిన పేరొందిన సంపాదించారు ఈ ప్రణయ కవిత్వాన్ని వేరొక రకంగా ఉపయోగించారు. కృష్ణశాస్త్రి - రాయప్రోలు వాళ్ళ రొమాంటి విజం' లో ఛందస్సు పాతదే. భాష దాదాపు పాతదే. కొంత సారళ్యం వచ్చిందికాని, ఛందస్సులనుకూడా మార్పుచేయడం గురించి దాకా వెళ్ళ లేదు. కొంత పోయింది. మిగిలిన వాళ్ల కొన్నికొన్ని గేయాలు తప్ప ఎక్కువగా పాత ఛందస్సే వాడుతూ ఉంటుంది. క్రొత్త ఛందస్సులో క్రొత్త తీరులో 'కిన్నెరసాని పాటలు' వెలువడినై. కాని 'నండూరి' హృదయంలో హఠాత్తుగా "గుండె గొంతుకలోన కొట్లాడుతాది కూకుండ నీదురా కూసింత సేపు" అనే చరణాలు వెలసినై.

దాంతో ఆయన ఎంకి ఆరాధన సాగింది. ఈ శీర్షం మొదట్లో ఇట్లా సాగుతుందనుకోలేదు. ఆయన ఇంతవరకూ లేని వింతంగా భాషలో విప్లవం తీసుకు వచ్చారు. ఎంకి పాటల్లో ఆయన వాడిన భాష అంతకుపూర్వం ఎవరూ కావ్యస్థాయి చేసి ఉండలేదు. అలాంటిదే భాష అంతకు ముందు జానపదుల పాటల్లో మాత్రం ఉండేది. అప్పటిదాని సాహిత్యంగా అంగీకరించ లేదు. ఈ భాష స్వీకరించి పామరులని సాహిత్యంలోనూ సంగీతంలోనూ ప్రవేశం చేయించేట్టు చేసుకున్నారు సుబ్బారావుగారు.

ఈ కావ్యంలో భాష ముఖ్యంగా అయిన సమాజంలో క్రింది తరగతికి చెందిన వాళ్ళ భాష. దీనికి ఉపోద్ఘాతం రాసిన 'పంచాగ్నుల' వారు దీన్ని 'ఎంకిపాట' అనీ 'పెంకిపాట' అని వ్యవహరించారు. ఆ కాలంలో భాషాభిమానులు కొందరు ఈ పాటల విషయంలో వ్యతిరేకత వెలిబుచ్చారు. వాళ్లకు ఈ భాష పండితులకి గ్రాహ్యం కాదట. "వాక్యం రసాత్మకం కావ్యం" అన్న విశ్వనాథ పండిత రాజు సిద్ధాంతం నమ్మినవారు. రసాత్మకమైన ఈ గొప్ప కవిత్వాన్ని ఏదో భాషవల్ల దాగిపోయేటట్టు చేయనున్నట్టు. పరమ కిమ్మిషమైన నాటకం చూసిన ప్రేక్షకుడికి, కావ్యంలో అయితే చదివేవారికి రసానుభూతి కలగాలి. రాముడిపాత్ర వేసే నటుడు నీచంగా తనో వ్యక్తిత్వం గంటల తరబడి నిలుస్తూ ప్రేక్షకుల అప్పగించకపోతే నాటకం అదేవిధంగా అట్లాగే ఈ కావ్యంలోనో ఆ కావ్యంలోనో భాషి

కానీ కొత్త ఇది రసవంతమైన పదం, అది రసవంతమైన పదం అంటే ఎట్లా? నాయుడు బావా, ఎంకివంటి సామాన్య గ్రామీణ నాయికా నాయకులు ఏ ఇంద్రుడివలెనో, ఏ దమయంతి వలెనో సంస్కృత సమాసాలతో ఊహా గీతా లాలపిస్తే ఎలా ఉంటుంది? పాత్రోచితమైన భాష కావాలనే కదా మన వాదం?....

"గ్రామ్యభాషలో రసోత్పత్తి జరుగదని" ఓ కవిచక్రవర్తి అన్నాడనుకోండి. ఎందుకు జరుగదు? రసమంటే విభావానుభావ వ్యభిచారి సాత్త్వికభావములు రత్యాది స్థాయీ భావములందు ఏ రూపంలో వ్యక్తమౌతవో అదే రసం కదా? అయితే విభావానుభావులు, రత్యాది స్థాయీ భావాలు గ్రామ్యభాష మాట్లాడుకొనే గ్రామీణుల కుండవా? అయితే వాళ్లయందు రసోత్పత్తి జరుగ దెట్లు? ఆ రసోత్పత్తిని వాళ్ల భాషలో వాళ్లు వ్యక్తం చేసుకుంటారు గదా! అలాంటప్పుడు గ్రామ్య భాషలో రసోత్పత్తి జరుగదనే వాదం అబద్ధం అయి పోతున్నది.

అందుకని గ్రామీణ పాత్రలను తీసుకొన్నప్పుడు వాటికి తగిన భాషకూడా ఉంటే గాని రసోత్పత్తి జరుగనేరదనేమాట సత్యం. అందుచేత శ్రీ నండూరి సుబ్బారావుగారు తమ ఎంకిపాటలలో 'నాయుడు బావ' 'ఎంకి' పాత్రలకు తగినట్టు భాష తీసుకున్నారు. ఇలానే ఈ గ్రామ్య భాషావిధంలో కృషి చేసినవాళ్లు చాలమంది ఉన్నారు. కాని వారు విఫలులై పోయారు. వాళ్ల పాటలకు 'ఎంకి పాటల' సౌందర్యం రాలేదు. ఈ రంగా ప్రయత్నం చేసిన వాళ్లలో శ్రేష్ఠుడు శ్రీ అడవి బాపిరాజు.

ఎంకి పాటలు తెలుగులో క్రొత్త రకమైన ప్రణయకవిత్వానికి పునాది వేసిందని చెప్పాను. ఈ ఎంకి పాటలంతా 'నాయుడు బావ' హృదయం అని చెప్పవచ్చు. వీట్లో ఎక్కువ పాటలు నాయుడు బావవి. కొద్దిమాత్రం ఎంకివి. కొన్ని ఇద్దరివీను. తను తక్కువ పాటలే పాడినా నాయుడుబావ కంటే మంచి పాటలే ఎంకి పాడింది.

ఇంతవరకూ ఏ ప్రబంధాన్ని విమర్శించినా "ఈ నాయకుడు ధీరోదాత్తుడు, నాయిక ప్రౌఢ, స్వాధీన పతిక" అని అలంకార శాస్త్రం కొలబద్దతో కొలవడంలో సరిపోయేది. ఇప్పుడు అలాకాదు. ఇందులో నాయకుడు "నాయుడు బావ." ఈ నాయకుడు ధీరోదాత్త గుణాలు ఉన్నాయో లేవో తెలియదు. ఈ క్రొత్త ప్రణయ నాయకుడు ఇదివరకున్న ప్రబంధాల్లోని ప్రణయ నాయకుల లాగా ఓ మోతమోసిన మట్టిబొమ్మ కాదు. ప్రబంధాల్లో నాయకుడు మన్మథుని మన్మథుడు. నలకూబరుడు....ఇత్యాది సర్వ లక్షణాలూ కలిగి ఉంటాడు. నాయిక చంద్రబింబాస్య, కువలయలోచన, భృంగాలక.... ఇత్యాదులతో కూడి. వారిద్దరి ప్రణయంకూడా అన్నిట్లో మామూలే. చూసుకోవడం, ప్రేమించుకోవడం, విరహవేదన పడటం, పెళ్లి, సంభోగ శృంగారం ఇంతే. ఏ ప్రబంధమైనా ఇంతే. తేడా ఉండదు.

నాయుడుబావ సచ్ఛృంగార రసమూర్తి. అతనికి ఎంకియందుగల ప్రణయము అపారము. అది కామం కాదు. ప్రబంధాల్లోలాగా మరి ఏపాటి సంభోగ వర్ణన ఈ కావ్యంలో ఉండదు. ఈ ప్రణయం హృదయాలకు సంబంధించింది. "ఓ వెలుతురు పిల్లా, నీ కాపుర మెక్కడే" అని నాయుడుబావ ప్రశ్నిస్తే "నీ నీడలోనే మేడ కడతా నాయుడు బావా" అంటుంది. ఆ వెలుతురుపిల్ల నాయుడు

బావ పీపలో ఉంటానన్నదంతో నాయుడియం బావెంతో పరమోదాత్తమయిన ప్రణయ భావం గోచరిస్తుంది.

నాయుడుబావ [illegible] పంటపొలాల్లో వచ్చేవేళ [illegible] గట్టి పేటుగా వస్తున్న ఎంకి [illegible] వాయ్యార మొలకిస్తుంది. ఎంకితో నాయుడుబావ తిరునాళకి పోతాడట. అక్కడ ఆయన స్వామితో ఏమని [illegible] విందుకుంటావా అంటే "[illegible] [illegible]" అని. ఎలాంటి కోరిక? ఎంకి మాటంటా [illegible] [illegible] తోటలోకిపోయి [illegible] [illegible] [illegible] [illegible] పోయిందట. [illegible] ఎంకి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎంకి [illegible] "[illegible]" అని [illegible]. ఎంకి [illegible] [illegible] చూస్తుంది. [illegible] తెల్లవారి [illegible]. ఆమె [illegible] [illegible] [illegible] [illegible]. ఆమె [illegible] [illegible]. ఆమె [illegible] [illegible] [illegible].

నాయుడుబావకి కొన్ని సరదాలున్నై. ఎంకి పాటుగూడుపోయి మళ్ళా రాలేదని కోపం వచ్చి ఒట్టుపెట్టే పడుకుంటే ఘల్లు మంటూ ఆమె వచ్చి "పెళ్ళి వచ్చా"నని చెప్పాలట. పాడుగమ్మతో తాను పాటపాడే వ్వుడూ, పొలం నుండి పొద్దుపోయి వచ్చి నప్పుడూ ఎంకి రూపు చూడాలని నాయుడు బావ కోరిక.

ఎంకి గాలొకసారి పోకితే దాలు తోటంతా [illegible] తొక్కేస్తాడట నాయుడుబావ. నాయుడుబావ ఉత్తరాలని పోయి లగువాలు చెప్పే మాయవేషంతో లగువం అడుగు అంటాడట. ఆమె ఉత్తమాటలతే అంటుంది. "ఈకోజా వీరాజా [illegible] పోయినావు. ఆయన రూపు మారిపోయింది. మీరు మొట్ట మొదట్లో [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. కొన్నిరోజుల్లో [illegible] కొడుకు పుడతాడు. నిజం [illegible] [illegible]." అని నాయుడు బావ [illegible] [illegible].

[illegible] [illegible] ఎంకినే చూస్తాడు. [illegible] ఎంకి [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] ఇలా అంటాడు: "[illegible] - [illegible] - [illegible] - [illegible] నాకు" అని. [illegible] [illegible]!

[illegible] ఎంకి. [illegible] నాయుడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎంకి అలాగే [illegible]. నాయుడు బావ [illegible] లేడు. ఆమె [illegible] లేదోయంటే [illegible] [illegible] [illegible]. అద్దములో చూస్తుంటే వెనకాల [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. ఆమె నాయుడు బావ తానూ అతిసపోటుకు [illegible] [illegible]. [illegible] తరంగాలను చూచి నాయుడి బావ మనస్సులా తలపోస్తుంది. చంద్రుడు ఆ [illegible] తనరాజా వస్తాడంటే అందు [illegible] [illegible]. [illegible] [illegible] చిత్రంగా ఉంటుంది. ఎంకి "బావా! అద్దములో నీ రూపు ఇంతే ఉంది. ఇంత చిన్నదాన్లో నీ వెట్లా పట్టా" వంటుంది. "ఇన్ని అందాలు గల నీవు నా గుండెలో ఇమిడి పోలేదా"

అని నాయుడుబావ సమాధానం ఇస్తాడు. ఇట్లా ఉంటుంది వాళ్ళ ధోరణి.

ఎంకికి పూలదాసలు తెలుసు. పూల పనులుకూడా తెలుసు. నాయుడుబావ చంద్రుని పెద్దమనిషిగా ఎన్నోదాసలు చేసినాడు. కాని తీర్పు లేదు. ఆమె అంటుంది చంద్రుణ్ణిగూర్చి "నాకానిపూనాడు, నీకాని పూనాడు, పద్దె పెద్దుదెత మనకు పెద్దమని నన్నాడు." "కస్తూరి పేరేల వెంకుటూరా! కడుకాడ పేర వెంకుటూరా!" అని అంటుంది. ఎంకిని ఏవలవెలుగుల గంగ కొల్చింది. ఎంకి నిజమెత్తు కానాలు చేసింది. "ఏకై లేని సొంత ముద్దులాడుగు దేవతకు మొక్కులిగింత పెట్టింది." అని అంటటితో ఆగక కాదే పక్కోత్తారమని పదును "శంకరా" పలికింది. ఆమెనేం చేస్తాడు? "తల తడుముకొని తానె తబ్బిబ్బైనాడు."

పటిపై కొమ్మ ఉయ్యాలగా ఎంకి ఉయ్యాల ఊగింది. వెన్నెల పైనుంచో ప్రకాశిస్తున్నాడు. అప్పుడు ఊగుతుండే వెన్నెల బహుబాహల్లో ఆమెను అలంకరించింది. దీపంగానూ, తిలకంగానూ, హీరంగానూ, కిరీటంగాను ఆ వెన్నెల ఆమెకు సేవచేసింది.

ఈ రకంగా ఎంకిని ఒక సామాన్య ప్రణయినిగ మాత్రమే కాకుండా దివ్యప్రణయ స్వరూపిణిగా చిత్రించినారు. "ఎంకొక్క దేవతై పలికె నంటాడు" అంటాడు. ఎంకి దేవతై వెలసింది.

ఈకావ్యంలో కవి ప్రతిభ అతిమోహనంగా విస్తరించింది. ఆ జానపద వాతావరణాన్ని తన పదజాలంచేత సుందరతరంగా మార్చి వేసినాడు. అప్పుడు సుభాషిత కాంతికిలా పొద ములు చేసి. అడుగడుగునా పాలానా, తోటనా, పొలపుప్పునా, ఈరిగమ్మలా తప్ప నాగరికమైన వాతావరణమే లేదు.

నండూరి సుబ్బారావుగారు ఎంకిపాటలు తప్ప మరేమీ రాయలేదు. కాని వారిపేరు సాహిత్యంలో చిరస్థాయిగా ఉండిపోతుంది. ఎంకిపాటలుకూడా సాంఘిక తోవానుల ప్రజాహృదయంలో చేరిపోయింది. ఆధునికాంధ్ర సాహిత్యం చదిగి ఉన్న కొన్ని ఉత్తమ కళా ఖండాలలో ఎంకి పాటలకు ప్రముఖస్థానం ఉన్నది.

ఒకో పాటను చూస్తే భావం స్పష్టంగా తెలియటానికి సంగై వేడుకయిన రావాలని అన్నారు పండితులు కొందరు. కాని శ్రమ అనుకోకుండా వ్యాఖ్యాత ఎంకిపాటలను వ్యాఖ్యానంగా బృహత్సంకలితంగా చదివితే వానిలోని మణికాంతులు మరింత జాజ్వల్యమానమై వెలిగిపోతాయి.



కథానిక :

కృతార్థ

— "శ్రీ సిద్ధాయత్రు"

సిగ్నల్ ఇచ్చి చాలసేపయింది. సుబ్బారావు పాంటు జేబుల్లో చేతులు దూర్చి ప్లాటుఫారం మీద అటూఇటూ తిరుగుతూ బండికోసం ఎదురు చూస్తు న్నాడు. ఆకాశంలో మబ్బులూ, చందమామలకు పోటీ పడింది. కొంచెంసేపు వెన్నెల, మరికొంచెంసేపు మసక చీకటి ఆ అర్ధరాత్రివేళ దోబూచు లాడుతున్నవి. అల్లంత దూరాన రైలుబండి రైటు కాంతులు కనిపించినవి. అందరితోపాటు సుబ్బారావుగారూ పెట్టె బెడ్డింగు దగ్గరకు చేరారు....

బండి "కీచ్" మని చప్పుడు ఆగింది. ఆ సమయంలో లోకమంతా నిద్రిస్తుంటే ఆ స్టేషన్లో ప్రాణికోటి పరుగులు తీస్తున్నది. పోర్టర్ "మహబూబ్ నగర్" అని అరుస్తున్నారు అటూ ఇటూ తిరుగుతూ. సుబ్బారావు సెకండ్ క్లాస్ పెట్టె ఎక్కాక వున్నచో వెతికి కూర్చున్నాడు. బెడ్డింగ్ తెచ్చింది లోపల పెట్టించాడు. కూలీకి పైకం ఇచ్చివేసి ఎక్కి తలుపు గట్టిగా మూసివేశాడు. ఆ గట్టి శబ్దానికి తోడు ఏదో గాజుల గలగల ఆ పెట్టెలో ఒక మూలనుంచి విని పించింది. సుబ్బారావు అటువైపు దృష్టి సారించాడు. ఏదో చిన్నమూర్తి. నిద్రా వస్థలో. ఒక ప్రక్కనున్న బెడ్డింగుమీద కూచుంటున్నది. దాని ప్రక్కన ఒక షరాబా యువకుడు, అతను కూడా ఊగుతున్నాడు. వారి సీటు కెదురుగా ఇంకొక సీటుమాత్రమే వుంది. దానిమీద ఒక ప్రొఫెసరులా వున్నాడు ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ చేత పట్టుకొని ప్రక్కకువాలి తూగుతున్నాడు. అతన్ని చూస్తే ఎవరో తనకు పరిచిత వ్యక్తిగాతోచింది సుబ్బారావుకు. దగ్గరకుపోయిచూస్తే తన పాత స్నేహితుడు వెంకట్రావు.

"అరె! వెంకట్రావ్!" తట్టి లేపాడు సుబ్బారావు వెంకట్రావుని. "ఏంరా ఎక్కడనుంచి వస్తున్నావంటె ఎక్కడనుంచి వస్తున్నా" అని కుశల ప్రశ్నలు వేసు కొని కాస్త నవ్వుకుంటూ సిగరెట్లు కాలుస్తున్నారు. ఇదంతా చాల చిరాకు కలిగిస్తు న్నట్లుగా ఆ ఎదుట సీటులో పిల్ల చేతులు ఊపిస్తూ గాజుల గలగల ఎక్కువ చేస్తుంది. సుబ్బారావు ఎందుకో అటు దృష్టి మరల్చి ఏకాగ్రతగా చూచాడు. ఏదో పెద్దఇంటి పిల్లలా కనిపిస్తుంది. ప్రక్కనవున్న వ్యక్తి తన సంబంధీకుడులా

తోస్తుంది. ఎందుకంటే ఆ తూలికలో అప్పుడు ఆయన బిగించిన కూడ పడటం సుబ్బారావు గమనించాడు. ఆమె మొహంచూచి "అందాలరాశి" అని చెప్పుకోలేక పోయినా, అందాలు మాత్రం కలదని ఆమె తెల్లని నుదుటి మీద వెలుగుతున్న చక్కని సింధూరపు చుక్క వెక్కిరించినట్లయింది సుబ్బారావుకు. టాపునకు అతుక్కొన్న 'ఫాన్' కాస్త అంత వేగంగా తిరుగుతుంటే ఆమెముక్కు ఆ నల్లని వంకుల ముంగురులు అటూ ఇటూ తేలుతూ ఆమె కొక వింతసోయగాన్ని ఇస్తున్నవి. ఆమె అనుకొన్న ఆ కిటికీనుంచి అవతల వైపుకు దృష్టిపోయింది. మిణుకు మిణుకుమనే చుక్కలమధ్య దివ్యంగా వెన్నెల విరజిమ్ముతున్న వెన్నెలరాజు. ఆ వెన్నెల ననుభవిస్తూ ఆ కొలిదలూ, ఆ అలవులూ. ఇంక అంతే. ఆమె ప్రక్కనే వ్యక్తి కదిలాడు. మొహం వంచుకొని వుండటంవల్ల ఆ క్రీనీడలో సరిగ్గా అగుపించలేదు. అయినప్పటికీ సుబ్బారావు భావ ప్రవాహానికి కట్టపడ్డది.

"ఏంరా? సుబ్బారావ్! ఇంకా చదువుతున్నావా? లేక వుద్యోగమా?"

"ఇంకా ఎందుకురా! బి. ఏ. పోయిన సంవత్సరమే అయిపోయింది. ఉద్యోగం కోసం ప్రయత్నించాను. వెంటనే చిన్న ఉద్యోగం ఖాళీ వుంటేంది. చేరాను."

"అయితే పైసలకు కొదవలేకుండా ఖర్చు చేస్తున్నావన్నమాట?"

"ఏముందిలే! ఇంటికి కొంత పంపి మిగిలింది నాకు పనికి ఉపయోగిస్తున్నా."

"ఆఁ! మర్చిపోయాను. నీ పెళ్ళి గురించి ఏమైనా మాటామంతీ జరుగుతున్నదా?" సుబ్బారావు ఆ ప్రశ్నకు జవాబుగా ఒక దీర్ఘ నిశ్వాసం విడచాడు భారంగా. "ఏమని చెప్పమంటావ్! చాలా మనువులు వచ్చిపోయినవి. కాని మానాన్నగారు తిథివార నక్షత్రాలన్నీ లెక్కపెట్టి సంబంధం చెడగొడుతున్నారు. నా అనంగీకారాన్ని నేను ఒకసారి సూక్ష్మంగా వెలిబుచ్చినా ఆయన గ్రహించుకో లేక మళ్ళా అదే ధోరణిలో నడుస్తున్నారు. పోనిస్తే ఎన్నాళ్ళు జరిగాల్నో అనాడే జరుగుతుంది."....

"కాలేజీలో గూడ మడిగా వున్నావా?"

"లేకపోతే అంత చలాకీని కానని నీకు తెలుసుగా! అదే అబ్బాయ్! నీకు తెలియదుగాని వంటరి తనంతో చిరకాలం ఉంటే బుర్ర కాస్త మొద్దుబారి మానవుడు జడుడై పోతాడేమోననిపిస్తుంది. ఆ జడత్వం రాకముందే గవన

ఒకరి స్నేహితం లభించిందంటే. ఆ జీవితం ఆనందానికి, ఆదర్శాలకూ, అందాలకూ నిలయమౌతుంది. అప్పుడుగాని మానవునికి - ప్రకృతికివుండే అనిర్వచనీయ సంబంధం గోచరంగాదు...." సుబ్బారావు ఇలాగా వేగంగా సాగిపోతున్నాడు.

"అబ్బబ్బ! ఇంకచాలు, చాలుకోవాలు. మనోశాస్త్రమంత మూటకట్టుకొని మోస్తున్నట్టుంది."

"ఏం?"

"లేకపోతే ఈ పైత్య మేమిటంటా?"

"నీ కట్లానే అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో గనక అలాంటి పైత్యమే లేకపోతే మన జీవితం పాడుబడ్డ బంజరు భూమిలా మారేది". కొంచెమసేపు నిశ్శబ్దం ఆవరించింది. ఎదుటి చెట్టుమీద ఆ లావుపాటి చేతిగాజుల గలగల మాత్రం అప్పుడప్పుడు వినిపించింది. వెంకట్రావు సిగరెట్టు ముట్టించి ఇలా అనిగాడు. "సింహాద్రాదామిలో....పోటీలో.... మట్టిపోయా.... నీ అడ్రసేమిటో కాస్త ఇవ్వు" "నాదగ్గర చెప్పు లేదు. నీవు దానిలో చెప్తా. మార్చంద్ బిల్డింగ్, పీతాబూని. హైదరాబాదు, అని వ్రాస్తే వచ్చేస్తుంది ఉత్తరం. నీవు సింహాద్రాదామలో వుంటున్నావా?" అప్పుడు అన్నాడు వెంకట్రావు. సుబ్బారావుకు విసుకు వస్తుంది. తూలటం మొదలుపెట్టాడు. కాని మెదడులో గలగలలు మాటమాటనా వినిపిస్తున్నాయ్. అంతకంటె ఎక్కువగా రైలు చేసే మోత - ఏదో శక్తి వచ్చింది కాబోలు. మోత ఎక్కువయింది. ఆదేమోత ఆదేమోత. అలాగే సాగిపోతూవుంది. వాడు టానే ఊగుతున్నాడు.

పైన ఇంకొ ఒక్క కాండిల్ బల్బు వెలుగుతూవుంది. అలమారలోని గడియారం ముళ్లు పది గంటల్ని చూపిస్తున్నాయ్. పత్రు బల్లమీద రెండు పుస్తకాల దొంతరలు వున్నాయి. ఒక పుస్తకం మాత్రం సుబ్బారావు చేతులో తెరవబడి వున్నది. పుస్తకాన్ని చూస్తూ చూస్తూ ఉండంగ అతని మనస్సు మరో ప్రస్తావన మీదకుపోయి అచ్చటనే ప్రదక్షిణాలు చేయటం మొదలు పెట్టింది. ఆ మనస్సు మధురమైన ఊహాలతో మనోహరమైన సౌధాలు నిర్మిస్తుంది. ఇంతవరకూ అలాంటి సౌధాలు ఎన్నోసార్లు కట్టబడినవి. కాలక్రమేణ ఊహాల హద్దువరకే అవి పరిమితమై యుంటాయని అతనికి అనుభవ పూర్వకంగా తెలుసు. అలా తెలిసి కూడ రెండు నెలల క్రితం కనుపించిన ఆ సుందర మూర్తి, ఆమె చేతిగాజుల గల

గలటు అతనికి కళ్ళముందు అప్పుడే జరుగుతున్నట్లు అనుభూతుడయ్యేవాడు. అది కూడ ఒక మధుర స్మృతిగా మిగిలిపోతుందేమో అన్నశంక, చింత అతన్ని వెంటాడుతున్నా. ఆకలుపుటుకు త్రాళ్ళ మాదిరి తయారై అతని ఆత్మ విశ్వాసాన్ని చెదిరి చెదిరిపోకుండా గట్టిగా బంధించినమ్. అందుకనే చేతిలో ఉన్నపని కాస్త చేతికే వప్పజెప్పి, కిటికీలో గుండా పక్కాలకేసి ఏకదీక్షగా చూస్తున్నాడు.

తలుపుతట్టిన చప్పుడైంది. సుబ్బారావుకు వినిపించ లేదు. మరికొంత తడవుకు తన పేరుతో ఎవరో పిలిచినట్లు వినిపించింది. చివాలున లేచి తలుపు తీయంగనే దివ్యకాంతి వచ్చిన వ్యక్తిమీద వాలింది. ఆతనొక పెద్ద మనుష్యులా కనపించాడు. ముదుసలితనం ఆయనగారి వ్యక్తిత్వానికి గాంభీర్యాన్ని చేకూరుస్తావుంది. ఆయనను చూడంగనే సుబ్బారావుకు ఎక్కడో కలిసినట్లు కనిపిస్తుంది, కాని ఫలానా చోట అని మనసుకు రాలేదు. ఆయనప్పటికీ మర్యాదగా "నమస్కారమండి! దయ చేయండి లోపలికి" అని వదలి కుర్చీ చూపించాడు. "తను ఏపనిమీద వచ్చానో" అని అడిగినట్లుగా ముఖంలో కొంచెం మౌనంతో నిలబడ్డాడు. ఆయనగారు జేబులోని పొడుగాటి చుట్టలోని వక్కపొడిని ఒక గుక్క తీసి నములుతూ చాల నెమ్మదిగా.

"అబ్బాయ్! నీవు నన్ను గుర్తుపట్టినట్టు లేదుగాని, నెవెవరో నాకు పూర్తిగా తెలుసు." సుబ్బారావు గుటకలు మింగుతూ "అందుకనే మిమ్మల్ని ఎక్కడో ఒకసారి...."

"ఒకసారేంటి? నీకు చాలసార్లు ఎదురుపడ్డాను. అది పోనీలేగాని మీనాన్నగారి నామధేయం ప్రకాశరావుగారు కదూ?"

"అవును" మీకెలా తెలుసన్నట్లు చూశా డాయనవంక.

"మొన్న మీయింటికి వెళ్ళి పెళ్ళి నిశ్చయం చేసుకు వచ్చాను." సుబ్బారావు పాదాలక్రింద భూమి కదిలి జారుతున్నట్లయింది.

"మీ అమ్మా, నాన్నగార్లు చాల కష్టంమీద ఒప్పుకున్నారు నాయనా!"

"నాకేమీ అర్థం కావటంలేదు."

"అదెంతపని! నీకోసమని మా పిల్లను మీవూరికి తీసికొనివెళ్ళి ఎంతో నచ్చచెప్పి ఏర్పాటు చేసుకొని వచ్చాను. పిల్ల అందంగా ఉండదేమోనని నందేహించకు. అందాల బరిణె. మెట్రిక్ పరీక్షా చదువుతున్నదే."

"అలాగా?" ఎదురు ప్రశ్న వేయటానికి ధైర్యంలేదు.

"ఇంక కట్నం, కానుకలంటావా? వాటికొరకు అంతూపంతూ ఉండదు. ఎవరి హైసియత్తుకు వారు ఒనగూర్చు కొంటుంటారు. చాల వరకు.. అటు

మీయింటి వారికీ, ఇటు మాయింటివారికీ అనుకూలించేటట్లు నిశ్చయాలు జరిగినవి. అయినప్పటికి ఈ కట్నాల పరిపాటి పూర్తి పాతదయి పోయిందనుకోండి. ఏమయినా ప్రతిది వ్యక్తి అభిరుచులమీద ఆధారపడి వుంటుంది."

"దానికేంగాని.... నేనసలు ఆ...." అని ఏదో నసిగాను.

"అయ్యో! వట్టి అమాయకుడవయ్యా. పిల్లను చూడాలంటే అప్పుడు చూడవచ్చు. దానికేమన్నా అత్యంతం ముఖ్యమైంది గనకనా?" సుబ్బారావుకు విషయమంతా అగమ్య గోచరంగా వుంది. ఏమైన పెళ్ళివారు మాట్లాడితే ఈయన మర్యాద కేంభంగ మొస్తుందో. మాట వరుసగా తన అమ్మా నాన్నలు ఇచ్చేవుంటే దానికేమైనా తిప్పలు వస్తుందేమో అని కుక్కిన పేను అన్నట్లు కుర్చీమీద కూర్చున్నాడు.

"సరి బాబూ! నేనిక వెళ్ళొస్తా" అని కండువా పైనవేసుకొని గడప దాటా వా పెద్దమనిషి. 'ఈ సంబంధం కుదరటానికి వీల్లేదేమో.' అని గొంతువాక గట్టిగా వచ్చి టకీమని విచ్చిపోయింది సుబ్బారావుకు.

సుబ్బారావుకు ఇంకొక విచారం పట్టుకుంది. తన తల్లిదండ్రులు ఇంతవరకు ఎవర్నీ వప్పుకోనందుకా మొన్న తను ఊరికి వెళ్ళొచ్చిన తరువాత పెళ్లి నిశ్చయం జరిగిందంటే వీళ్లలో ఏదో గూడు పుఠాణీ వున్నదని అనుమానించాడు. ఆ పిల్ల ఏ మెల్లకన్నుదో, లేక ఏ చట్టిముక్కుదో ఏ గూని మనిషో అయివుంటారి. ఈ వచ్చిన పెద్ద మనిషి ఏదో ధర్మగుణ అనాయాసంగా కనుపడుతున్నాడు, ఇంకా పైగ మాటల్లో చలాకీగా వున్నాడు. పెళ్లి కట్నానికి ఆశపడి తన తండ్రి వప్పుకొనవచ్చు. విషయాలన్నీ తనకు పొంపొంకుండ చెప్పిపోయి తనను పూర్తిగా వికలత్వంలో దించిపోయాడు. ఇలాంటి ఆలోచనల్తో బుర్రంతా వేడెక్కిపోయింది.

గడియారం పదకొండు గంటలన్ని చూపిస్తూ వుంది. లైటు ఆర్పివేసి పక్క మీద వాలాడు. ఏం నిద్రపట్టిందో ఆదేవునికే ఎరుక.

3

సుబ్బారావు రెండు రోజులదాకా పరధ్యానంలో వుండి భోజనం కూడ సరిగ్గా చేయకుండానే ఇంటికి వచ్చాడు. ఇతని ముఖానికి పిల్లలు కూడ ఏదో ఉపద్రవం జరిగుంటుందన్నట్లు విచార పడను లైనారు. ఆరోజు స్కూలునుంచి వచ్చి మనస్సు ఏమీ పాలుపోక అలా బాగ్ ఎ ఆమ పైపు బయలు దేరాడు. మఫ్లరు ఒకటి మెడకు వేసికొని రెండుకొనలు చేతులతో వ్రేలాడునట్లు పట్టుకొని

దారంట నడుస్తున్నాడు. ఇందును గురించి ఇంటిదగ్గరనుంచి ఉత్తరం కూడా రాలేదు. ఇంకా తనను వాళ్ళు పిల్లవాని పతుగ చూస్తారు. ఇది తన వ్యక్తిత్వానికి కూడ ఒక దెబ్బగా మనస్సులో మధన పడ్డాడు. ఇదంతా అట్లా ఉంచి, ఆరోజు రాత్రి రైలులో కనుపించిన మెరుపు తీగవల్ల తన భావనా లోకంలో వెలిగిన మధుర మార్గాలు కాస్తా అంధకారాంతర్గత మయినయి.

"హల్లో సుబ్బారావ్! ఎక్కడికి మెల్లిగా నడుస్తున్నావ్?" తలెత్తి చూశాడు సుబ్బారావ్. ఆతను వెంకట్రావు.

"ఆఁ! ఏమీలేదోయ్! అలా పబ్లిక్ గార్డెన్సుకు వెళ్తున్నా" మళ్లీ తల వంచుకున్నాడు.

"అదేంటోయ్! నేనేదో సంతోషవార్త నీకు వినిపిద్దామని వస్తే ముఖమంతా పేడతట్ట మాదిరి చేస్తావ్"

"నాకు నీకంటే ముందే తెలుసు ఆసంగతి. మళ్ళా మళ్ళా నన్ను బాధించకు." వెంకట్రావుకు ఆశ్చర్యం కొట్టినట్టయింది. అయినా అసలు అంశాలు కనుక్కుందామని కుతూహలం పడ్డాడు.

"నీకు తెలిసిన సంగతేమి టసలు?"

"అదే, మానాన్న నాపెళ్లి నిశ్చయించాడని." చాల పరుషంగా చెప్పాడు సుబ్బారావు.

"అయితే నీవా సంబంధం కాదంటావా?" తీక్షణంగా అడిగాడు.

"నా కిష్టంలేదు. ఆ వచ్చేది ఏకోతో లేక ఏషైతానో?"

"నీకా పిల్లమీద ఇష్టం లేదన్నమాట."

"నేను చూడనంత వరకూ అంతే." సుబ్బారావునుంచి ఈమాట విని వెంకట్రావు మిక్కిలి దిగాలు పడ్డాడు. సుబ్బారావింత నీచమనుకోలే దతను. ఇంత వచ్చి అబద్ధం ఆడుతాడనుకోలేదు. కోపంతో మొహం ఎర్రబారింది. "నీవింత డొంకరివని అనుకోలేదోయ్! నీ వింకెవరినైనా ప్రేమించి ఉంటే ఉండవచ్చు. కాని చూసీ చూడనట్లు డొంకుతున్నావే మరి. నిన్నేమనుకోవాలి...." సుబ్బారావుకు దీనిలో ఏదో అపోహ కలిగి ఉంటుందని అనుమానించాడు. కాని ఏమన్నా మాట్లాడలేదు. వెన్నెల చంద్రుడు దోబూచులాడటం మాని మబ్బు తెరలను పూర్తిగా దాటాడు. ఉద్యానవనంలోని ప్రతిజీవి చంద్రికలను అమృతంగా సేవించి హాయిగా విహరిస్తుంది.

మరల ప్రయత్నించి చూద్దామనుకొన్నాడు వెంకట్రావు.

"మనము ఊరినుంచి వచ్చేరోజున కనుపించిన పిల్లయితే."

"అబ్బ పోనీరా! అవన్నీ ఎందుకు రేపుతావ్!"

"ఆపిల్ల ఎవరనుకొన్నావ్?"

"ఎవరైతే నాకేం?"

"అలాగా! ఆఅమ్మాయి నా మరదలు. ఆ పక్కనే ఉన్నతను మా బావ మరది. ఆమెకు ఇంకా పెళ్ళి కాలేదు. అడిగినంత కట్నాలివ్వలేక మా మామగారు నన్ను కూడ వరుడెక్కడున్నా డంటే చూస్తున్నారు. అప్పుడు గద్వాలలో ఎవరో ఉన్నారంటే పోయి వస్తున్నాము. అదీ ఏదో పేచీపడి కుదరక తిరిగి వస్తుంటే నీవు కనిపించావు. అప్పటి నీ ప్రవర్తన చూసి మీనాన్నగారితో కాంటాక్టు చేశాను. వారు ఒప్పుకొన్నారు కాని ఒక్క షరతుమీద. అక్కడే కొంచెం దొంగనాను. క్షమించు."

"అబ్బ త్వరగా చెప్పరా అంతా."

"ఇంతేనండి. మీవాడు నా స్నేహితుడే. ఎన్నోసార్లు ఈ విషయం వచ్చింది. మీవాడు అంగీకారం సూచించిన తర్వాతనే మేము వచ్చామన్నాను."

"అరేయ్! నన్ను దొంగవని తిట్టావు నీవు ప్రాణస్నేహితుడివి! అసలు దొంగవి నీవేరా!" అని వెంకట్రావుని సుబ్బారావు గాఢంగా కౌగిలించుకున్నాడు. వారిద్దరి మీద ముందు జరుగబోయే శుభకార్యానికి నాందిగా వెన్నెలయ్య చల్లని కిరణాలు కొల్లలుగా కురిపించి నవ్వాడు.

తమిళ జానపద గీతములు

— శ్రీ పళ్లా రాధాకృష్ణశర్మ

భారతావని [illegible] గ్రామములు [illegible] అని [illegible] ప్రాముఖ్యత [illegible] జీవిత [illegible] జానపద [illegible]

[illegible]

[illegible] పల్లెటూళ్ళలో [illegible] ప్రాంతీయ [illegible] ఒకటి. ఇందులో [illegible] యం కలదని విజ్ఞులు [illegible] తెలుగు, తమిళం, కన్నడం మొద

[illegible] భావములుగా [illegible] ఒక [illegible] తాలను [illegible]

[illegible] పుష్పాలు [illegible]

[illegible]

[illegible] నారాయణా — [illegible] నారాయణా.

కాకులు కూసేవేళ
నారాయణా—నేను
కాలు చేతులు కడిగి కూర్చుంటి
నారాయణా.

పట్టెనామాలు దిద్ది
నారాయణా—నేను
పాటీ [illegible]
నారాయణా.

[illegible]
నారాయణా—[illegible]
[illegible]
నారాయణా.

[illegible]
నారాయణా—[illegible]
[illegible]
నారాయణా.

[illegible] సంధ్యలు [illegible] లాకడంలో [illegible] ఆ [illegible] జాలువారుతూ ఉంటాయి. [illegible] పాటను పరిశీలించండి.

నేలను నమ్మి పతేలో
 చెట్టూ ఉన్నది హైలెసా
చెట్టును నమ్మి పతేలో
 కొమ్మ ఉన్నది హైలెసా
కొమ్మను నమ్మి పతేలో
 రెమ్మ ఉన్నది హైలెసా
రెమ్మను నమ్మి పతేలో
 అమ్మి ఉన్నది హైలసా
అమ్మిని నమ్మి పతేలో
 పువ్వు ఉన్నది హాయిలసా
పువ్వును నమ్మి పతేలో
 పిందె ఉన్నది హాయిలసా
పిందెను నమ్మి పతేలో
 కాయను ఉన్నది హాయిలసా
కాయను నమ్మి పతేలో
 పండూ ఉన్నది హాయిలసా
పండును నమ్మి పతేలో
 [illegible] హాయిలసా
[illegible] పతేలో
 [illegible] హాయిలసా.

[illegible] ప్రియులు [illegible] ప్రియుడు [illegible] ప్రియుని [illegible]

[illegible] ఉన్నది.

[illegible] ఉన్నది
[illegible] ఉన్నది
[illegible] లేని సంకటం
[illegible]
[illegible]
[illegible] లేని సంకటం.

[illegible] వచ్చి
[illegible] నిలిచె
తీరలేని సంకటం.

దాసీ వచ్చి
ఎదుటా నిలిచె
తాపూ తేలి సంకటం.

భారతదేశపు ఔన్నత్యం తద్దార్శనిక శాస్త్రముల్లో మూర్తీభవించి

ఉన్నదని ప్రాచ్య పాశ్చాత్య పండిత లోకం అంగీకరించిన విషయం. నేటికీ ఆదాన్ని చింతనకి పట్టుకొమ్మలే [illegible] [illegible] ఉన్నాయి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

ఎండిపోయిన
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] [illegible] [illegible] సాహిత్యం [illegible] [illegible] [illegible] ప్రపంచం [illegible]!



కవిత:

నాలోన నేను

— శ్రీ షంద రామారెడ్డి

ఈ నవాభ్యుదయోషోన్ముఖాన శ్రవణ
పూతముగ వించు కాకి సంగీతమందు
రాగ, రస, చర్చ సేయగా రాను నేను
దేవ యొది యున్న నేమి? నాలోన నేను.

పురుగు నాకిన తాటాకు పుటలయందు
పాతరాతి యుగమునాటి ప్రతిమయందు
స్వర్గ అపవర్గములకు చే జాచ నేను
దేనినిం గోరబోను; నాలోన నేను.

నాటి వాణీవనజల కొల్లాటమంది
నేటి అత్తగోడళ్ళ కొట్లాట దాక
చేయి గల్పించుకోలేదు చిక్కు లేదు
దేని దట్టించుకోను నాలోన నేను.

సంకుచితుల బోధనల పజాపు మటిగి
మతపుమత్తున నన్ను నే మఱుపబోను
పరిపతితగాను చిరిలి స్వ-పతిత నేను
దేన యెది మస్తుపైన నాలోన నేను.

"మూగ ప్రకృతికి పంతగా మొఱగు—మఱుగు
పడిన ప్రకృతిని జూపు దర్పణము" టనెడి
కవితలోగూడ నాజాడ గాన రాదు
దేనిలోపల లేను; నాలోన నేను.

లౌక్యవిషయ పరీరంభ లాలసతన
ఇతరుల విమర్శచేయ పండితుడగాను
నన్ను నేను విమర్శించుకొన్న నేను
దేని జోలికి బోను; నాలోన నేను.

అప్రమేయ మవాచ్యము అపరిమితము
అయిన నా పూర్ణభావ వితావరణము
పరిమితాక్షర భాషలో పలుక లేను
దేన విముదగలేను; నాలోన నేను.

సమీక్ష:

ఆంధ్ర నాటక కళాపరిషత్తు

19-వ వార్షికోత్సవములు

1954 వ సంవత్సరంలో మచిలీపట్టణంలో 18 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు జయప్రదంగా జరిగినవి. ఆ ఉత్సవాలను ప్రారంభించడానికి పరిషత్కార్యవర్గంవారు గౌ. శ్రీ చెన్నారెడ్డిగారిని ఆహ్వానించారు. మిత్రుల ప్రోత్సాహం వల్లనూ, స్వయంగా కళాభిరుచి కల వారు కావడం వల్లనూ శ్రీ చెన్నారెడ్డిగారు 19 వ పరిషన్మహాసభలకు హైదరాబాదు నగరానికి ఆహ్వానించారు. ఆ ఆహ్వానాన్ని కేంద్ర పరిషత్కార్యవర్గం వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. 19 వ ఆంధ్రనాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలు ఈ సంవత్సరం హైదరాబాదు నగరంలో జరగడానికి ప్రాతిపదిక ఇది.

ఈ సంవత్సరమే హైదరాబాదు నగరంలో థియేటర్ సెంటరు అని ఇంకొక సంస్థ ఏర్పడి వివిధ భాషలు మాట్లాడేవారి సంస్కృతిని సమీకరించుకుంటూ చేతనైనంతగా నాటక కళా సేవను ప్రారంభించింది. చెప్పుకో దగినంతగా ఈ సంస్థగూడా ఏమీ పనిచేయ లేకపోయినా ఇప్పుడిప్పుడే తగినంత బలాన్ని సేకరించు కొంటున్నది. కనుక నాటక కళా పరిషదుత్సవాలను థియేటరు సెంటరు సహకారాన నడిపితే బాగా ఉంటుందని శ్రీ చెన్నారెడ్డిగారూ, తదితర కార్యవర్గ సభ్యులూ అభిప్రాయ పడ్డారు. థియేటరు సెంటరు సహకారాన ఆహ్వాన సంఘాన్ని ఏర్పర్చడానికి ఒక ఉపసంఘం నియమింపబడింది. ఆ ఉపసంఘంవారి కృషి ఫలితంగానే ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఆహ్వాన సంఘంలో సభ్యులు ప్రముఖులు చేర్చుకోబడ్డారు. హైదరాబాదులోని ప్రముఖ సాహితీ సంస్థలకు అందు ప్రాతినిధ్యం ఇవ్వబడింది. శ్రీ చెన్నారెడ్డిగారు అధ్యక్షులు; శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మ, శ్రీ జే. వి. నరసింగరావు, శ్రీ కల్లూరి సూర్య నారాయణ గుప్తగారలు ఉపాధ్యక్షులు; శ్రీ కుంటేపటి కోశాధ్యక్షులు; శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ ప్రధాన కార్యదర్శి; శ్రీమతి యశోదాదేవి, ఏ. ఆర్. కృష్ణగారలు కార్యదర్శులుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఆహ్వాన సంఘంవారి కృషిఫలితంగా పరిషదుత్సవాలు చాలా జయప్రదంగా జరిగినవి.

ఇటువంటి పరిషత్తు ప్రప్రథమంగా హైదరాబాదులో జరగడం వలన తెలంగాణంలో నవచైతన్యం వెలివిరిసేటట్లుగా పరిషత్తును జరిపించ వలెనని ఆహ్వాన సంఘం ఆశించింది. అందువల్లనే కేంద్ర పరిషత్తువారి సహకారంతో ఆహ్వానసంఘం శ్రీ ఘంటసాలవారి పాట కచ్చేరికి, తారాచౌదరి నాట్య ప్రదర్శనానికి, పాండవోద్యోగవిజయ, చిత్రనళీయ నాటకాలకూ ఈ కార్యక్రమంలో స్థానాన్ని కల్పించింది.

హైదరాబాదు పరిషత్తు ఆంధ్ర దేశంలో మంచి ఉత్సాహాన్ని రేకెత్తించింది. నాటక సమాజాలవారందరూ గట్టి కృషి చేశారు. మొత్తం 24 నాటకాలూ, 33 నాటికలూ పోటీ

నిలబెట్టవి. పరిశీలన సంఘంవారు 7 నాటకాలనూ, 10 నాటికలనూ మాత్రం ప్రదర్శించడానికి ఎన్నిక చేశారు. దూరదూరాలనుండి గూడా నటకులు వ్యయప్రయాసలకోర్చి హైదరాబాదుకు దయచేసి నాటక నాటికా ప్రదర్శనాలు కావించారు. ఈ సంవత్సరం హైదరాబాదునుండిగూడా ఐదు సమాజాలవారు పోటీలలో పాల్గొన్నారు. ఇది ప్రత్యేకించి ప్రశంసించదగిన విశేషం. ఇదివరలో హైద్రాబాదునుంచి పరిషత్తు ప్రదర్శనాలలో పాల్గొన్న సమాజాల సంఖ్య చాలా తక్కువ.

అక్టోబరు 21, 22, 23, 24 తేదీలు పరిషత్తు తేదీలుగా అంగీకరించబడినవి. అనేకమైన ఒడిదుడుకులలో, అనిశ్చిత వాతావరణంలో ఆహ్వానసంఘం పనిచేయవలసి వచ్చింది. పరిషదధ్యక్షులుగా ఉండుటకు అంగీకరించిన గౌ. శ్రీ రామకృష్ణారావుగారు ఢిల్లీ వెళ్ళవలసి వచ్చింది. అధ్యక్షతను గూడా ఒప్పుకొన్న శ్రీమతి రామాచౌదరి ఆఖరి నిముషంలో రాలేనని ఉత్తరం వ్రాసింది. హైదరాబాదులో ఎన్నడూ లేనంత అక్టోబరు నెలలో విపరీతమైన వర్షాలు కురిసినవి. ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ప్రత్యేకంగా నాటకశాల నిర్మించబడింది. ఆ నాటకశాల నిర్మాణం పరిషత్తుకోసం పెంపొందించడానికి కొంతమట్టుకు ఉపయోగించుకున్నాము. ఇంత ఉత్సాహంగా పరిషత్సమావేశాలు ఎన్నడూ జరగలేదని కేంద్ర పరిషత్తువారుగూడా ఆహ్వానసంఘం వారిని ప్రశంసించారు.

శ్రీ వెన్నాతెత్తినారి ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసంతో సమావేశాలు ప్రారంభమైనవి. శ్రీ బండా కనకలింగేశ్వరరావుగారు పరిషత్తును ప్రారంభించారు. శ్రీ ఉయ్యూరు కుమార రాజాగారు అధ్యక్షత వహించారు. సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకులు కాంతారావుగారు సందేశం పంపించారు. శ్రీ కోటంరాజు రామారావు, స్థానం నరసింహారావుగారలు మంగళాశీర్వచనాలు చేశారు. శ్రీమతి పి. కామమణి ప్రదర్శనాలను ప్రారంభించింది. ఆంధ్ర దేశంలోని ప్రముఖ నటులు చాలామంది సమావేశాలకు దయచేశారు. శ్రీ నాగేశ్వరరావు, కాంచనమాల, రేలంగి వేంకట్రామయ్య, రామచంద్ర కాశ్యప, టి. వరలక్ష్మి మొదలగు సినిమా నటులూ, నటీమణులూ, రాఘవ, పరపతాలాంటి సినిమా దర్శకులూ, అనేకమంది ప్రఖ్యాత నాటక రచయితలూ సమావేశాలలో పాల్గొన్నారు.

రంగస్థలం సుందరంగా నిర్మించబడింది. మామిడి తోరణాలూ, ప్రవేశద్వార స్తంభాలూ, రంగురంగుల విచిత్ర దీపాలూ కన్నుల పండువును సమకూర్చినవి. ఆ నాలుగు రోజులూ హైదరాబాదు నగరంలో ఎటుచూచినా నాట్యకళామతల్లి నలువైపులా తాండవ మాడుతున్నట్లనిపించింది.

శ్రీ మంటపాలవారి సంగీతం పరిషత్తుకు వన్నె తెచ్చింది. చిత్రనళీయం రాణింపక పోయినా, పాండవోద్యోగ విజయాలు నాటకం ఉభయ నగరాల ప్రజల మన్ననలకు పాత్రమైనది.

మధ్య మధ్య వర్షదేవత ఆహ్వానసంఘాన్ని భయపెడుతూ వచ్చింది. ఒకనాటిరాత్రి వర్షంవలన కొంతమంది నాటక సమాజ సభ్యులు తడిసిగూడా పోవలసివచ్చింది. సమీపంలో ఉన్న ఆంధ్ర విద్యాలయంవారూ, గవర్నమెంటు మిడిల్ స్కూలు వారూ తమ భవనాలనిచ్చి

ఆదుకొన్నారు. ఏమైనా సమాజాలవారు పరిషన్నిర్వాహకులకు సంపూర్ణంగా సహకరించారు. వారి సహకారం ప్రశంసనీయం.

ప్రదర్శించబడిన నాటకాలు

కప్పలు : ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్, విజయవాడ.
కమల : కళావని, బాపట్ల.
మా వూరు : రసనా సమాఖ్య, విజయవాడ.
ఉమర్ ఖయ్యాం : విస్తృతి నాట్యమండలి, సికింద్రాబాదు
పునర్జన్మ : టి.డి.యు.సి. థియేటర్స్, విజయవాడ.
భయము : రాఘవ కళాసమితి, రాజమహేంద్రవరం.
కాళరాత్రి : సిటిజన్స్ కళాసమితి, శ్రీకాకుళం.

ప్రదర్శింపబడిన నాటికలు

ఇల్లు అమ్మబడును : రాఘవ కళాకేంద్రం, విజయవాడ.
చిట్టి బొమ్మలు : సెంట్రల్ ఆర్ట్స్ థియేటర్, వెంకటగిరి.
చెప్పుకింద పూలు : రాఘవ కళాసమితి, కాకినాడ.
అపరాధి : నాట్యసమితి, గుంటూరు.
ప్రార్థన : కళావని, బాపట్ల.
దొంగ : విజయకళాసమితి, బాపట్ల.
మనశ్శాంతి : ఫ్రెండ్స్ యూనియన్ డ్రమెటిక్ అసోసియేషన్, పెనుగొండ.
పరిణామము : ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్, మచిలీపట్టణము.
పరీక్ష : జాతీయ కళామండలి, బాపట్ల.
దాగిన సత్యం : ఇండియన్ నేషనల్ థియేటర్, హైదరాబాదు.

నాటికలకు, నాటకాలకు వేరువేరుగా నిర్ణయింపబడ్డ నిర్ణాయకులందరు సభ్యులు తమ నిర్ణయాలను పరిషదధ్యక్షులకు అందచేశారు. గౌ. శ్రీ ఓ. గోపాలరెడ్డిగారు బహుమతి ప్రదానం గావించారు. నిర్ణాయకుల అభిప్రాయంతో ప్రేక్షకులు సంపూర్ణంగా ఏకీభవించినట్లు కరతాళ ధ్వనులద్వారా తెలియజేశారు.

బహుమతులు

ఏకాంకికలు :

ప్రథమ బహుమతి, ఉత్తమ నాటిక : చిట్టిబొమ్మలు.
ద్వితీయ బహుమతి, నాటిక : ఇల్లు అమ్మబడును.
ఉత్తమ ఏకాంకిక రచయిత : డాక్టరు కె. గంగాధరంగారు.
ఉత్తమ నటుడు : వేణు, వెంకటగిరి.
ఉత్తమ నటి : పుష్పకుమారి, గుంటూరు.

ప్రత్యేక బహుమతులు :

(1) శ్రీ యం. వెంకటేశ్వరరావు, విజయవాడ. (2) ఏ. లింగరాజ శర్మ, మచిలీ పట్టణం. (3) శ్రీ సత్యనారాయణరెడ్డి, పెనుగొండ. (4) శ్రీ రామమోహనరావు, బాపట్ల. (5) మిస్. వాణి.

నాటకము :

ప్రథమ బహుమతి ఉత్తమ నాటకము : కాళరాత్రి, నటరాజకళాసమితి శ్రీకాకుళం.

ద్వితీయ బహుమతి ,, : నిప్పులు, ఆంధ్ర ఆర్ట్ థియేటర్ విజయవాడ.

ఉత్తమ దర్శకుడు : పునస్సంధ్య - శ్రీ వెల్లంకొండ రామదాసు.

ఉత్తమ నటుడు : శ్రీ [illegible], శ్రీకాకుళం.

ఉత్తమ నటి : మిస్. లక్ష్మి, రాజమహేంద్రవరం.

ఉత్తమ హాస్యనటుడు : శ్రీ యం వి. [illegible]రావు, విజయవాడ.

ప్రత్యేక బహుమతులు :

(1) శ్రీ కె. ఆదిశేషయ్య, విజయవాడ. (2) కె. వెంకటేశ్వరరావు, విజయవాడ. (3) శ్రీమతి [illegible], సికింద్రాబాదు. (4) కె. యస్. శర్మ, విజయవాడ. (5) సింగరాజు నాగభూషణరావు, బాపట్ల.

ఉత్తమ ప్రదర్శనకు ప్రత్యేక బహుమతి : విస్తృతి నాట్యమండలి, సికిందరాబాదు.

పరిషత్తువారి సందర్భంలో శ్రీ [illegible] వెంకటేశ్వరరావు, శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీమతి కాంతకుమారి, శ్రీ [illegible] నరసింహమూర్తి, శ్రీ ఉటుకూరి సత్యనారాయణరావు, శ్రీమతి ఆర్. సరస్వతి, శ్రీ దాసి ధర్మారావు, శ్రీ వేమూరి రామారావు, శ్రీ కె. లక్ష్మీకాంతశాస్త్రిగార్లకు సన్మానం జరిగింది.

శ్రీ దాసి గోవిందరాజులు నాయుడు, జమ్ములమడక మాధవరామశర్మ, స్థానం నరసింహారావు, బసవరాజు వెంకటప్పారావు, దాసి ధర్మారావు, దాశరథి కృష్ణమాచార్యులు, రేలంగి వెంకట్రామయ్య, శ్రీమతి పూర్ణిమాదేవిగారలు పరిషదుత్సవాల సందర్భంలో వివిధ విషయాలను గురించి ఉపన్యసించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు జనగణమన గీతం ఆలపించారు. దర్శకులు వారితో కలసి జాతీయ గీతాలాపనం చేశారు. దానితో పరిషత్తు వార్షికోత్సవాలు సమాప్తమైనవి.

కేంద్ర పరిషత్కార్యవర్గంవారు 24 వ తేదీ ఆహ్వాన సంఘానికి టీ పార్టీ ఇచ్చారు. ఆహ్వానసంఘంవారు బహుమతుల నందుకొన్న వారి గౌరవార్థం 25 వ తేదీ టీ పార్టీచేశారు. ఆ పార్టీకి గా. గోపాలరెడ్డి, సంజీవరెడ్డి, డి. సంజీవయ్య, కళా వెంకట్రావు, శ్రీ బి. రామకృష్ణరావు, బెజవాడ రెడ్డిగారలూ, అల్లూరి సత్యనారాయణరాజు, కె. వి. నరసింగరావుగారలు కూడా హాజరైనారు. ఇదే సందర్భంలో 20 వ పరిషత్తువార్షికోత్సవాలను శ్రీ సంజీవరెడ్డిగారు కర్నూలుకు ఆహ్వానించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బెజవాడరెడ్డిగారి ధన్యవాదాలతో పరిషదుత్సవాలు సమాప్తమైనవి.

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము

మహాజనులారా!

హైద్రాబాదు నగరంలో ఈనాడు జరుగుతున్న ఆంధ్ర నాటక కళాపరిషత్తు పందొమ్మిదవ వార్షికోత్సవానికి విచ్చేసిన నటులకు, నటీమణులకు, కవులకు, రచయితలకు, నాటక సమాజములవారికి ప్రత్యేకంగా ఆహూతులైన ప్రముఖులకు, కళాభిమానులకు, సదస్యులకు హృదయపూర్వకమైన స్వాగత పుష్పాంజలి సమర్పిస్తున్నాము. యావదాంధ్రదేశంలో నాటక కళోద్ధరణకై మహత్తర కృషి చేస్తున్న ఆంధ్రనాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలు హైద్రాబాదు రాష్ట్రంలో జరుగడం ఇదే ప్రథమ పర్యాయం. పోలీసు చర్య తరువాతనుంచి హైద్రాబాదులో సాహిత్యకంగా, సాంస్కృతికంగా వెల్లి విరుస్తున్న అపూర్వ చైతన్యానికి నేడు ఆరంభ మవుతున్న నాటక కళాపరిషత్తు వార్షికోత్సవ సభలు మరింత శోభను చేకూర్చగల వనడంలో ఏమాత్రం సందేహం లేదు. రాజకీయంగా తెలుగువారు ఏ ప్రాంతాలలో నివసిస్తున్నా సాహిత్యకంగా, కళావిషయకంగా మాత్రం ఏకోన్ముఖంగా అభ్యుదయ పథంలో పురోగమిస్తున్నా రనడానికి ఈ సభలు ప్రబల తార్కాణాలు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు గడచిన రెండుదశాబ్దాలనుంచి ఆంధ్రదేశంలో నాటక కళాభివృద్ధికై విశేషంగా కృషిచేస్తున్నది. ఈ పరిషత్తు ప్రతియేటా వార్షికోత్సవాల సందర్భాన నిర్వహిస్తున్న నాటకాల పోటీలవల్ల ఆంధ్ర దేశంలో ఎందరో ఉదీయమానులైన నటీనటులకు ప్రోత్సాహం కల్గి వారిలో మరుగుపడి యున్న కళా బీజములు అంకురించి, చివుళ్లు తొడిగి, శాఖోపశాఖలుగా విస్తరించే సదవకాశం కలిగింది. తగిన ప్రేరణలేక వెలుగులోకి రాకుండా వున్నట్టి నాటక రచయితలెందరో పరిషత్తు కృషివలన నవ్యరీతులలో ఉత్తమనాటకాలను, నాటికలను సృష్టించి ఆంధ్రనాటక కళాలక్ష్మికి అందెలు తొడిగినారు. పరిషత్తు కృషివలన ఇటు కళాలోకం, అటు సామాజికసంఘం చైతన్య శోభితములైనవి. ఆంధ్ర నాటక రంగంలో పరిషత్తు చేస్తున్న సర్వతోముఖకృషి కేంద్రరాష్ట్రప్రభుత్వముల పరిగణనకు, ప్రశంసలకూ పాత్రమైనది. గత సంవత్సరం బందరు పట్టణంలో జరిగిన పరిషత్తు పదునెనిమిదవ వార్షికోత్సవమునకు నన్నాహ్వానించి గౌరవించినందులకు పరిషత్తు నిర్వాహకులకు నే నెంతో కృతజ్ఞుడను. ఆ సందర్భంలోనే పరిషత్తు పందొమ్మిదవ వార్షిక సభలను హైదరాబాదు నగరంలో జరిపి మమ్ము కృతార్థులను చేయవలసిందిగా నేను కోరినాను. నా కోరికను మన్నించి ఈమేరకు వార్షికోత్సవా

లను ఈ నగరంలో జరుపటాని కంగీకరించినందులకు పరిషత్తు కార్యనిర్వాహకులకు నా హార్దిక ధన్యవాదములు.

సాహిత్యలోకంలో నాటకానికి ఒక ప్రత్యేక స్థాన మున్నది. సంగీతం, కవిత్వం, నాట్యం, చిత్రలేఖనం, శిల్పం_ ఈ అయిదు లలితకళల యొక్క సమగ్ర స్వరూపమే నాటకం. మన ప్రాచీన లాక్షణికులు గూడా "కావ్యేషు నాటకం రమ్యమ్" అని అన్నారు. నేటికీ సాహిత్య జగత్తులో నాటకానికున్న ఆకర్షణ. విలువ గణనీయమైనవి. ఈ కళకు ఒక ప్రత్యేకమైన మౌలికత ఉండటంవల్ల ఇది శాఖోపశాఖలుగా దినదినాభివృద్ధి పొందుతున్నది. కాళిదాస మహాకవి అభిజ్ఞాన శాకుంతలం మొదలుకొని గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కం వరకుగల సంస్కృతాంధ్ర నాటక సాహిత్యం మానవకోటికి ఆనందాన్నీ, దివ్యసందేశాన్నీ ఇవ్వడానికే ఉద్దేశింపబడినది. అయితే సాంఘికంగా ఇంతటి ప్రాధాన్యంగల నాటక సాహిత్యం తెలుగు భాషలో ప్రబంధయుగ మంతరించేవరకు గూడా ఆవిర్భవించ లేదు. ప్రబంధయుగందాకా వెలసిన తెలుగు కవులు శ్రవ్యకావ్య రచనలోనే తమ అభిమానం కనబరిచారు గాని దృశ్యకావ్యాలైన నాటకాలమీద వారి దృష్టి పోలేదు. పిల్లలమర్రి పినవీరన మున్నగు కవులు సంస్కృత నాటకాలను ఆంధ్రీకరిస్తూ వాటిని నాటకాలుగా కాక కావ్యాలుగా మలచడం చూస్తే అప్పటి కవులకు నాటకాలపై అంతగా ఆసక్తి లేదేమో అనిపిస్తుంది. 1880 వరకు ఆంధ్రదేశంలో కూచిపూడి యక్షగానాలే నాటకాలులేని కొరతను తీరుస్తూ వచ్చినవి. అప్పటి వరకూ ఆంధ్రులకు నాటకరంగమే లేదు. ధార్వాడ నాటక సమాజం, పూనా నాటక కంపెనీ మొదలైనవి ఆంధ్రదేశంలో ప్రదర్శనాలిస్తూ సంచారం చేయడంతో ఇక్కడి ప్రజలలో రంగస్థలంపై అభిమానాలు కలిగినవి. ధర్మవరం కృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహము, వేదం వేంకటరాయ శాస్త్రి మున్నగు విద్వత్కవులు అనేక గద్య పద్య నాటకాలను రచించి మన నాటక కళకు అంకురార్పణ చేసినారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు మొదలగు ఆంధ్ర ప్రముఖులు నాటకాల్లో వివిధ పాత్రలను ధరించి ప్రజా సామాన్యంలో నాటకకళపట్ల గౌరవాభిమానాలు కలిగించడానికి ప్రయత్నం చేశారు. పందొమ్మిదవ శతాబ్ది తుదిభాగంలో ఆవిర్భవించిన తెలుగు నాటక రంగం ఈనాడు సర్వాలంకార శోభితమై ఆంధ్రుల కళా ప్రగతికి పతాక ప్రాయంగా నిలిచింది. తత్ఫలితంగా 'మహానటుడు' బళ్లారి రాఘవాచార్యులు, 'నటకావతంస' స్థానం నరసింహారావు, బందా కనకలింగేశ్వరరావు

మున్నగు నటశేఖరులు వెలసి ఆంధ్రజాతి కీర్తి ప్రతిష్ఠలను అఖిల భారతావనిలో వ్యాపింప జేశారు. ఈనాడు చలన చిత్రరంగంలో పేరుగాంచిన రచయితలు, నటీ నటులు చాలామంది నాటక రంగంనుండి వచ్చినవారే. గత శతాబ్దంలో తెలుగు నాటకం చేకూర్చుకున్న వైవిధ్యం కూడా ప్రశంసనీయమైనది. నాటకాల్లో పౌరాణిక, చారిత్రక, సమకాలీన చారిత్ర, సాంఘికాది అనేక విభాగములైనవి. అంతేకాక నాటిక, ఏకాంకిక, గేయనాటిక, పద్యనాటిక, గీతిసల్లాపకం, మూకాభినయనాటిక మున్నగు కొత్తజాతి లేర్పడినవి. తెలుగుభాషలో ఇతర సాహిత్య ప్రక్రియలవలెనే నాటకం కూడా అభివృద్ధిచెందినదని ఘంటాపథంగా చెప్పవచ్చును.

నాటకం ప్రధానంగా వినోదంకొరకే సృష్టింపబడినప్పటికి కేవలం వినోదాన్ని అందివ్వడమే దీని లక్ష్యం కాదు. వినోదంతోపాటు ప్రజాబాహుళ్యంలో విద్యా విజ్ఞానాలనుకూడా మనం నాటకాలద్వారా ప్రచారం చేయవలసి ఉన్నది. అయితే ఆ విజ్ఞానం గంభీరమైన శాస్త్రీయ పద్ధతిలో అందిస్తే జనసామాన్యానికి అందు బాటులో ఉండదు. అందుమూలంగానే కేవలం తేలికైన పద్ధతిలో నాటకాలు వ్రాసి కళామూల్యాలను విస్మరించ రాదు. నేడు సమస్యలను ప్రజలముందుంచి, వాటికి విద్యాత్మకమైన దృక్పథంతో పరిష్కార మార్గాలను సూచించి, దేశంలో జరుగు తున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరపరచవలసిన ఆవశ్యకతకూడా నేటి నాటకకర్తలపైనను, కళాకారులపైనను ఉన్నది. ఈనాడు భారత దేశం మహత్తరమైన సర్వాభివృద్ధిలో నిమగ్నమై ఉన్నది. పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, సమాజవికాస కేంద్రాలు ఇత్యాది ప్రణాళికాంశము కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయి. వీటిని ఇతివృత్తాలుగా తీసుకొని, భారతీయ సంప్రదాయా లను, ఆదర్శాలను మేళవించుకొని కవులు, కళాకారులు ఉత్తమ నాటకాలను సృష్టింపవలసియున్నది. ఈ కర్తవ్యమును నిర్వహించినాడు మన నాటకకళ అటు కళాత్మకమైన, ఇటు ప్రయోజనాత్మకమైన లక్ష్యాన్ని సాధించ గలుగుతుంది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రతి సంవత్సరం నాటకపు పోటీలు నిర్వహించి ఉత్తమ నాటకాలకు, నటీనటులకు బహుమతు లివ్వడం ఎంతేని ప్రశంసనీయం. అయితే కేవలం బహుమతు లివ్వడమే కాకుండా ఆర్థిక స్తోమత లేక పైకి రాలేక పోతున్న కళాకారులకు సముచితమైన ధనసహాయం చేయడం అత్యావశ్యకం. నాటక ప్రదర్శనాలకు అవసరమైన పరికరాలకు నటీనటులు నానాశ్రమలు పడవలసివస్తున్నది. పరిషత్తు ఆంధ్రదేశంలోని ప్రధాన కేంద్రాలలో సమగ్రమైన పరికరాలతో కూడు కొన్న నాటకశాలలు ఏర్పాటుచేయాలి. స్థానికంగా ఉండే పురపాలక సంఘాలు

నాటక సమాజాల సహకారంతో ఈ కార్యక్రమం సులువుగా నిర్వహించే వీలుంది. తెలుగునాట ప్రతిపట్టణంలో అనేక నాటక సమాజాలు వర్ధిల్లుతున్నవి. విడివిడిగా ఉన్న ఈ నాటక సంఘాలను ఏక వేదికపై రప్పించి పటిష్ఠమైన ఒకే సమాఖ్యగా రూపొందించాలి.

ఈ వార్షికోత్సవ సభలకు దయతో విచ్చేసిన మీ కందరికీ మళ్ళీ ఒకమారు నేను స్వాగతం చెబుతూ నాలుగు రోజులపాటు జరుగనున్న ఈ సభలను విజయవంతం చేయడంలో తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

ఇట్లు

హైద్రాబాదు
21-10-1955

యమ్. చెన్నారెడ్డి
(హైద్రాబాదు ప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు)
ఆహ్వాన సంఘాధ్యక్షులు

ప్రారంభోపన్యాసము

అధ్యక్షా! ఆహ్వానసంఘ సభ్యులారా! సదస్యులారా!

ఈనాడు భారతదేశములో విచిత్రమైన పరిణామములు కలుగుచున్నవి - కలుగ నున్నవి. 300 సంవత్సరముల దీర్ఘ సుషుప్తి అనంతరము జాతి యంతయు ఒక్కసారిగా జాగరితమై తాను స్థానమును పరిశీలించుకొని, ఉండవలసిన స్థానమునకు పురోగమించుచున్నది. అది సహజమేగదా! ఈ పురోగమనమున తొట్రుపాటులు లేక చైతన్యముతో సభ్యమానవ ప్రపంచములో ఉన్నత స్థానము నాక్రమింప వలసి యున్నది. అందులకు అదృష్టవశమున మనదేకాక యావత్ప్రపంచమునకు ఆరాధ్యుడైన పండిత జవాహర్‌లాల్ నెహ్రూ మనకు నాయకత్వము వహించుట మహాభాగ్యము. మన దేశములో ఎన్ని రాజకీయ పక్షములున్నను, మనలో మనకెన్ని అభిప్రాయ భేదము లున్నను ఆ మహామహుని ఏకైక లక్ష్యమును మాత్రము శంకింపజాలము. రాజకీయముగా, ఆర్థికముగా, సాంస్కృతికముగా, కళాపరముగా మనజాతి ప్రపంచమంతటిలో అగ్రస్థానము వహింపవలెననియే ఆయన ఆశయము. మిత్రరాజ్యసమితిలో మన పురోభివృద్ధి అన్యజాతులకు ఈర్ష్యను సైతము రేకెత్తించుచున్నది. మన పంచవర్షప్రణాళికల మూలమున అత్యల్ప కాలములో అనేక ప్రాజెక్టులను పరిశ్రమలను స్థాపించుకొని, భవిష్యత్తునందు దక్కని [illegible] వ్యవస్థ ఏర్పరచుకొనగలమను ఆశ పొడముచున్నది. ఇక సాంస్కృతిక

కళారంగములలో చేసినది అత్యల్పమని, చేయవలసినది మెండని పండిత నెహ్రూ పరితాపపడుచున్నట్లు మనము చూచుచునే యున్నాము. మానవునకు కూడు, గుడ్డ ఎంత అవసరమో తనలోని మానవత్వము పెంపొందించుటకు సంస్కృతి అంతకు వేయిరెట్లు అవశ్యకమని మీకందరకు తెలియును. నదులకు ప్రాజక్టులు కట్టగలము; ప్రజాసౌఖ్యమునకు పరిశ్రమ లేర్పరచగలము. అది కష్టమే కావచ్చును. అంతకన్న విశ్వమానవ కల్యాణము సాధించుటకు కావలసిన మానసికమైన ప్రాజక్టు సంస్కృతి. జీవితాశయమును సాధించుటకు సంస్కృతి మూలముగదా! దీనికి మన మెంత వెచ్చింపవలెనో యోచింపుడు. ఒక జాతి పురోభివృద్ధిని చాటవలసినది ఆ జాతి సంస్కృతియేగాని ప్రాజక్టులు గావు. ప్రాజక్టులు భౌతికమైనవి. వాటికి పరిమితులు కలవు. సంస్కృతి శాశ్వతమైనది. జర్మనీలోని ప్రాజక్టు లన్నియు హిట్లర్ ఉన్మాదచర్యవలన నేలపట్టమైనవి. కాని ఆ దేశములోని సంస్కృతీ పటిష్ఠమై పెట్లర్, గొతే, కాంట్ మొదలగు మహామహులు సాంస్కృతికముగా స్థాపించిన ప్రాజక్టులు మానవాళికి వివాళులందించినవి. ఏనాటికైన జర్మన్ జాతి ప్రతినిధి షిల్లర్ అగునుగాని హిట్లర్ కాజాలడు. కార్లైల్ ఒకనాడు అన్నాడు: 'ఇంగ్లండు ఏనాటికైన భారతదేశమును కోల్పోవునేమో గాని షేక్స్పియరును మాత్రము కోల్పోజాలదు' అని. నా యూరప్ పర్యటనమున 58 దేశముల ప్రతినిధులను కలుసుకొంటిని. వారెవరు మీ కెంత సైన్యమున్నదని అడుగ లేదు. మీ ప్రాజక్టుల కెంత వెచ్చించిరని అడుగలేదు. మీ కెన్ని రాజకీయపార్టీలున్నవని అడుగలేదు. మీ కాళిదాసులు, మీ గౌతమ బుద్ధుడు, మీ గాంధి మహాత్ముడు వారివారి సంస్కృతులు, సందేశములు, వారివారి కళాసృష్టి ఎంతవరకు నిలచి యున్నవనియే అడిగినారు. మీ ఠాగూర్ రచనలు మాకు కావలెననినారు. మీ నేషనల్ థియేటర్‌లో ఏవాటి కెన్ని నాటకము లాడెదరని అడిగినారు. ఏమి ప్రత్యుత్తరము చెప్పను? మౌనమే ఆ పరిస్థితులలో శ్రేయము గదా!

మహామహులారా! మన జాతి పూర్వ చరిత్రను తలచుకొందము. చక్రవర్తులు పరిపాలించినారు కాని వారి సామ్రాజ్యములు భూగర్భములో కలసిపోయినవి. కొందరి పేర్లుకూడ చరిత్రకు అందవలేదు. కల్హణుని పుణ్యమున ఆతడు రచించిన రాజతరంగిణి కావ్యమే చరిత్ర కాధారమైనది. హర్షుడు తన చక్రవర్తిత్వమును మరుగు పరచుకొని కవిగా ఎరుకపరచు కొనినాడు. శూద్రకుడు తన రాజ్య మెంత విస్తీర్ణమో తెలియపరచ లేదు; కాని అనాటి సాంఘిక వ్యవస్థను తన మృచ్ఛకటికమున చిత్రించినాడు. వర్షాభాలు దండెత్తి మన నిర్మాణములను నేలమట్టము చేయ గల్గిరి గాని మన సంస్కృ

తని మాత్రము విస్మరింపలేక పోయినారు. రాయల విద్యానగరము శిథిలమైనది గాని ఆ మహామహాని ఆముక్తమాల్యద, ఆ అష్టదిగ్గజముల అమూల్య కావ్యములు జీర్ణతాళ పత్రముల లిఖింపబడినను నేటికిని శిథిలము కాలేదు. నాయనలారా! నశ్వరములైన విషయములకు అత్యంత ప్రాధాన్యమిచ్చి, అనశ్వరములైన సంస్కృతీ కళలను ప్రోత్సహింపకుండుట మహాపచారము.

నేడు మనమే మనదేశమునకు ప్రభువులము. మన మెన్నుకొన్న మంత్రివర్గమే మన సంప్రదాయమును పునఃప్రతిష్ఠింపవలసి యున్నది. అనవరత రాజకీయ కార్య నిమగ్నులగు వారి దృష్టిని మన కృషిచే కళారంగమునకు ఆహ్వానించి, కళాభివృద్ధిని సాధింపవలసి యున్నది. ఈ పరిస్థితులలో హైదరాబాద్ ప్రభుత్వము తన రాష్ట్ర సంగీత నాటక అకాడమిని స్థాపించి, సంగీత నాట్య కళాశాలను స్థాపించి ఉత్సాహముతో ముందంజవేయుచున్నది. అందులకు ఆ ప్రభుత్వము నభినందించు చున్నాము. రాష్ట్రేతర సంస్థయైన ఆంధ్రనాటక కళాపరిషత్తును ఆహ్వానించి నాటకోత్సవమును జరిపింప నిశ్చయించిన మీ ఆహ్వాన సంఘమువారిని అభినందించు చున్నాము. అదేమి చిత్రమో! ఆంధ్రప్రభుత్వము మాత్రము ఇంతవరకును రాష్ట్ర అకాడమిని స్థాపింప లేదు. తన పొరుగునున్న మద్రాసు, మైసూరు, హైదరాబాద్ ప్రభుత్వములు సంగీత నృత్య నాటక కళలకు అమితోత్సాహముతో ప్రోత్సాహమిచ్చుచుండ, తానేమి చేయవలెనో ఇంకను ఆలోచించు చున్నది. ఇట్టి అనిశ్చిత పరిస్థితివలన కేంద్రమునుండి మనకు రావలసిన గ్రాంటులను కోల్పోవుచున్నాము.

మహాశయులారా! రష్యా, ఆస్ట్రియా, జెకోస్లవేకియా, జర్మని, ఇంగ్లండు మొదలగు దేశములు కళాకారులకు వేతనములిచ్చి, వృత్తి నటీనటులకు జీవనభృతు లిచ్చి, అనేక విధముల తమ సంస్కృతిని పెంపొందించుకొనుచున్నవి. మన ముందు తరమును ఆయా పరిణామముల గుర్తించి ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చి, కళలకు ప్రత్యేక పోషణమో ఏర్పరచి, తగు శ్రద్ధగైకొనునట్లు చూడవలెను. అనతి కాలములో తెలుగువారి కంతకును శుభోదయము కలుగనున్నది. రాష్ట్రములు ఒకటైనను, రెండైనను, తెలుగు జాతి యొక్క సంస్కృతి ఒకటే గదా! మనకందరకును ఆంధ్రనాటక కళాపరిషత్తు మాతృకళాసంస్థగా భావించి ఈ శుభోత్సవములో మన [illegible] మీలో మహామేధావులు గలరు. అభ్యుదయవాదులు గలరు. మీ ముందు [illegible] అంశముల నుంచెదను. వాటి నెట్లు పరిష్కరింపవలెనో యోచించి, [illegible] వలసిన బాధ్యత మీపై విడుచున్నాము.

1. మనకు ప్రత్యేకము నాటకశాలలు కావలసి యున్నవి. ఏ ఒక్క నగరములోనో 20, 30 లక్షలు వెచ్చించి, అందరికిని అందుబాటులో లేకుండ నిర్మించుట మంచిది కాదు. అందువలన, మనకు ఆర్థిక స్తోమతు కల్గునంతవరకు పట్టణములలో ఒక్క సినిమా హాలు 5 సం. వరకు అద్దెకు తీసుకుని, దానిని స్వల్ప సంస్కరణలతో నాటకములకు, సంగీత నాట్యప్రదర్శనములకు, సాంస్కృతికోపన్యాసములకు కొద్ది అద్దెకు ఇచ్చుచు అందుబాటులో ఉంచిన ప్రస్తుతము మనము లక్షలు వెచ్చింపవలసిన పని యుండదు. కేంద్ర ప్రభుత్వము ఏకాంకాలలోను, యూనివర్సిటీలలోను బహిరంగ నాటక శాలల నిర్మాణమునకు సహాయము చేయుచున్నది. మనమగా మేల్కొని దాని నుపయోగించుకొన వలెను. పెద్ద పంచాయితీ గ్రామములలో బహిరంగ నాటకశాలలు నిర్మించుకొన్నచో అందుల కగు వ్యయములో సగము ప్రభుత్వము భరించు విధముగ ప్రణాళిక నిర్ణయించి యున్నటులను. వీటి నుపయోగించుకొనవలసిన బాధ్యత మనపై నున్నది. ఇందుకు పరిషత్తు తగిన ప్రచారము సాగించవలెను.

2. హైదరాబాదు ప్రభుత్వము వారి ఆంధ్ర మద్రాసు ప్రభుత్వముల వలెనే సంగీత నాటక ప్రదర్శనములపై వినోదపు పన్ను తొలగించి, నాటకములకు తైపన్ను వసూలు రద్దు చేయవలెను.

3. కొన్ని కొన్ని కేంద్రములలో నాటక కళకు సంబంధించిన గ్రంథాలయములు నేర్పరచి, నాటకములకు కావలసిన దుస్తులు, తెరలు మొదలగు పరికరములు స్వల్పమగు అద్దెకు అందుబాటులో నుంచవలెను.

4. భరతుని నాట్యశాస్త్ర మంతవరకును తెలుగులో అచ్చుకాలేదు. సోదాహరణ వ్యాఖ్యానములతో తెలుగులో అనువదింపబడి యున్నవి. ఇందులకు పరిషత్తు పూనుకొనవలసి యున్నది. ప్రఖ్యాత నాటక రచయితలను, నటులను రావించి, ఒక సెమినార్ ఏర్పాటు చేయించి, వారిచే చక్కని నాటకములను వ్రాయుటకు, ప్రదర్శించుటకు ప్రోత్సాహ మిచ్చుచు, ముఖ్యముగా ఆంధ్రుల ప్రాచీన చరిత్రలోని ఘట్టములను, ఆంధ్రవీరుల ప్రతిభను ప్రవర్తింపు నాటకములను రచింప ప్రోత్సహించి, ఉత్తమ రచనలకు ప్రభుత్వము బహుమాన మిచ్చునట్లు పరిషత్తు పూనుకొనవలెను.

5. తమ యౌవన జీవితమును నాట్యకళకు అంకితముచేసి, నేడు పేదలై, వృద్ధులై అవయవ పటుత్వమును గోల్పోయి అల్లాడుచున్న నటీనటులకు

ఆదరించి పోషించుటకు పరిషత్తు కొంత ద్రవ్యమును ప్రోగుచేయుటయేగాక, ప్రభుత్వమునుండి కొంత ద్రవ్యసహాయము పొందునట్లు ప్రయత్నించవలెను.

6. అమెరికా దేశములో నాట్యకళకు సంబంధించిన శిక్షణాలయాలు కొన్ని వేలు గలవు. కాలిఫోర్నియా, బోస్టన్, చికాగో, యేల్ మొదలగు యూనివర్సిటీలలో నాట్యకళా పీఠము లున్నవి. మైసూరు విశ్వవిద్యాలయములో నాటక పీఠ మేర్పరచినారు. అట్లే మనముకూడ ఉస్మానియా, ఆంధ్ర, తిరుపతి యూనివర్సిటీలలో నాటకకళ పఠనీయముగా నేర్పరుపజేయుటయే గాక, పరిషత్తుకూడ ఒక విద్యాలయమును నడుపవలసి యున్నది. కేంద్ర ప్రభుత్వము దీనికి గ్రాంటు నిచ్చుటకు సిద్ధముగ నున్నది. భారత సంగీత నాటక అకాడమీ కూడ ఇట్టి విషయములకు సహాయము చేయుచున్నది.

7. పరిషత్తునకు శాశ్వత కార్యస్థానము, భవనము ఏర్పాటు చేయవలసియున్నది.

8. కేంద్రప్రభుత్వము విద్యార్థులకు కళావేతనము లిచ్చుచున్నది. కాని తెలుగు వారికి తగినన్ని వేతనము లీయుటలేదు. దీనికై పరిషత్తు ఒక రాయబారవర్గమును కేంద్రప్రభుత్వమునకు పంపి, తెలుగు ప్రాంతమునకు కొన్ని కళా వేతనములు కేటాయించునట్లు చూడవలెను.

9. అంతర్జాతీయ దేశములకు పంపు కళాకారుల వర్గములలో ఇంతవరకు తెలుగు వారికి స్థానము లేదు. దీనికై మనము పదే పదే ఆందోళన గావించి కేంద్ర ప్రభుత్వము తెలుగువారిని విస్మరించకుండ చూడవలెను.

10. రాష్ట్ర కళామందిరమును పూర్తిచేయునట్లు ప్రయత్నింపవలెను.

మహాసభ్యులారా! ఇవి నాకు తోచిన కొన్ని అంశములు. మీకందరకు ఎన్నియో తోచవచ్చును. మనకు చెన్నారెడ్డి, గోపాలరెడ్డి అమాత్యుల సహాయము గలదు. వారిని ఉపయోగించుకొనుటలో మన తెలివితేటలు ఉండవలెను. ప్రజోదాత్తులగు ఉయ్యూరు కుమార రాజాగారు అధ్యక్షత వహించి యున్నారు. అన్నియు సమగ్రముగ సమకూర్చుకొందము. ఇక ఈ సమావేశములో వాటిని కార్యోన్ముఖము చేసికొనవలెను. అందులకై పరిషత్తు కార్యక్రమమును ప్రారంభించుచున్నాను. నాకీ యవకాశ మొసంగి, మీతో పరిచయ భాగ్యము కలుగజేసినందులకు ఆహ్వాన సంఘమువారికి, పరిషత్తు కార్యవర్గమువారికి అంజలి ఘటించుచున్నాను. ఇక పరిషత్ కార్యక్రమము ప్రారంభమగును.

భవదీయుడు

బందా కనకలింగేశ్వరరావు

హిందీ సాహిత్యంలో ఉత్తర మధ్యయుగము

శ్రీ ఆచార్య రంజన్

హిందీ సాహిత్య వికాస చరిత్రలో ప్రచార ప్రసారాల దృష్టితో చూచినప్పుడు భక్తి కాలానికి విశిష్టమైన స్థానమున్నది. సామాన్య ప్రజలకు భక్తకవులు అనుపమానమైన సేవ చేసి ఉన్నారు. భక్తియుగంలో ఆధ్యాత్మిక సందేశ ప్రాప్తివలన మానవ జీవితం ఉన్నతమము లైన ఆదర్శ శిఖరాలను అందుకొన్నా వ్యావహారిక దృష్టిలో సామాన్యుని జీవితం ఉపేక్షింప బడ్డది. అందువల్లనే కావ్యాలు భక్తియుగానికి ప్రతిక్రియగా రీతియుగం హిందీ సాహిత్యంలో ప్రవేశించింది. అంతేగాక సూర తులసీదాసులలో సాహిత్య ప్రవృత్తి అధికం కావడం వలన తరువాత బయలు దేరిన కవులు అలంకారాలు, భాష, ఛందస్సు మొదలగు వాటివైపు ఎక్కువగా దృష్టిని మరలించారు. హిందీ సాహిత్యంలో ఉత్తర మధ్యకాలాన్ని రీతి యుగమని వ్యవహరిస్తున్నారు. రీతియుగంనాటి హిందీకవుల స్వభావాన్ని బాగా అర్థం చేసుకోటానికి ఆ యుగంనాటి పరిస్థితులననుసరించి అర్థం చేసుకొనడం అవసరం. భక్తియుగం చివరి రోజుల్లో కృష్ణభక్తికి ప్రాధాన్యత ఎక్కువగా ఉండేది. అధికాంశం కవులు ముక్తక ఛందస్సులో బ్రజ భాషలో శ్రీకృష్ణుని లలిత లీలా విలాసాలను వర్ణించి వాటిని ఎక్కువగా వ్యాప్తిలోనికి తెచ్చారు. రాధా కృష్ణుల సౌందర్య వర్ణనలో భక్తకవులు తమ శక్తినంతనూ వినియోగించారు. వారి హృదయాలు పవిత్రం కావడంవలన, వారు వ్యక్తీకరించిన భావాలు పవిత్రంగానే ఉన్నా సాధారణ పాఠకజనానికి ఆ పవిత్రత అందుబాటులోనికి రాలేదు. కేవలం ఆ కవితలోని శృంగారం మాత్రమే సామాన్య పాఠకులకు అందుబాటులోనికి వచ్చింది. రాధాకృష్ణుల ప్రేమను వర్ణించడంద్వారా భగవద్భక్తి వ్యక్తం చేయబడ్డా ఆ భక్తిని సామాన్యులు అందుకో లేక పోయినారు. రానురాను ఆ వర్ణనలోని పవిత్రత తొలగిపోయి శృంగార వర్ణన మాత్రమే మిగిలి పోయింది. అలంకారాదులను ఆశ్రయించడంవలన రీతియుగంలో వట్టి శృంగారవర్ణన మాత్రమే మిగిలిపోయింది. అదిగాక కవులు రీతియుగంలో రాజాశ్రితులు అయిపోయినారు. ఆ కారణంవలననేగూడా రాజులను ఆనంద పరచడమే కవిత్వ లక్ష్యమై పోయింది. రాజులు కవితను తమలోని తుచ్ఛ కామవాసనాతృప్తికి సాధనంగా ఉపయోగించుకొన్నారు. ఆనాటి కవులు తమకు ఆశ్రయ మిచ్చినవారి సంతృప్తికొరకు రాధాకృష్ణులనూ, గోపికలనూ ఆలంబ నంగాచేసి అలంకారాదులను ఆశ్రయంగా చేకొని వట్టి శృంగార వర్ణనలు వ్రాసుకున్నారు. ఆ శృంగారవర్ణనకు సంతోషించిరాజులు కవులను భూరిదక్షిణలిచ్చి సంతృప్తి పరచేవారు. ఈ కారణాలన్నిందువలన రీతియుగం నాటి కవిత శృంగారమయమై పోయింది. రానురాను రీతికవిత అన్నా శృంగారకవిత అన్నా రెండూ పర్యాయపదాలై పోయినవి. నాయికాభేదాదులను వర్ణించవలసి వచ్చినప్పుడు శృంగార రసాన్ని ఆశ్రయించక తప్పేదికాదు. రీతియుగంనాటి కవులందరూ పాశవిక శృంగారాన్నేగాని, పవిత్ర శృంగారాన్ని వర్ణించలేదనడంగూడా న్యాయం కాదు. అయినా ఎక్కువ మంది కవులు నాయికా నాయకుల రీతిబద్ధవర్ణనకే అధికంగా ప్రాధాన్యమివ్వడంవలన రీతియుగానికి ఆ పేరు రాక తప్పలేదు.

శృంగారంలో బిహారికి బిహారియే సాటి అనవచ్చు. బిహారీ దాహరణ ప్రసంగిత అలంకార ప్రయోగంలో బిహారీది ప్రత్యేక ప్రతిభ. బిహారీ దోహాలు బాగా లోక ప్రశస్తిని సంపాదించినవి.

దోహా

దృగ ఉరఝత టూటత కుటుమ్ జురత చతుర చిత ప్రీతి
పరత గాంఠి దుర్జన హియే దయీ నయీ యహ రీతి.

దేవ్

బాల్య కాలంనుండియే దేవ్ కవి ప్రతిభా సంపన్నతను ప్రదర్శిస్తూ వచ్చారు. దేవ్‌కవి ఆశ్రయ దాతలైన రాజులను ప్రశంసించక మొదటినుండి కవితను దేవతగా ఉపాసించాడు. అనాటి రాజులెవ్వరూ దేవ్‌కవిని సన్మానించలేదు. అది మంచిదే అయింది. ఎంతో స్వేచ్ఛగా బంధన ముక్తుడై దేవ్‌కవి కవితా నిర్మాణం చేయగలిగాడు. దేవ్ కావ్యక్షేత్రం వ్యాపకమైనది. రీతి యుగపు కవులలో ఇంత వ్యాపకమైన కవితాక్షేత్రం కలవారెవ్వరూ కనిపించరు. లౌకికమైన ప్రేమ గీతాలనే ఆలపించినా ఆతని పవిత్రమైన అంతరాత్మ కవితారంగంలో ప్రతిధ్వనిస్తూ కనబడుతూ ఉంటుంది. రీతికాలపు ఆచార్య కవులలో దేవ్ ఒకడు.

ఉదాహరణ చూడండి.

ఝహరి ఝహరి ఝీనీ బూందన్ హైఁ పరతి మానో
ఘహరి ఘహరి ఘటా ఘేరీ హై గగన్ మేఁ
ఆని కహ్యో స్యామ్ మోసోఁ చలోఁ ఝూలిబే కో ఆజ్
ఫూలీ న సమాతీ భయీ ఐసీ హౌఁ మగన్ మేఁ
చాహత ఉఠ్యోఈ ఉఠగయీ సో నిగోడీ నీంద్
సోయ గయే భాగ్ మేరే జాగివా జగత్ మేఁ
ఆంఖి ఖోలి దేఖౌఁ తౌఁ న ఘన్ హైఁ న ఘనస్యామ్
వేఈ ఛాయీ బూందేఁ మేరే ఆంసు హ్వై దృగన్ మేఁ

పద్మాకర్ కవి

పద్మాకరుడు తెలుగు బ్రాహ్మణుడైన మోహన్‌లాల్‌భట్టు పుత్రుడు. తండ్రి గౌరవాన్ని పురస్కరించుకొని పద్మాకరుడు అనేకమంది రాజులచేత గౌరవింప బడ్డాడు. పద్మాకరుడు జయపురాధీశుడైన జగత్సింహుని ఆస్థానంలో ఉండేవాడు. జగద్వినోద్ అనే తన ఉత్తమ గ్రంథాన్ని జగత్సింహునికి పద్మాకరుడు కృతిగా సమర్పించాడు. ప్రబోధ్ ప్రచాసా, గంగాలహరి మొదలగునవి వీరి ఉత్తమ రచనలు. పద్మాకరుని రచనలు గ్రామ గ్రామాలలోనూ అధిక వ్యాప్తిలో ఉన్నవి. ఉదాహరణకు పద్మాకరుని గీతాన్ని చదవండి.

[illegible]గర్ బంబయీ ఘుమంద మందరాజ బంగ
బందర్ కో బంద్ కరి బందర్ బసావైగో
కహైఁ పద్మాకర్ కసకి కాసహూ కో
[illegible]హౌఁ తేరికై కరింజర్ ఛావైగో

కాహినసమయ్ హైఁ పావస్ లో బాంసురీ బజాయీ కాహేఁ
మధుర్ మల్హార్ గాయీ టేర్ బంసీవట్‌కే
కాన్ లాగే హటకే రహీ వసుధి హూం ఘటకే
ఘరకే న ఘటకే న బాటకే న ఘటకే

రీతి యుగంనాటి కవులలో వీరేగాక అనేకమంది కవులు ఉన్నారు. బిహారీదాసు, ప్రతాపసాహి, ఘనానంద్, బోధా, ఠాకూర్, శ్రీపతి, కులపతి, సుఖదేవమిశ్ర, జస్వంత సింహుడు, మొదలగువారు ఆ యుగంనాటి మహాకవులు. రీతి యుగంలో బయలుదేరినంత మంది కవులు హిందీ సాహిత్యంలో ఇంకొక యుగంలో బయలుదేరినట్లు కనపడదు.

పుస్తక సమీక్ష :

మిధ్యా బ్రతుకులు

(కథా సంపుటి)

రచన : ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

ప్రచురణ : కావ్యపీఠం, 3-6-593 హిమాయత్ నగర్, హైదరాబాదు.

క్రౌను ⅛ సైజున 66 పుటలు. వెల : 0-12-0

ఈ పుస్తకంలో [illegible] ప్రపంచంలో అనుభవిస్తున్న యీ చిన్న వాడిని కవిగా [illegible] ఆశీర్వాదం చేస్తూ 'సేటు జీవిత యాత్రలో ఉన్న వేగం, ఆటుపోట్లు, [illegible] ఈ [illegible] మనస్సులో అలలు లేపినట్లు కనిపిస్తుంది...నిత్యమానవ జీవితంలో గడియారాన్ని అన్వయించుకోవాలనే ప్రయత్నంలో కలిగిన కొన్ని చిత్రాలు కొన్ని ప్రచురించినాను' అని చెప్పి యీ ప్రకటించిన పది రచనల్లోను ఏ వయినా చదివిచూచిన రసానుభూతిని మెచ్చుకొన్నారు. ఈ సంపుటంలో కథలన్నీ ఇదివరలో పలు పత్రికలలో వెలువడినవే. ఈ పుస్తకానికి శీర్షికగా వాడిన మిశ్రమ సమాసం 'మిధ్యా బ్రతుకులు.' పదేళ్ల మంచుగురు సంతానం గల ఒక సిద్ధాంతిగారు వాస్తవ పరిస్థితుల్ని విస్మరించి లోకానికి ఉపదేశించే మెట్టవేదాంతం ప్రబోధిస్తుంది. రెండవకథ : ఆఫీసుగత జీవి అయిన ఒక మధ్యతరగతి గుమాస్తాభార్య తన జీవితానికి కొలబద్ద అయిన గడియారం లేనపుడు, కొన్నపుడు, ఆగినపుడు, పొందిన అనుభవాల తారతమ్యం ప్రదర్శించింది. 'చినిగిపోయిన కాగితం'లో ఇద్దరు దంపతులు అల్లారుముద్దుగా పెంచుకొన్న గారాల్పు బిడ్డడు అద్దాలలో వంగక ఎదిగి పెద్దవాడైన [illegible] అవకతవక పనులుచేసి ఆత్మహత్యతో ప్రాణం చాలించుకొన్నదృశ్యాన్ని [illegible] ప్రధాన సంఘర్షణ వర్ణించారు. ఈ రచయితకు సంకేతాలు అంటే [illegible] 'అగ్ని [illegible]' కథలో పసిపాపలను జ్ఞాపకంచేసే గడియారాల [illegible] ఒక యువ

ండవని అని చెప్పి అభిమాన పురస్కరించుకొని మంచి కథ వ్రాశారు. 'చిగిరించిన ఆశలో' ఒక వేశ్యాస్త్రీ తన పాపను ప్రసవించి మరణావస్థలో ఉండగా బిడ్డ తెచ్చి ఒకతల్లి వారి స్వార్థం వల్ల ఆ బిడ్డను పెంచడానికి నిర్ణయిస్తుంది. ఆ అడుగంటిన అపురూపాలి ఆశ చిగురిస్తుంది. 'తీర్పు' కథలో ఒక యువకుడు ఎవరో కొత్త స్నేహితుల్ని సినిమాలో కలుసుకొని వారితో కలిసి హోటల్లో కాఫీ త్రాగి జేబులో డబ్బులు లేని స్థితిలో ... అతనివద్ద అప్పు తీసుకొన్న ఒక పరిచితుడు వచ్చి ఆ హోటలుకి బిల్లు చెల్లించి గుర్తొచ్చిన ... 'పిచ్చి' పోయింది ... [illegible]

[illegible]

ఇది ఆమె తండ్రి సిద్ధాంతం, ... [illegible] ఇంట్లో దొంగలు పడ్డారు. ... [illegible]

ఈ రచనలో అపరిపక్వత కొన్ని చోట్ల ఉంది. చిన్న గీతలు బొమ్మ కట్టి కొద్ది మాటలతో చెప్పగలగాలని ... ఉంది. అన్నీ వాచ్యంగా చెప్పకుండా ధ్వనిపూర్వకంగా సూచించే నేర్పు ఉంది. ఈ సంవిధానానికి తోడు మంచి విషయాలు తీసుకొని పాత్ర చిత్రణంలోను, కథానిర్మాణంలోను మంచి కథలు వ్రాయగలరు. 'మిశ్రమ ప్రతులు' 'గృహదేవత' వంటి ప్రయోగాలు చేస్తుంటారు. ... కొంత జాగ్రత్త అవసరం. మొత్తం మీద ఈ కథల సంపుటి వీరి రచనా పాటవానికి ఒక నిదర్శనం మాత్రమే! ఇంకా ఎక్కువ [illegible] మంచికథలు వ్రాయగలిగిన సామర్థ్యం ఈ రచయిత మీద ఉంది.

— శ్రీ [illegible]

సిద్దిపేటలో హిందీ సప్తాహం

అక్టోబర్ 1వ తేదీనుండి 7వ తేదీ వరకు హిందీ సప్తాహము సూఫీరాం ధర్మశాలలో జరుపనైనది. 1వ తేదీన గౌ. [illegible] రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సమావేశములో గౌ. రాజాకా మేజిస్ట్రేటు, తదితర పుర ప్రముఖులు పాల్గొనిరి. అధ్యక్షులవారు ప్రసంగిస్తూ "భారత. దక్షిణ దేవభాషయును భిన్న భిన్న ప్రాంతీయ భాషలను సమన్వయ పరచు కొని దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారు హిందీ వ్యాప్తికై పాటుపడుట ముదావహము" అనిరి. మండలి కార్యదర్శి శ్రీ వేముగంటి వారు సప్తాహ కార్యక్రమమును, ప్రేమి మండలి ఆశయములను వివరించిరి. మండలి ఉపాధ్యాయులు శ్రీ యస్. వెంకటేశ్వర రెడ్డిగారు మండలి కార్యకలాపమును కావించిరి. శ్రీ ముదిగొండ [illegible] గారు, శ్రీ పిల్లారెడ్డిగారు ఉపన్యసించిరి.

2వ తేదీన రాజాకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బోడ లింగయ్యగారి అధ్యక్షతన గాంధీ జయంతి రామధున్‌తో ప్రారంభమైనది. శ్రీ వేముగంటి వారు గీతా పారాయణ మొనర్చిరి. బాలబాలికల పోటీలో శ్రీ ముద్దు రాములు, శ్రీ నాగసెల రాములుగారలు బహుమతులపొందిరి. గాంధీజీ జీవిత విశేషము లను గూర్చి పుర ప్రముఖులు ఉపన్యసించిరి. శ్రీ వేముగంటి, [illegible] గారలు గాంధీజీకి శ్రద్ధాంజలి సమర్పించిరి.

3వ తేదీన హిందీ ప్రేమిమండలి అధ్యక్షులును మెదక్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులును అగు శ్రీ వి. యం. రాజేశ్వరరావుగారు మండలి కార్యదర్శి శ్రీ వేముగంటివారు, ఉపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వర రెడ్డిగారు 30 మంది సభ్యులను ప్రేమిమండలికి చేర్పించిరి. నాటిరాత్రి శ్రీ రాజేశ్వరరావుగారు అధ్యక్షత వహించి ప్రమాణపత్ర వితరణగావించిరి. తదుపరి కావ్యగోష్ఠి జరిగినది.

4వ తేదీ పగలు 2 గంటలకు స్థానిక హిందీ ప్రచారిక శ్రీమతి [illegible] కమ్మగారి నాయకత్వమున మహిళా సమావేశము దిగ్విజయముగా జరిగెను. నాటిరాత్రి జరిగిన సంగీత సభలో శ్రీ వి. ప్రభాకరం, శ్రీ వేంకట రామయ్యగార్లు, విద్యార్థులు తమ మృదుమధుర గానంతో సభికులను ఆనంద పరిచారు.

5వ తేదీన జరిగిన విద్యార్థిగోష్ఠికి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. నారాయణగారు అధ్యక్షత వహించిరి. విద్యార్థులకు, హిందీ తెలుగు పఠన పోటీలు, హిందీ తెలుగు వాగ్వర్ధనీ సభ జరుపనైనది. అందు ప్రతి భాగమునందును, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పంచబడినవి.

6వ తేదీన శ్రీ [illegible] మనోహరరావు గారి అధ్యక్షతన కవి సమ్మేళనము ప్రారంభమైనది. శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశాస్త్రి గారు "కృష్ణవేణీ తరంగము" అను తన స్వీయ కవితను చదివిరి. ఇంకను విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ కవితలను చదివి వినిపించిరి.

7వ తేదీన శ్రీ [illegible] నాటక [illegible] వారు హిందీ ప్రేమిమండలి పక్షమున '[illegible]' 'తెలుగు సమన్వయము' అను నాటకం ప్రదర్శించిరి. హిందీ విద్యార్థులు కూడ ఆ నాటకములో పాల్గొనిరి.

SRAVANTI MAGAZINE Regd. H. 562



Edited, Printed and Published by V. Anjaneya Sharma, 427 Residency Road
Hyderabad-Dn. & Printed at Ajanta Printers, Mahakali St. Secunderabad.